మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

KR TV


## నేటి మాట



చీమను చూసి
క్రమశిక్షణ నేర్చుకో..
భూమిని చేసి ఓర్పును నేర్చుకో..
చెట్టును చూసి
ఎదుగుదలను నేర్చుకో..
ఉపాధ్యాయుని చూసి
సుగుణాలు నేర్చుకో..

- సర్వేపల్లి రాధాకృష్ణ


Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి:1 సంచిక:12 గురువారం, డిసెంబర్ 12, 2024 ఎడిటర్ : సందెపల్లి క్రాంతికుమార్ పేజీలు : 8 వెల : 3 రూ/-


## క్యాబినెట్ విస్తరణ ఎందుకు

# అలస్యమవుతుంది?

### రేవంత్‌ని హై కమాండ్ ఎందుకు కరుణించడం లేదు?

**ఈ నెలాఖరు లోపు క్యాబినెట్ విస్తరణ చేపట్టాలని రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. కానీ హై కమాండ్ నుండి గ్రీన్ సిగ్నల్ రావడం లేదు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా, మంత్రివర్గవిస్తరణ చేపట్టకపోవడంపై సీనియర్లు గుర్రుగా ఉన్నారు. దీంతో దీనిపై రాష్ట నాయకత్వం లిస్ట్ కూడా పంపింది. కానీ ఓ బలమైన కారణంతో విస్తరణకు తాత్కాలిక బ్రేక్ పడినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.**



**(క్రాంతి న్యూస్ ప్రత్యేక కథనం)**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావోస్తోంది. 2023 డిసెంబర్ 7 న రేవంత్ సీఎంగా మరో 11 మంది మంత్రులతో రేవంత్ సర్కార్ నడుస్తోంది. శాసన సభ లో సభ్యుల సంఖ్యను బట్టి క్యాబినెట్ లో మరో ఆరుగురికి మంత్రి పదవుల ఇవ్వాల్సి ఉంది. కొత్త మంత్రివర్గం ఏర్పడినప్పుడే రెండు మూడు నెలల్లో పూర్తి స్థాయి క్యాబినెట్ విస్తరణ ఉంటుందని అందరూ భావించారు. కాని వెంటనే పార్లమెంట్ ఎన్నికలు రావడంతో మంత్రివర్గ విస్తరణకు బ్రేక్ పడింది. ఆ తర్వాత శ్రావణ మాసం కావడంతో మంచి రోజులు లేవని అప్పుడు మంత్రివర్గ విస్తరణకు బ్రేక్ పడినట్లు కాంగ్రెస్ నేతలు చెప్పుకున్నారు. ఇక రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతీ సారి క్యాబినెట్ విస్తరణ జరుగుతుందని ఇదే విషయమై హై కమాండ్ తో చర్చలు జరుగుతున్నాయన్న వార్తలు చక్కర్లు కొట్టాయే తప్ప ఈ దిశగా చర్చే జరగలేదని ఢిల్లీ మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఏడాది పాటు హోం మంత్రి వంటి కీలక శాఖలకు మంత్రి లేకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోంది. ఐదేళ్ల కాలపరిమితిలో ఇప్పటికే ఒక ఏడాది పూర్తయింది. మరో నాలుగేళ్లు మాత్రమే అధికారంలో కాంగ్రెస్ పార్టీ కొనసాగనున్న నేపథ్యంలో మంత్రి పదవి ఆశిస్తున్న ఆశావాహులు తమ వంతు ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే ఏడాది పాలన పూర్తి కావడం, డిసెంబర్ 9వ తేదీ వరకు పాలన విజయోత్సవాలు, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, తెలంగాణ జాతీయ గీతం ఆమోదం వంటి కీలక అంశాలు పూర్తి కావడంతో ఇక మంత్రి వర్గ విస్తరణ ఉండనుందన్న వార్తలు గాంధీ భవన్ లో చక్కర్లు కొడుతున్నాయి. ఈ దిశగా ఇప్పటికే ఆశావాహులు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. రేవంత్ సహా హైకమాండ్ ముఖ్య నేతలను కాకా పట్టే

2లో..



## భార్య వేధింపులతో

# టెక్కీ ఆత్మహత్య

- అతుల్ సుభాష్ సూసైడ్ కేసుపై దేశవ్యాప్తంగా చర్చ
- భార్య వేధింపులు, తప్పుడు కేసు కారణంగా సుభాష్ ఆత్మహత్య
- వరకట్న కేసులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- వరకట్న చట్టాల దుర్వినియోగంపై లాయర్ల ఆందోళన
- సెక్షన్ 498ఎ చట్టం మిస్ యూజ్‌పై కఠిన చర్యలకు పిలుపు

**న్యూఢిల్లీ, క్రాంతి న్యూస్:** బెంగళూర్ టెక్కీ అతుల్ సుభాష్ ఆత్మహత్య వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. భార్యతో పాటు ఆమె కుటుంబం వేధింపులు భరించలేక సూసైడ్ చేసుకున్నారు. తాను నిర్దోషినని అయినా కూడా న్యాయవ్యవస్థ ఆమెకే అనుకూలంగా ఉందని చెబుతూ 20 పేజీల లేఖ రాయడంతో పాటు 80 నిమిషాల వీడియోలో తాను అనుభవించిన వేధింపులను చెప్పారు. ఈ వీడియో ప్రస్తుతం దేశవ్యాప్తంగా వైరల్ అయింది. ఈ కేసు నేపథ్యంలో వరకట్న వేధింపులకు సంబంధించి సెక్షన్ 498%ూ% దుర్వినియోగాన్ని అరికట్టేందుకు తక్షణ సంస్కరణలు తీసుకురావాలని పలువురు లాయర్లతో పాటు పలు సంఘాలు పిలుపునిచ్చాయి. లాయర్ అడ్వకేట్ వికాస్ పహ్వా బుధవారం ఈ సెక్షన్ దుర్వినియోగాన్ని అడ్డుకోవాలని కోరారు. మూడు దశాబ్దాలుగా క్రిమినల్ లాయర్‌గా గుర్తింపు పొందిన పహ్వా మాట్లాడుతూ.. కొందరు వ్యక్తిగతంగా సెక్షన్ 498%ూ% దుర్వినియోగం చేయడాన్ని తాను చూశానని చెప్పారు. వరకట్న వేధింపులకు సంబంధించిన వాస్తవ ఉదంతాలు ఉన్నప్పటికీ,

2లో..




మంచు మనోజ్ ఫిర్యాదు.. ?
మోహన్ బాబు మేనేజర్ అరెస్ట్

3లో..



సచివాలయంలో ఇక నుంచి ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్

3లో..



హైకోర్టుకు
**అల్లు అర్జున్..**

3లో..

# మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం

**రాహుల్ గాంధీకి కేటీఆర్ ఘాటు లేఖ**



**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాహుల్ గాంధీకి లేఖ రాశారు. తెలంగాణ తల్లి విగ్రహ మార్పుపై అలాగే ఋణమాఫీ, రైతు బంధు, కాంగ్రెస్ 6 గ్యారంటీలపై రాహుల్ గాంధీని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ఏడాది పాలనలో అన్ని వర్గాలు నష్టపోయాయని, రాష్ట అస్తిత్వాన్ని సైతం దెబ్బతీస్తున్నారని రాహుల్ గాంధీకి రాసిన లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.**

**హైదరాబాద్, క్రాంతి న్యూస్ :** సరిగ్గా ఏడాది క్రితం కొలువుదీరిన మీ కాంగ్రెస్ సర్కారు తెలంగాణను ఆగం చేయడమే కాకుండా తెలంగాణ అస్థిత్వాన్ని కూడా దెబ్బతీస్తోంది. చేతకాని, మతిలేని ముఖ్యమంత్రిని తెలంగాణ నెత్తిన రుద్ది మీరు చేతులు దులుపుకోవడంతో అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోంది. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం దాకా సంక్షోభంలో కూరుకుపోతోంది. ఎన్నికల టైంలో మీరు ఊరురా తిరిగి ఊదరగొట్టిన గ్యారెంటీలన్నీ గారడీలేనని మీ ఏడాది పాలన చూస్తే అర్థమైపోయింది. మీరు చేసిన డిక్లరేషన్ల పట్ల మీకే డెడికేషన్ లేదని అక్షరాలా రుజువైపోయింది. మేనిఫెస్టోలో మీరిచ్చిన 420 హామీలు.. కాంగ్రెస్ చీటింగ్ చాప్టర్ లో భాగమేనని తెలంగాణ సమాజానికి తెలిసిపోయింది. గాలి మోటర్లో వచ్చి గాలిమాటలు చెప్పి ఏడాదిపాటు పత్తా లేకుండా పోయిన మీకు, మీ పార్టీకి తెలంగాణ పట్ల రవ్వంత కూడా బాధ్యత లేదని తేలిపోయింది. ప్రగతిపథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కనీసం కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు. సీఎం ఢిల్లీకి పంపే మూటలపై మీకున్న శ్రద్ధ, మీరు ప్రజలకు మీరిచ్చిన మాటపై లేకపోవడం నయవంచన, ద్రోహం కాక మరేంటి. ఏడాది పాలనలో ఏ పేజీ తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చిచెప్పారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం చేతిలో తెలంగాణ బతుకుచిత్రం ఛిద్రమవుతుంటే మీరు ప్రేక్షకపాత్రకే పరిమితమైన వ్యవహారంపై

2లో..





**బీజేపీ ఆపరేషన్ అమరావతి వయా తెలంగాణ..!!**

3లో..

## కోటి రూపాయల కన్నా..

## కోట్లాది ప్రజల గుండెల్లో కొలువైన తెలంగాణ తల్లే మిన్న

**- రూ.కోటి ప్రభుత్వ పురస్కారం తిరస్కరించిన నందిని సిధారెడ్డి**
**- కేటీఆర్, హరీష్ రావు హర్షం**



**తెలంగాణ తల్లి రూపాన్ని మార్చుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మిశ్రమ స్పందన వస్తోంది. కాంగ్రెస్ అనుకూల వర్గంతో పాటు, బీఆర్ఎస్ వ్యతిరేక వర్గం.. రేవంత్ రెడ్డి సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తుండగా.. బీఆర్ఎస్ వర్గీయులు, పలువురు సాహితీవేత్తలు, సామాన్య ప్రజల నుంచి మాత్రం తీవ్ర వ్యతిరేకత వస్తున్న విషయం తెలిసిందే.**

2లో..

### రేవంత్ రెడ్డి చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు

డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన వచ్చిందంటే కారణం కేసీఆర్ కానీ ఎవరో దయతో వచ్చిందని సీఎం చెబుతుంటే ఇది తెలంగాణ ఉద్యమం, అమరులను అవమాన పరచడమే తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ : హరీష్ రావు



2లో..


## రైల్వే సవరణ బిల్లుకు

# లోక్‌సభ ఆమోదం

**రైల్వేలను ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వ ఎజెండాలో లేదని వివరించారు. బిల్లు సవరణతో రైల్వేలు ప్రైవేటుపరం అవుతాయంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కొట్టివేశారు.**

2లో..





ఉగ్రవాదుల
**కుట్ర భగ్నం**

3లో..

# మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం

ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది. దేశానికే వెన్నుముక అయిన రైతన్నకు వెన్నుపోటు పొడిచిన దుర్మార్గపు పాలన మీది. కాంగ్రెస్ కు అధికారమిస్తే ఏకకాలంలో రైతులందరికీ డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట నీటిమూటే అయ్యింది. రుణమాఫీకి రూ.49,500 కోట్లు అవసరమైతే తూతూమంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు. అది కూడా నాలుగు విడతలుగా ఊరించి ఊరించి ఉసూరుమనిపించడంతో.. ఇప్పటికే దాదాపు 620 మంది రైతులు తెలంగాణలో ఆత్మహత్యలు చేసుకున్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రిలో చలనం లేదు.. కాంగ్రెస్ సర్కారులో కనీస మానవత్వం లేదు. బీఆర్ఎస్ హయాంలో అప్రతిహతంగా కొనసాగిన పెట్టుబడి సాయానికి కాంగ్రెస్ రాగానే బ్రేకులు వేశారు. బీఆర్ఎస్ సిద్ధం చేసిన రైతుబంధు నిధులను ఒకసారి విడుదల చేశారే తప్ప.. ఏడాదైనా మీరు చెప్పిన రైతుభరోసాను అసలు మొదలే పెట్టలేదు. వానాకాలం సీజన్ లో పెట్టుబడి సాయాన్ని మొత్తానికే ఎగ్గొట్టి రైతాంగాన్ని నిలువునా ముంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, కౌలు రైతులకు కూడా రైతుభరోసా కింద 15 వేలు, రైతు కూలీలకు 12 వేల చొప్పున ఇస్తామన్న హామీకి ఏడాదైనా అతీ గతీ లేదు. ఎన్నికల ప్రచారంలో వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని నమ్మబలికి, తీరా గద్దెనెక్కాక సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కిన మీ సన్నాసి ప్రభుత్వ నిజస్వరూపాన్ని రైతులు అర్థం చేసుకున్నారు. కాంగ్రెస్ ను నమ్మితే రైతుకు గోస తప్ప భరోసా లేదని తొలి ఏడాది పాలనలోనే తేల్చి చెప్పారు. బోనస్ మాట దేవుడెరుగు కనీసం పంట కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధర లేక "సాగు" మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయింది. విత్తనాలు, ఎరువుల కోసం మళ్లీ క్యూలైన్లో చెప్పులు, పాసు పుస్తకాలు పెట్టే దుస్థితి తెచ్చిన కాంగ్రెస్ సర్కారును చూసి అన్నదాతలు అసహ్యించుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్ వేసి.. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మీరిచ్చిన హామీ గంగలో కలిసిపోయింది. ఈ ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భర్తీ చేసిన ఉద్యోగాలు కేవలం 12,527 మాత్రమే. అంటే తెలంగాణ యువతకు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అక్షరాలా 1,87,473 ఉద్యోగాలు బాకీ ఉందనే విషయాన్ని తెలంగాణ యువత మరిచిపోలేదు. యువతకు ఇస్తామన్న 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఏమయ్యాయని తెలంగాణ సమాజం మిమ్మల్ని సూటిగా ప్రశ్నిస్తోంది. ఇక అశోక్ నగర్ లో నిరుద్యోగులతో ఫోటోలకు ఫోజులుకొట్టి అడ్రస్ లేకుండా పోయిన మీరు కూడా కాంగ్రెస్ చేసిన మోసంలో భాగస్వాములేనని యువత బలంగా నమ్ముతోంది. ఎన్నికల ప్రచారంలో ఆడబిడ్డలకు అరచేతిలో వైకుంఠం చూపించి నిలువునా మోసం చేశారు. అరకొరగా నడిచిన ఫ్రీ బస్సు స్కీమ్ తప్ప మహిళలకు ఒరిగిన ప్రయోజనం ఒక్కటీ లేదు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.2500 హామీకి 365 రోజులు గడిచినా మోక్షం లేదు. నయా పైసా ఇచ్చే దిక్కులేదు కానీ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మీ ఢిల్లీ పార్టీ చేసిన ప్రకటనలోని డొల్లతనాన్ని తెలంగాణ ఆడబిడ్డలు పసిగట్టేశారు. కల్యాణలక్ష్మి పథకానికి తోడు తులం బంగారం ఇస్తామని మభ్యపెట్టి.. చివరికి అసలు పథకానికి కూడా ఎసరు పెట్టిన దగుల్బాజీ పాలన మీది. ఏడాది కాలంగా కల్యాణలక్ష్మి సాయం అందని పేద తల్లిదండ్రులు కాంగ్రెస్ కు శాపనార్థాలు పెడుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఇచ్చే పెన్షన్లను 4 వేలకు పెంచుతామని, దివ్యాంగుల పింఛన్ ను 6 వేలు చేస్తామని ఇచ్చిన హామీ ఏడాదైనా అమలు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ దగాకోరు విధానాలకు నిదర్శనం. ఇచ్చే పించన్లలో కూడా రెండు నెలలు ఎగ్గొట్టి నిరుపేదల నోటికాడి బుక్కను లాగేసుకున్న కాంగ్రెస్ సర్కారుకు వారి పాపం తగలక మానదు. హైడ్రా పేరిట హంగామా సృష్టించి నిరుపేదలకు నిలువ లేకుండా చేసిన పాపం మీ కాంగ్రెస్ పార్టీని ఎప్పటికీ వెంటాడుతూనే ఉంటుంది. మూసీ బ్యూటిఫికేషన్ పేరిట మీ లక్షన్నర కోట్ల లూటిఫికేషన్ ప్లాన్ కూడా బట్టబయలైంది. బీఆర్ఎస్ హయాంలోనే ఎస్టీపీల నిర్మాణం పూర్తయినా కూడా, ఈ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లు టార్గెట్ పెట్టడం మూసీలో మీ మూటల వేటకేనని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. కనికరం లేని ముఖ్యమంత్రి ఆదేశాలతో.. కాంగ్రెస్ సర్కారు కూల్చివేతలకు కేరాఫ్ గా మారితే.. ఉద్యమానికి కేంద్రబిందువుగా ఉన్న తెలంగాణ భవన్.. జనతా గ్యారేజీగా మారింది. కాంగ్రెస్ నిరంకుశ పాలనలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా.. కన్నీళ్లొచ్చినా బాధితులు తలుపుతట్టే ఏకైక గడపగా తెలంగాణ భవన్ నిలిచింది. కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ ఆటో డ్రైవర్ల నుంచి మొదలుకుని హైడ్రా, మూసీ బాధితుల వరకూ అందరినీ కడుపులో పెట్టుకుని కాపాడే రక్షణ కవచం.. తెలంగాణ భవన్ అనే విషయాన్ని మీరు కూడా గుర్తుపెట్టుకుంటే మంచిది. ఓవైపు కూల్చివేతలే కాదు.. బూటకపు ఎన్ కౌంటర్ల పేరిట కాల్చిచంపుతున్న కాంగ్రెస్ సంస్కృతిని మరోసారి తెలంగాణలో అమలుచేయడం దిగ్భ్రాంతికరం. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్టుగా సాగుతున్న మీ పాలనా తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోంది. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువుచేసింది. ఓవైపు అల్లుడి ఫార్మా కంపెనీ కోసం, మరోవైపు అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ కోసం సొంత నియోజకవర్గం కొడంగల్ లో సీఎం బలంవంతంగా భూములు లాక్కునే కుట్రను దళిత, గిరిజన ఆడబిడ్డలు ఢిల్లీ వేదికగా ఎండగట్టినా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిరాలేదు. ఫార్మా విలేజీ ప్లాన్ బెడిసికొట్టిందనే కక్షతో ఇండస్ట్రియల్ కారిడార్ పేరిట మీ ప్రభుత్వం మరో కుతంత్రాన్ని తెరపైకి తెచ్చి పచ్చని భూముల్లో చిచ్చుపెట్టే పన్నాగాలను ప్రజలు మరోసారి తిప్పికొట్టడం ఖాయం.

అతి తక్కువ కాలంలో అత్యధిక ప్రజాధనాన్ని లూటీచేసిన సర్కారుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఓ చీకటి చరిత్రను లిఖించింది. సీఎం బావమరిదికి కట్టబెట్టిన అమృత్ టెండర్ నుంచి మొదలుకుంటే.. 1100 కోట్ల పౌరసరఫరాల స్కామ్, మంత్రి పొంగులేటి కుమారిడికి అప్పజెప్పిన కొడంగల్ లిఫ్ట్ పనుల దాకా.. అడుగడుగునా వేల కోట్ల అవినీతే తాండవిచ్చింది. ఇక మూసీ బ్యూటిఫికేషన్ పేరిట ఏకంగా లక్షన్నర కోట్లకు ముఖ్యమంత్రి రేవంత్ వేసిన స్కెచ్ ను చూసి యావత్ సమాజం నివ్వెరపోయింది. గోదావరి జలాలను మూసీకి తరలించే అంచనాలను 1100 కోట్ల నుంచి 5500 కోట్లకు అమాంతం పెంచేయడం మీ దోపిడీకి పరాకాష్ట. ఈ స్కాములే తాచుపాములై మీ కాంగ్రెస్ ను వెంటాడటం ఖాయమని ఘంటాపథంగా చెబుతున్నాను.

ఇక ఎప్పుడు చూసినా రాజ్యాంగ విలువలు వల్లెవేసే మీకు, ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ నిబంధనను ఉల్లంఘించి తన బావమరిదికి లబ్ది చేకూర్చిన సీఎంను తప్పించే దమ్ముందా అని తెలంగాణ సమాజం పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నా. ఓవైపు సీఎంతో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న మీకు రాజ్యాంగాన్ని తాకే నైతిక హక్కు కూడా లేదని స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. కాంగ్రెస్ కు అధికారమిస్తే తెలంగాణకు అంధకారమేనని చేతల ద్వారా నిరూపించిన మీ పార్టీని చరిత్రే కాదు.. భవిష్యత్తు కూడా క్షమించదు. ఉద్యమంలో కోట్లాది మందిలో స్ఫూర్తినింపిన తెలంగాణ తల్లి దివ్య, భవ్య స్వరూపాన్ని అవమానించి, ప్రజలపై కాంగ్రెస్ తల్లిని బలవంతంగా రుద్దే ప్రయత్నాన్ని రేవంత్ రెడ్డి చేస్తున్నాడు. ఒకప్పుడు బలిదేవత అని సోనియాగాంధీని తిట్టిపోసి, ఇప్పుడు చిల్లర పన్నాగాలకు తెరలేపాడు. తలరాతలు మారుస్తానని గద్దెనెక్కి తెలంగాణ తల్లిని, తెలంగాణ అస్థిత్వ ఆనవాళ్లను మార్చే కుటిల యత్నాలకు పాల్పడుతున్నాడు. ఈ నీచమైన, భావదారిద్ర్య చర్యలు భవిష్యత్తులో మీ పార్టీ మెడకే చుట్టుకోవడం ఖాయమని స్పష్టమైన హెచ్చరిక చేస్తున్నాను. గత పదేళ్లు మేము తెలంగాణ పునర్నిర్మాణంపై దృష్టిపెట్టాం తప్ప.. పనికి మాలిన ఆలోచనలు చేయలేదు. రాజీవ్ ఆరోగ్యశ్రీని, రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు, ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపాడు. అందులో భాగంగానే కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్ ని అధికార చిహ్నం నుంచి తొలగించాడు. తాజాగా తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ తల్లిని తెలంగాణ ప్రజలపై బలవంతంగా రుద్దే కుట్ర చేశాడు. . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం–అమరవీరుల స్తూపం మధ్య తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థలంలో తెలంగాణ సమాజం యావత్తు వ్యతిరేకించినా, మీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని బలవంతంగా ప్రతిష్ఠింపజేశాడు. ఆత్మగౌరవం, స్వయంపాలన నినాదాలతో సాధించుకున్న తెలంగాణలో ఈ విష సంస్కృతిని తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదు. సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం అని గుర్తుంచుకోండి. మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ అంటే గౌరవం ఉన్నప్పటికీ కేవలం రేవంత్ రెడ్డి చేసిన ఈ వికృత రాజకీయ క్రీడకు ప్రతిస్పందనగా అసలైన తెలంగాణ చరిత్రను, సంస్కృతిని, ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మాపైన, తెలంగాణ సమాజంపైన ఉన్నది. ప్రజల ఆశీస్సులతో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ మరియు ఇతర కాంగ్రెస్ నాయకుల పేర్లతో ఉన్న ప్రతి సంస్థ పేరును మార్చడంతో పాటు తెలంగాణ సచివాలయం ముందు ఏర్పాటుచేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని, మీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మీ పార్టీ కార్యాలయమైన గాంధీభవన్ కు సకల మర్యాదలతో సాగనంపుతామని నాలుగు కోట్ల ప్రజల సాక్షిగా స్పష్టంచేస్తున్నాను. మీ కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ ను మీ ముఖ్యమంత్రి ఇకనైనా మానుకుంటే మీకే మంచిది. చేతనైతే హామీలు అమలుచేయండి, లేదంటే తెలంగాణ ప్రజల ముందు లెంపలేసుకుని క్షమాపణలు కోరండి. అంతేకానీ, మేము పదేళ్లలో పెంచిన రాష్ట్ర సంపదను దోచుకుని, ఘనమైన తెలంగాణ చరిత్ర ఆనవాళ్లను చెరిపేస్తామంటే సహించేది లేదు. మళ్లీ తెలంగాణను దశాబ్దాల సంక్షోభంలోకి నెట్టివేసి చేతులు దులుపుకుంటామంటే మాత్రం చూస్తూ ఊరుకోవడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు.

## కోటి రూపాయల కన్నా.. కోట్లాది ప్రజల గుండెల్లో కొలువైన తెలంగాణ తల్లే మిన్న

హైదరాబాద్, క్రాంతి న్యూస్ : ఈ క్రమంలోనే.. ప్రముక కవి, సాహితీవేత్త నందిని సిధారెడ్డి కూడా తెలంగాణ తల్లి రూపం మార్పుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను వేరు చేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి నిరసనగా.. ప్రభుత్వం అందించాలని భావించిన పురస్కారాన్ని నిర్మొహమాటంగా తిరస్కరించారు. ఈ విషయం కాస్త ఆలస్యంగా వెలుగులోకి రాగా.. ఆయన తీసుకున్న నిర్ణయంపై కేటీఆర్, హరీష్ రావు హర్షం వ్యక్తం చేశారు.అయితే.. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా రాష్ట్రంలోని పలువురు సాహితీవేత్తలు, కవులు, కళాకారులను ప్రభుత్వం తరపున సత్కరించిన సీఎం రేవంత్ రెడ్డి.. వారికి ఫ్యూచర్ సిటీలో 300 గజాల ఇంటి స్థలంతో పాటు కోటి రూపాయల నగదు పురస్కారం అందించనున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. ఇదే విషయాన్ని అంతకుముందే ప్రభుత్వం తరపున ఓ అధికారి నందిని సిధారెడ్డికి ఫోన్ చేసి తెలియజేయగా.. నిర్ద్వందంగా తిరస్కరించారు. "కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించా.." అంటూ నందిని సిధారెడ్డి ప్రకటించారు. నందిని సిధారెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు స్వాగతించారు. తెలంగాణ తల్లి రూపం మార్చి బతుకమ్మను తొలగించడం రాష్ట్ర చరిత్ర, సంస్కృతితో పాటు ఆత్మగౌరవానికి చెరగని మచ్చ అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. సంస్కృతిని హననం చేసే ప్రభుత్వం చేత సన్మానం చేయించుకోలేనని ప్రకటించి రేవంత్ ప్రభుత్వ చర్యను నిరసిస్తూ ప్రముఖ కవి నందిని సిధారెడ్డి తీసుకున్న సాహసోపేతమైన ఉదాత్త నిర్ణయం ప్రతి తెలంగాణ వాసికి గర్వకారణమని అభివర్ణించారు. తెలంగాణ ఆత్మగౌరవం, సంస్కృతి పరిరక్షణకు సిధారెడ్డి చూపిన నిబద్ధతకు కేటీఆర్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆత్మగౌరవ పరిరక్షణ ఉద్యమంలో మార్గదర్శకత్వానికి శిరస్సు వంచి నమస్కారాలు తెలిపారు. "కోటి రూపాయల కన్నా.. కోట్లాది ప్రజల గుండెల్లో కొలువైన తెలంగాణ తల్లే మిన్న, బతుకమ్మను తీసేయడం అంటే తెలంగాణ బతుకును అవమానించడమే అని.. ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరిస్తూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డి గారికి హృదయపూర్వక ఉద్యమాభినందనలు." అంటూ హరీష్ రావు కూడా ట్విట్టర్ వేదికగా స్పందించారు.

## రైల్వే సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూఢిల్లీ, క్రాంతి న్యూస్ :** రైల్వే బోర్డు పనితీరును మెరుగుపరచేందుకు ఉద్దేశించిన రైల్వే (సవరణ) బిల్లు–2024కు లోక్‌సభ బుధవారంనాడు ఆమోదం తెలిపింది. ఈ బిల్లు సుదీర్ఘ చర్చ అనంతరం మూజువాణి ఓటుతో సభామోదం పొందింది. బిల్లుపై చర్చ సందర్భంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, రైల్వేలను ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వ ఎజెండాలో లేదని వివరించారు. బిల్లు సవరణతో రైల్వేలు ప్రైవేటుపరం అవుతాయంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కొట్టివేశారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించవద్దని కోరారు. రైల్వే రంగాన్ని మరింత మెరుగుపరచడానికి, బోర్డు స్వతంత్రతను పెంపొందించేందుకు రైల్వే సవరణ బిల్లు తెచ్చామని చెప్పారు."కొద్ది మంది సభ్యులు తాజా సవరణ బిల్లుతో రైల్వేలు ప్రైవేటుపరం అవుతాయని చెబుతున్నారు. ఇది తప్పుదారి పట్టించే ప్రయత్నమే. దయచేసి అలాంటివి చేయవద్దని కోరుతున్నాను. రాజ్యాంగం విషయంలోనూ ఇలాంటి తప్పుడు అభియోగాలు చేసి విఫలమయ్యారు" అని అశ్విన్ వైష్ణవ్ అన్నారు. రైల్వేలను ఆధునీకరించడం, పటిష్టం చేయడం ప్రభుత్వ ఉద్దేశమని, రైల్వేల భద్రతపై ఎలాంటి రాజీ ఉండదని చెప్పారు. రైల్వే ట్రాక్, రైళ్లు, లెవెల్ క్రాసింగ్‌ను మరింత మెరుగుపరచడంతో పాటు ట్రాక్ సమస్యలపై నూతన టెక్నాలజీ ఉపయోగిస్తున్నామని చెప్పారు.రైల్వే సవరణ బిల్లుతో రైల్వే బోర్డు మరిన్ని స్వతంత్ర నిర్ణయాలు తీసుకోగలుగుతుందని, ఓవరాల్ ఎఫిషియన్స్, రెస్పాన్సివ్‌నెస్ మెరుగపరచేందుకు అవసరమైన చర్యలు తీసుకునే వీలుంటుందని మంత్రి చెప్పారు. గ్లోబల్ ప్రమాణాలతో అద్భుతమైన సేవలు అందించగలుగుతుందని అశ్విని వైష్ణవ్ తెలిపారు.రైలు ప్రయాణికుల కోసం ప్రత్యేకమైన మొబైల్ యాప్?ను? రూపొందిస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్? తెలిపారు. దీని ద్వారా అన్?రిజర్వ్?డ్? రైలు టికెట్స్? బుకింగ్?, రైల్వే ట్రాకింగ్? సహా, ఫిర్యాదులు చేయవచ్చని పేర్కొన్నారు. అంతేకాదు ఈ యాప్? ద్వారా అనేక సర్వీస్?లను కూడా పొందవచ్చని లోక్?సభలో తెలియజేశారు. ఇకపై రైల్వే శాఖ – ఐఆర్?సీటీసీ వెబ్?సైట్? ద్వారా రద్దు చేసిన టికెట్లపై, వెయిట్?లిస్ట్? టిక్కెట్ల రద్దుపై క్లర్కేజ్? ఛార్జీలు విధిస్తుందని అశ్వినీ వైష్ణవ్ తెలియజేశారు. అలాగే అన్ని వనరుల నుంచి వచ్చే ఆదాయాన్ని రైల్వేల నిర్వహణ, కార్యకలాపాలకు సంబంధించిన ఖర్చుల కోసం వినియోగిస్తున్నట్లు లోక్?సభలో లిఖిత పూర్వకంగా తెలిపారు.

# క్యాబినెట్ విస్తరణ ఎందుకు అలస్యమవుతుంది?

పనిలో ఉన్నారు.

### ఆరుగురు అమాత్యులు ఎవరు..?

రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో 11 మంది మంత్రులు ఉండగా ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే, ఖమ్మం జిల్లాకు మూడు మంత్రి పదవులు దక్కాయి. అందులో ఉప ముఖ్యమంత్రి గా సీనియర్ నేత మల్లు భట్టి విక్రమార్క , మంత్రులుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావులకు అవకాశం దక్కింది. నల్గొండ నుండి కొమటి రెడ్డి వెకంటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కరీంనగర్ జిల్లా నుండి శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వరంగల్ జిల్లా నుండి సీతక్క, కొండా సురేఖ, మహబూబ్ నగర్ జిల్లా నుండి జూపల్లి కృష్ణారావు, మెదక్ జిల్లా నుండి దామోదర రాజనర్సింహలు ఉన్నారు. ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మాత్రం ప్రాతినిధ్యం దక్కలేదు. ఇప్పుడు ఈ జిల్లా సమీకరణాలను బట్టి మంత్రి వర్గం ఎలా ఉండనుందన్న చర్చ సాగుతోంది. ఆరు క్యాబినెట్ స్థానాలకు గట్టి పోటీ నెలకొంది. ఉమ్మడి ఆదిలాబాద్ నుండి ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, గడ్డం వివేక్ ల పేర్లు బాగా వినిపిస్తున్నాయి. వీరిలో ఒకరికి అవకాశం దక్కనుంది. ఇక నిజామాబాద్ నుంచి పి. సుదర్శన్ రెడ్డి, మదన్ మోహన్ రావు లు పోటీ పడుతున్నారు. అయితే సీనియర్ లీడర్ సుదర్శన్ రెడ్డికి అవకాశం దక్కనుందన్న ప్రచారం సాగుతోంది. హైదరాబాద్ , రంగారెడ్డి జిల్లాలనుండి ఎవర్ని ఎంపిక చేస్తారన్న చర్చ సాగుతోంది. రంగారెడ్డి జిల్లాలో మలా రెడ్డి రంగారెడ్డి ఒక్కరే ఎమ్మెల్యేగా గెలిచారు. హైదరాబాద్ నుండి ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే మాత్రమే ఉపఎన్నికలో కంటోన్మెంట్ నుండి గెలిచారు. అయితే రంగారెడ్డి జిల్లా కోటాలో అయితే మల్ రెడ్డి రంగారెడ్డి, హైదరాగా బాద్ నుండి పార్టీ మారిన దానం నాగేందర్, హైదరాబాద్ నుండి మైనార్టీ కోటాలో ఫిరోజ్ ఖాన్, అజారుద్దీన్ లు పోటీ పడతున్నారు. అయితే ఇదే మైనార్టీ కోటా నుండి మా జీ మంత్రి షబ్బీర్ అలీ కూడా మంత్రి పదవి దక్కించుకునేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. వీరిలో ఎవరికి అవకాశం దక్కునందా అన్న ఉత్కంఠ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నెలకొంది. అయితే మహబుబ్ నగర్ నుండి ఇప్పటికే జూపల్లి కృష్ణారావు క్యాబినెట్ లో ఉండగా మక్తల్ నుండి ఎన్నికయిన వాకిటి శ్రీహరికి అవకాశం దక్కవచ్చున్న ప్రచారం సాగుతోంది. ముదిరాజ్ లకు క్యాబినెట్ లో అవకాశం ఇస్తానని రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు శ్రీహరికి అవకాశం దక్కుతుందని తెలుస్తోంది. నల్గొండ జిల్లా నుండి ఇద్దరు మంత్రులు ఉత్తమ్, కోమటి రెడ్డి వెంకటరెడ్డి ఉండగా, తనకు మంత్రి పదవి ఇవ్వాలని కోమటి రెడ్డి రాజ్ గోపాల్ అదిష్టానాన్ని కోరుతున్నారు. అయితే ఇందుకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా లేదా అన్నది వేచి చూడాలి. అదే జిల్లా నుండి ఇతర సామాజిక వర్గాలకు చెందిన బాలు నాయక్, బీర్ల ఐలయ్య కూడా మంత్రి పదవిని ఆశిస్తున్నారు.

### ఢిల్లీలో హైకమాండ్ ఏం చేస్తుందో...?

మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి పూర్తి స్పష్టతతో ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. అయితే హైకమాండ్ దగ్గర ఇప్పటికే పలువురు తెలంగాణ సీనియర్ నేతలు తమకు మంత్రి పదవులు ఇవ్వాలని పైరవీలు చేస్తోన్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన జాబితాను హైకమాండ్ ఓకే చెప్తుందా లేదా ఒకరిద్దరిని మారుస్తూ కొత్త జాబితా ఇస్తారా అన్న చర్చ సాగుతోంది. అదే రీతిలో పార్టీ మారిన దానం, వరంగల్ జిల్లా నుండి కడియం శ్రీహరి వంటి సీనియర్ నేతలు తమకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నైపథ్యంలో బీఆర్ఎస్ వీడి పార్టీలో చేరిన వారికి మంత్రి పదవి కట్టబెడతారా లేదా అన్నది చూడాలి. అంతే కాకుండా జీహెచ్ఎంసీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ నుండి మాజీ మంత్రులను పార్టీలో చేర్చుకుని కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని , అలా చేరిన మాజీలకు తిరిగి మంత్రి పదవి ఇవ్వాలన్న చర్చ సాగుతోంది. అయితే ఇందుకు హైకమాండ్ అంగీకరిస్తుందా లేదా అన్నది చూడాలి. అంతే కాకుండా ఆరు మంత్రి పదవులను భర్తీ చేస్తారా లేక ఒకటి రెండు మంత్రి పదవులను భర్తీ చేయకుండా అట్టిపెట్టి ఉంచుతారా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే పార్టీలో సీనియర్లు తీవ్రంగా పోటీ పడుతున్నారు. మంత్రి పదవులు దక్కని వారు పార్టీ లైన్ దాటి పని చేయకూడదంటే అలా ఒకటి రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉంచడం ద్వారా వారిని అదుపుచేయవచ్చు అన్న ఆలోచనలోను హైకమాండ్ ఉండవచ్చని గాంధీ భవన్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అంతే కాకుండా ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టాలంటే బీఆర్ఎస్ నుండి వచ్చే సీనియర్లకు ఆ మంత్రి పదవులను గాలం వేసి లాగవచ్చన్న వ్యూహం కూడా ఉంటుందని చెబుతున్నారు. అయితే ఈ వారంలో ఈ సస్పెన్స్ కు ఇక తెరపడుతుందని చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ రెండు మూడు రోజుల్లో మాత్రం కొత్త క్యాబినెట్ కొలువు తీరే అవకాశం ఉందని, మంత్రులతో పాటు పాత మంత్రుల శాఖలు కూడా మారే అవకాశం ఉందని హస్తం నేతలు చెబుతున్నారు.

### హై కమాండ్ ఎందుకు నాన్చుతుంది?

తెలంగాణాలో పార్టీ అధికారంలోకి రావడం కోసం పార్టీలోని పెద్దలు కొందరికి కమిట్మెంట్స్ ఇచ్చారు. సీటుకు గెలిపించుకు వస్తే మంత్రిపదవి ఇస్తామని, కీలక పదవులు ఇస్తామని చెప్పుకొచ్చారు.. ఇదే క్యాబినెట్ విస్తరణకు బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ ను గెలిపిస్తే.. మంత్రివర్గంలో అవకాశం ఇస్తామని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అధిష్టానం హామీ ఇచ్చిందట. ఇప్పుడు ఈ హామీని నిలబెట్టుకోవాలని రాజగోపాల్ రెడ్డి పట్టుబడుతున్నారని టాక్ వినిపిస్తోంది.మంత్రివర్గంలోకి రాజగోపాల్ రెడ్డిని తీసుకోవడానికి కొన్ని అడ్డంకులను తెరమీదకు తీసుకొస్తున్నారు పార్టీ పెద్దలు. ఇప్పటికే నల్గొండ నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రివర్గంలో ఉన్నారు. ఇద్దరూ రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారే.

ఈ క్రమంలో మరో రెడ్డి సామాజికవర్గానికి చెందిన నేతకు అవకాశం ఇస్తే, ఇబ్బందులు వస్తాయని అధిష్టానం ఆలోచనలో పడిందట. దానికితోడు ఒకే ఫ్యామిలీలో ఇద్దరిని క్యాబినెట్ లోకి తీసుకుంటే. మిగిలిన సామాజికవర్గ నేతలు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తారన్న భావనలో అధిష్టానం ఉందట. ఈ ఒక్క కారణంతోనే క్యాబినెట్ విస్తరణ బ్రేక్ పడిందని పార్టీలో చర్చ నడుస్తోంది. ఈ సమస్యలన్నీ పరిష్కారమై, ఎప్పుడు విస్తరణ జరుగుతుందో చూడాలి.

# భార్య వేధింపులతో టెక్కీ ఆత్మహత్య

ఆర్థికంగా సమస్యలు పరిష్కరించాలని భర్త, అతడి కుటుంబాలపై ఒత్తిడి చేయాలనే ఉద్దేశంతో పెద్ద సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయని చెప్పారు. ఇలాంటి కేసుల్లో చాలా వరకు నిరాధారమైనవి ఉన్నాయని, చట్టాన్ని తప్పుగా ఉపయోగించడాన్ని నిరోధించడానికి తీవ్రమైన చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు.

క్రిమినల్ కేసులు వాదించడంలో పేరు సంపాదించిన మరో న్యాయవాది సుమిత్ గెహ్లాట్ కూడా ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ నిబంధనల ద్వారా భర్తనే కాకుండా మొత్తం కుటుంబాన్ని కూడా వేధించడానికి కొందరు ఆయుధంగా వాడుతున్నారని చెప్పారు. ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా మానసిక క్షోభ, ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు, కొన్ని సందర్భాల్లో విషాదకరమైన ఘటనలు ఎదురవుతున్నట్లు చెప్పారు. ఈ చట్టాన్ని బాధితుల రక్షణ కోసం, కానీ దాని దుర్వినియోగాన్ని నిరోధించడానికి భద్రతా చర్యలు తప్పనిసరి అని చెప్పారు.అనేక సందర్భాల్లో న్యాయ వ్యవస్థ విఫలమైన వివాహాలు కేవలం విడాకులతో ముగిసే వాతావరణాన్ని సృష్టించాయని, కానీ తరచూ భర్తకు దీర్ఘకాల దుస్థితికి దారితీస్తుందని క్రిమినల్ లాయర్ ఆశిష్ దీక్షిత్ పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో భారీగా భరణం డిమాండ్ చేయడం భర్తల్ని ఆర్థికంగా కుంగదీస్తున్నట్లు వెల్లడించారు. పెళ్లయిన కొన్ని నెలలే అయిన భర్తల నుంచి విపరీతమైన భరణం డిమాండ్ చేయడంతో వారి జీవితాలను క్లిష్టతరంగా మారుతున్నాయని అన్నారు. క్రిమినల్ లాయర్ జూహీ అరోరా కూడా ఇలాంటి దుర్వినియోగాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రోజు, సుప్రీంకోర్టు వరకట్న వేధింపుల కేసును విచారిస్తు కీలక వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ బీవీ నాగరత్నతో కూడిన ధర్మాసనం.. సెక్షన్ 498%రా% దుర్వినియోగంపై ఆందోళన వ్యక్తం చేశారు.

### ఎలాంటి కారణం లేకుండా ఈ కేసులోకి లాగబడ్డారు: సుప్రీం కోర్టు

అయితే, ఈ కేసు సుప్రీంకోర్టు దృష్టికి వచ్చింది. ఒక వ్యక్తి, అతడి తల్లిదండ్రులపై వరకట్న వేధింపుల కేసును కొట్టివేయడానికి నిరాకరించిన తెలంగాణ హైకోర్టు ఆదేశాలను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎఫ్ఐఆర్ పరిశీలిస్తే భార్య ఆరోపణలు అస్పష్టంగా ఉన్నాయని కోర్టు గుర్తించింది. కొంత మంది నిందితులకు ఈ విషయంలో సంబంధం లేదని, ఎలాంటి కారణం లేకుండా ఈ కేసులోకి లాగబడ్డారని పేర్కొంది. "వివాహ వివాదాల్లో ఉత్పన్నమయ్యే క్రిమినల్ కేసులో కుటుంబ సభ్యుల పేర్లు సూచించడం, వారిపై నిర్దిష్ట ఆరోపణలు లేకుంటే వాటిని ప్రారంభంలోనే తుడిచివేయాలి" అని కోర్టు వ్యాఖ్యానించింది. "వైవాహిక వివాదాల్లో భర్త కుటుంబంలోని సభ్యులందర్నీ ఇరికించే ధోరణి తరుచుగా ఉంటుంది" నిర్దిష్ట సాక్ష్యాధారాలు లేకుండా ఇలాంటి ఆరోపణలు విచారణకు ఆధారం కావు అని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. చట్టపరమైన నిబంధనలు, చట్టపరమైన ప్రక్రియల దుర్వినయోగం చేయకుండా నిరోధించడానికి ఇలాంటి కేసుల్లో కోర్టులు జాగ్రత్తగా వ్యహరించాలని, అమాయక కుటుంబ సభ్యులపై అనవసరమైన వేధింపులను నివారించాలని చెప్పింది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 498%రా%, ఒక మహిళపై ఆమె భర్త లేదా అతని బంధువుల ద్వారా క్రూరత్వాన్ని శిక్షించేలా, రాష్ట్రం త్వరగా జోక్యం చేసుకునేలా చట్టంలో చేర్చబడిందని కోర్టు పేర్కొంది. ఐపీసీ స్థానంలో కొత్తగా తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 80 వరకట్న మరణాలకు సంబంధించింది. సెక్షన్ 85 మహిళలపై భర్త లేదా అతని బంధువుల క్రూరత్వానికి సంబంధించిందని. ఇటీవల కాలంలో వివాహ వ్యవస్థలో వివాదాలు గణనీయంగా పెరుగుతున్నాయని, భార్య తన భర్త, ఇతర కుటుంబ సభ్యులపై వ్యక్తిగత పగ తీర్చుకోవడానికి సెక్షన్ 498%రా% వంటి నిబంధనలను దుర్వినియోగం చేసే ధోరణి పెరుగుతోందని కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. "వివాహ తగాదాల్లో అస్పష్టమైన ఆరోపణలు చేయడం, పరిశీలించబడకపోతే చట్టపరమైన ప్రక్రియాలను దుర్వినియోగం చేయడం, భార్య ఆమె కుటుంబ సభ్యులు అనేక వ్యూహాలను ఉపయోగించడాన్ని ప్రోత్సహిస్తోంది. న్నిసార్లు, భార్య యొక్క అసమంజసమైన డిమాండ్‌లకు అనుగుణంగా భర్త మరియు అతని కుటుంబ సభ్యులపై 498%రా%ని అమలు చేస్తున్నారు" అని కోర్టు తన ఆర్డర్‌లో పేర్కొంది. అదే సమయంలో క్రూరత్వానికి గురైన మహిళలు మౌనంగతా ఉండాలని కోర్టు పేర్కొనడంయ లేదని స్పష్టం చేసింది

# రేవంత్ రెడ్డి చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు

సంగారెడ్డి, క్రాంతి న్యూస్: సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. రేవంత్ రెడ్డి చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు%రొ%ఉద్యమంలో పాల్గొనలేదన్నారు. డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన వచ్చిందంటే కారణం కేసీఆర్ అని, కానీ ఎవరో దయతో వచ్చిందని సీఎం చెబుతుంటే ఇది తెలంగాణ ఉద్యమం, అమరులను అవమాన పరచడమే అని ఆయన మండిపడ్డారు. తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ అని ఆయన విమర్శించారు. 2001 లో కేసీఆర్ పార్టీ పెట్టకపోతే తెలంగాణ అనే మాటే లేదు కదా అని, తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారని, 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 16 ఏళ్ల టీడీపీ పాలనలో తెలంగాణ అనే పదం లేకుండా చేశారన్నారు హరీష్ రావు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉండి ఢిల్లీలో 32 రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణకు అనుకూలంగా లేఖలు తెప్పించారని, 2004 నుంచి 2009 వరకు మాతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని ఆయన వ్యాఖ్యానించారు.చ.దఅంతేకాకుండా, నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన లేకపోతే జూన్ 2 లేదు. ఆనాడు రేవంత్ రెడ్డిని తెలంగాణ కోసం రాజీనామా చేయమంటే రాజీనామా చేయలేదు. చంద్రబాబుని రాజీనామా చేయమంటే తుపాకీ పట్టుకుని వచ్చాడు రేవంత్ రెడ్డి. చిదంబరం నుంచి తెలంగాణ ప్రకటన వచ్చిందంటే దానికి కారణం కేసీఆర్. ఈ సత్యాన్ని ఏమార్చాలని కాంగ్రెస్ చూస్తోంది. నెహ్రూ, గాంధీ పోరాటం వల్ల కాదు బ్రిటిష్ వాళ్లే దయతలిచి స్వాతంత్ర్యం ఇచ్చారు అన్నట్టు రేవంత్ రెడ్డి మాటలు ఉన్నాయి. తెలంగాణ గురించి సీఎం రేవంత్ ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది.

లేకుంటే నీ రెండు కళ్ళ సిద్ధాంతం గుర్తుకు వస్తుంది. సోనియాగాంధీని బలి దేవత అన్న రేవంత్ రెడ్డినే ఇప్పుడు అదే నోటితో దేవత అంటున్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి మేమే తెలంగాణ తెచ్చామని చెబితే అయిపోతోందా.. ఎక్కడ అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టలేదు అని సీఎం రేవంత్ చెప్పారు. సంగారెడ్డి కలెక్టరేట్ లో జూన్ 2 2015లో అధికారికంగా పెట్టాము. గ్రామాల్లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలను రేవంత్ రెడ్డి ఇప్పుడు తొలగిస్తారా..? జూన్ 22 2023నాడు సెక్రటేరియట్ వద్ద కేసీఆర్ తెలంగాణ తల్లి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణలో ఉన్న తెలుగుతల్లి విగ్రహాన్ని ఎవరైనా మార్చారా. నువ్వు మార్చాల్సింది ప్రజల బతుకు విగ్రహాల మార్పు కాదు. తెలంగాణా ఉద్యమం చరిత్ర రాస్తే రేవంత్ రెడ్డిది అందులో ద్రోహ చరిత్రే ఉంటుంది' అని హరీష్ రావు అన్నారు.

# మంచు మనోజ్ ఫిర్యాదు.. ?

హైదరాబాద్, క్రాంతి న్యూస్: టాలీవుడ్ యాక్టర్ మంచు మోహన్ బాబు ఫ్యామిలీ వార్ హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. మోహన్‌బాబు, కుమారుడు మంచు మనోజ్ మధ్య మొదలైన వాగ్వాదం తీవ్ర ఘర్షణకు దారితీసింది. తొలుత ఈ ఘటనలో మనోజ్ కాళ్లకు గాయాలవడంతో బంజారాహిల్స్‌లోని టీఎక్స్ ఆస్పత్రిలో చేరాడు. ఈ వ్యవహారంలో మంచు మనోజ్, మోహన్ బాబు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు కూడా చేసుకున్నారు. తనపై 10 మంది వ్యక్తులు దాడి చేశారని, విజయ్, వెంకట్‌కిరణ్ సీసీటీవీ ఫుటేజ్ తీసుకెళ్లారని ఇటీవల మనోజ్ ఫిర్యాదు చేసిన నేపథ్యంలో.. మనోజ్‌పై దాడి కేసులో తాజాగా మోహన్ బాబు మేనేజర్ వెంకట్ కిరణ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

### పోలీసులకు ఫిర్యాదు..

ఈ నెల 8వ తేదీన ఉదయం సమయంలో గుర్తు తెలియని పది మంది వ్యక్తులు తన ఇంట్లోకి ప్రవేశించి అరుపులు, కేకలు వేశారని, అడ్డుకోబోయిన తనపై దాడి చేసి పరారయ్యారంటూ మనోజ్ సోమవారం పహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దవాఖానలో చికిత్స చేయించుకున్నానని, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

### కుటుంబ వివాదంపై స్పందించిన మంచు విష్ణు

ఈ విషయంపై తాజాగా మోహన్ బాబు పెద్ద కొడుకు మంచు విష్ణు స్పందించాడు. ప్రతి ఇంట్లోనూ సమస్యలు ఉంటాయి. ఆ సమస్యలు పరిష్కారం అవ్వాలని పెద్దలు కోరుకుంటారు. ఈ విషయంలో ఎవరో ఒకరు తగ్గుతారు అనేది ఒక హోప్ ఉంది. ఈ విషయంపై మాట్లాడటానికి చాలా ఎమోషనల్ అవుతున్నాను. మా నాన్న ఏదైనా తప్పు చేసి ఉంటే అది మమ్మల్ని విపరీతంగా ప్రేమించడం. నేను మీడియా మిత్రులకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా. ఈ విషయాన్ని సెన్సేషన్ చేయకండి. ప్రజల్లో మాకు గుర్తింపు ఉంది. ప్రజల్లోకి తీసుకువెళ్లడం కరెక్టే కానీ కొంతమంది వారి లిమిట్స్ దాటి వ్యవహరిస్తున్నారు. దీని వలన మా అమ్మ ఆస్పత్రిలో చేరింది. ఇంటికి పెద్ద కొడుకుగా నేను చాలా బాధపడుతున్నా. నిన్న జరిగిన ఘర్షణలో మా నాన్నకు కూడా గాయాలు అయ్యాయి. నేను కన్నప్ప పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కోసం అమెరికాలో ఉన్నప్పుడు ఇంట్లో గొడవ జరుగుతుందని నాకు ఫోన్ వచ్చింది. ఈ విషయం తెలియగానే అన్నీ ఆపుకోని వచ్చేశాను. కుటుంబం ఇంపార్టెంట్. నిన్న మార్నింగ్ ఇక్కడికి వచ్చాను. నేను లేని మూడు నాలుగు రోజుల్లో ఇంత జరిగింది. నిన్న జరిగిన ఘటనలో ఒక రిపోర్టర్‌కు గాయలు అయ్యాయి. ఇది అనుకోకుండా జరిగింది. ఉద్దేశపూర్వకంగా ఎవరిని హర్ట్ చేయాలి అనుకోలేదు దయచేసి మా నాన్నపై దుష్ప్రచారాలు చేయొద్దు అంటూ విష్ణు కోరాడు.

## సచివాలయంలో ఇక నుంచి

# ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్

సచివాలయంలో పని చేసే అన్ని స్థాయిల ఉద్యోగులకు ఈనెల 22వ తేదీ నుంచి ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్ అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనికి సంబంధించిన సర్కులర్ మెమోను 3124/ఎస్‌బి/2023, తేదీ 19.11.2024ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జారీ చేశారు. సచివాలయంలోని ప్రతి అంతస్థులో ఎంట్రీ, ఎగ్జిట్ ద్వారాల వద్ద ఈ ఫేషియల్ రికగ్నైజేషన్ మిషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగులు సచివాలయానికి వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు తప్పనిసరిగా అటెండెన్స్ వేయాలని సిఎస్ శాంతికుమారి ఈ సర్కులర్ మెమోలో ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఫెఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్ వర్తించనుంది. ఇప్పటివరకు రిజిస్టర్‌లలో ఉద్యోగులు సంతకాలు చేసేవారు. అయితే కొన్ని శాఖల్లో ఉద్యోగులు రాకపోయినా అటెండెన్స్ రిజిస్టర్‌లలో సంతకాలు పెడుతున్నారని ప్రభుత్వానికి భారీగా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ప్రభుత్వం ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్‌ను అమల్లోకి తీసుకొస్తోంది.

# హైకోర్టుకు అల్లు అర్జున్..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హైకోర్టును ఆశ్రయించారు. సంధ్య థియేటర్ ఘటనలో నమోదైన కేసును కొట్టేయాలని పిటీషన్ వేశారు అల్లు అర్జున్. చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసు కొట్టివేయాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు అల్లు అర్జున్. పుష్ప2 సినిమా విడుదల సందర్భంగా 4వ తేదీన సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందారు. దాంతో తొక్కిసలా ఘటనపై చిక్కడ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ కేసులో అల్లు అర్జున్‌ను కూడా నిందితుడిగా చేర్చారు పోలీసులు. కాగా తనపై నమోదైన కేసులో కొట్టేయాలని పిటీషన్‌లో కోరారు అల్లు అర్జున్. ఈ మేరకు ఆయన హై కోర్టులలో పిటీషన్ వేశారు. ఈనెల 4న సంధ్య థియేటర్ వద్ద పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా అల్లు అర్జున్ అక్కడికి వెళ్లారు. ఆ సమయంలో అభిమానులు ఒక్కసారిగా ఎగబడ్డారు. దాంతో అక్కడ జరిగిన తొక్కిసలాటలో రేవతి మహిళ మృతి చెందగా.. ఆమె కొడుకు ఆసుపత్రి పాలయ్యాడు. ఈ ఘటనపై అల్లు అర్జున్ పై, సినిమా యూనిట్ పై, థియేటర్ యాజమాన్యంపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని అలాగే సెక్యూరిటీని ఏర్పాటు చేయలేదని పోలీసులు తెలిపారు. కాగా ఈ కేసులో ఇప్పటికే ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

## బీజేపీ ఆపరేషన్ అమరావతి వయా తెలంగాణ..!!

బీజేపీ పక్క వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. జమిలి ఎన్నికల దిశగా కసరత్తు చేస్తున్న వేళ తెలుగు రాష్ట్రాల పైన గురి పెట్టింది. దక్షిణాదిన బీజేపీ ప్రస్తుతం సొంతంగా ఏ రాష్ట్రంలోనూ అధికారంలో లేదు. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలో కొనసాగుతోంది. దీంతో, జమిలికి ముందే తమ తాజా వ్యూహాలకు కార్యాచరణ ప్రారంభించింది. బీజేపీ తీసుకున్న తాజా నిర్ణయం వెనుక ఆసక్తి కర సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. బీజేపీ కొత్త ప్లాన్ బీజేపీ జమిలి ఎన్నికల దిశగా కసరత్తు చేస్తూనే.. కొత్త వ్యూహాలు తెర మీదకు తెస్తోంది. జమిలికి వెళ్తే దక్షిణాది నుంచి సీట్లు పెంచుకునే ఎత్తుగడలు ప్రారంభించింది. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటంతో.. తెలంగాణలోనూ కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సామాజిక సమీకరణాలు కీలకం కావటంతో..ఆచి తూచి నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా బీజేపీ నుంచి బీసీ నేత ఆర్ క్రిష్ణయ్యకు రాజ్యసభ సీటు ఇవ్వటం వెనుక భారీ వ్యూహం కనిపిస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ ఎస్సీ వర్గీకరణ ..బీసీ ముఖ్యమంత్రి నినాదంతో బీజేపీ ఓటింగ్ శాతం..సీట్లు పెంచుకుంది. తెలుగు రాష్ట్రాల పై గురి దీంతో, తెలుగు రాష్ట్రాల్లో బీసీ ఓటింగ్ పైన పట్టు సాధించేందుకు క్రిష్ణయ్య కు రాజ్యసభ సీటు కేటాయించినట్లు స్పష్టం అవుతోంది. తెలంగాణలో కొత్తగా బీజేపీ అధ్యక్షుడిగానూ బీసీ నేతకే అవకాశం ఇవ్వనున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. తెలంగాణలో ఇప్పటికే బీజేపీ నుంచి పలువురు బీసీ నేతలు ఎంపీలుగా ఉన్నారు. ఓబీసీ విభాగం అధ్యక్ష బాధ్యతలు తెలంగాణ నేతకే అప్పగిం చారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బలం చాటాలనే లక్ష్యంతో బీజేపీ అడుగులు వేస్తోంది. ఇటు ఏపీలో టీడీపీ - జనసేన మద్దతు తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో.. హైదరాబాద్ లోనూ ఆ రెండు పార్టీల మద్దతు కలిసి వస్తుందని అంచనా వేస్తోంది. పొత్తులు - బలోపేతం ఇందు కోసం గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ఏపీలోని మూడు పార్టీల కూటమి కలిసి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. మూడో సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత మోదీ ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేకించి ఏపీ విషయంలో సానుకూలంగా స్పందిస్తోంది. ఏపీలో టీడీపీ, జనసేన పొత్తు కారణంగా ఆ రెండు పార్టీలకు మద్దతుగా నిలుస్తున్న రెండు ప్రధాన సామాజిక వర్గాల మద్దతు పరోక్షంగా ఉండటంతో.. ఇప్పుడు బీసీ వర్గాల పైన గురి పెట్టింది. అందులో భాగంగా ఏపీకి సైతం బీసీ వర్గానికి చెందిన నేతనే ఏపీ బీజేపీ పగ్గాలు అప్పగిస్తారని సమాచారం. భవిష్యత్ రాజకీయాల్లో పొత్తులో ఉంటూనే.. సొంతంగా ఎదగటం పైన బీజేపీ ఫోకస్ చేసింది. ఈ క్రమంలో రానున్న రోజుల్లో మరిన్ని ఆసక్తికర నిర్ణయాలు ఉండే అవకాశం కనిపిస్తోంది.

# ఉగ్రవాదుల కుట్ర భగ్నం

శ్రీనగర్, డిసెంబర్11 (ఆర్ఎన్ఎ): జమ్మూ కశ్మీర్‌లో భద్రతా బలగాలు ఉగ్రవాద కుట్రను భగ్నం చేశాయి. హంద్వారా-బారాముల్లా హైవేపై భద్రతా బలగాలు బుధశారం ఐఈడీని గుర్తించి నిర్వీర్యం చేశాయి. కుప్వారా జిల్లాలోని హంద్వారా ప్రాంతంలోని లాంగేట్ వద్ద హైవే వెంబడి అనుమానాస్పద బ్యాగ్‌ను పోలీసులు, ఆర్మీ సంయుక్త గస్తీ బృందం గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత డిస్పోజల్ టీం అక్కడికి చేరుకొని అనుమానాస్పద బ్యాగ్‌ను స్వాధీనం చేసుకొని.. ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని పేర్కొన్నారు.

ఇంతకు ముందు డిసెంబర్ 9న శ్రీనగర్-బారాముల్లా జాతీయ రహదారిపై టీసీపీ పల్‌హల్లాన్ వద్ద అనుమానాస్పద బ్యాగ్ కలకలం సృష్టించింది. సమాచారం అందుకున్న వెంటనే భద్రతా బలగాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. విచారణ అనంతరం బ్యాగ్‌లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్ (%×జుణ%) అమర్చినట్లు గుర్తించారు. భద్రతా బలగాలు ఐఈడీని స్వాధీనం చేసుకుని ఉగ్రవాదుల దుశ్చర్యను తిప్పికొట్టారు. అనంతరం అనుమానాస్పద వస్తువును సైన్యం ధ్వంసం చేసింది.

# పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు

- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ
- ఆరోగ్యంగా ఉంటేనే సమర్ధవంతంగా విధులు నిర్వహించగలుగుతాము
- ఆరోగ్యమే మహాభాగ్యం ఆరోగ్యాన్నిమించింది మరొకటి లేదు.
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ.



**సిద్ధిపేట :** సిద్ధిపేట పోలీసు కమిషనర్ కార్యాలయ ఆవరణలో ఉచిత మెడికల్ క్యాంప్‌ను సిద్దిపేట పట్టణంలో ఉన్న మమత కంటి ఆసుపత్రి, రిచ్ చిల్డ్రన్స్ హాస్పిటల్, శ్రీ మంజునాథ గ్యాస్ట్రో లివర్ మెటర్నటీ హాస్పిటల్ సౌజన్యంతో పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ మెడిజ్ ప్రారంభించారు. వైద్య శిబిరంలో సీపీ బీపీ, షుగర్, కంటి పరీక్షలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, సిబ్బంది యొక్క కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగానూ మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా బారినపడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని మనం తీసుకునే అన్ని రకాల ఆహార పదార్థాలలో కల్తీ ఉంటుందని జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు కొన్ని వ్యాధులకు గతంలో వైద్యం అందుబాటులో ఉండేది కాదని ప్రస్తుత సమాజంలో ఎంతో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో కలవని ప్రత్యేకంగా మనకు అందుబాటులో గల ఆరోగ్య భద్రత సద్వినియోగం చేసుకోవాలని 40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారైనా మన ఆరోగ్యం కోసం డాక్టర్లను సంప్రదించి మందులు వాడే దానికంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం చాలా మంచిదని సూచించారు. కంటి కంటి పరీక్షలు, చిల్డ్రన్స్ పరీక్షలు గ్యాస్ట్రో లివర్ పరీక్షలు మహిళలకు మెటర్నటీ సమస్యలు పరిశీలించి ప్రాథమిక పరీక్షలు చేయడం జరిగింది. మమతా కంటి ఆసుపత్రి డాక్టర్లు డాక్టర్ వి. సురేష్ రెడ్డి, జి మమతారెడ్డి, రిచ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్స్ యం. రవితేజ గౌడ్, ఏ సంతోష్ కుమార్, శ్రీ మంజునాథ హాస్పిటల్ డాక్టర్స్ పోతుగంటి దుర్గరెడ్డి, రాచకొండ సాయిశ్రీ వైద్య సేవలు అందించిన డాక్టర్లకు, మరియు ముఖ్యంగా వైద్య శిబిరాన్ని నిర్వహించడంలో ఉదారత చూపిన సిద్దిపేట వివిధ ఆసుపత్రుల యాజమాన్యానికి మరియు డాక్టర్లకు కమిషనర్ మేడమ్ గారు కృతజ్ఞతలు తెలిపినారు. పోలీసు అధికారులు సిబ్బంది వారు కుటుంబ సభ్యులు 320 మంది వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగినది. సిబ్బంది ఆరోగ్యం మరియు సంక్షేమం పట్ల సిపి తీసుకుంటున్న శ్రద్ధ విశేషమైనదని, ఉచిత మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేసినందుకు అధికారులు సిబ్బంది ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ డిసిపి యస్. మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసిపి మధు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, రాజేష్, పూర్ణచందర్, విష్ణు ప్రసాద్, కార్తీక్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు, కార్యాలయ సిబ్బంది హోంగార్డులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి



**కరీంనగర్** ఈ నెల 15,16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గ్రూప్-2 పరీక్షకు విధులు కేటాయించిన అధికారులకు బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఆలస్యంగా వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని అధికారులను ఆదేశించారు. విధులు కేటాయించబడిన అధికారులు ఒకరోజు ముందుగానే పరీక్ష కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏర్పాట్లు పరిశీలించాలని అన్నారు. ఏమైనా సమస్యలుంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పరీక్ష నిర్వహించే తేదీల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు తగు చర్య తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.
అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ విధులు కేటాయించబడిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అభ్యర్థుల గుర్తింపు కార్డులను సరి చూసి పరీక్షకు అనుమతించాలన్నారు. సెంటర్లలో గదుల వివరాలను తెలియజేసే సూచికలను ఏర్పాటు చేయాలని, అన్ని కేంద్రాల్లో వెలుతురు ఉండేలా చూడాలని ఆదేశించారు. విధులు కేటాయించిన సిబ్బంది తమకు కేటాయించిన పని పూర్తవగానే వెంటనే పరీక్ష కేంద్రం నుండి వెళ్లిపోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మానిటరింగ్ అధికారి పవన్ కుమార్, గ్రూప్ 2 పరీక్ష ప్రాంతీయ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, వరలక్ష్మి పాల్గొన్నారు.

# ఉపాధి పొందిన దివ్యాంగులు మార్గదర్శిగా నిలవాలి



వివిధ రంగాల్లో పలు వృత్తుల్లో రాణిస్తున్న దివ్యాంగులు తోటి దివ్యాంగులకు మార్గదర్శకులుగా నిలవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. యూత్ ఫర్ జాబ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని తారక హోటల్ లో బుధవారం నిర్వహించిన సమావేశానికి కలెక్టర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇప్పిస్తూ ఉపాధి కల్పిస్తున్న యూత్ ఫర్ జాబ్స్ సంస్థ గ్రామాలకు సైతం తమ సేవలను విస్తరించాలని సూచించారు. దివ్యాంగులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి స్థానికంగానే శిక్షణ ఏర్పాటు చేయాలని అన్నారు. అందుకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో పనిచేస్తున్న దివ్యాంగుల ద్వారా ప్రేరణ కల్పించే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, తద్వారా మరింత మంది దివ్యాంగులు వృత్తి నైపుణ్య శిక్షణలకు హాజరవుతారని సూచించారు. దివ్యాంగుల శాఖ సమన్వయంతో యుడిఐడి కార్డులపై అవగాహన కల్పించడం ఇంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. దివ్యాంగుల ఆశ్రమ పాఠశాల చదివిన పూర్వ విద్యార్థుల సమాచారం సేకరించి వారికి ఉపాధి మార్గాలు చూపేందుకు సహకరించాలని సూచించారు. పరిశ్రమల శాఖ, ప్రైవేట్ సంస్థల ప్రతినిధులను సమావేశాలకు ఆహ్వానించి దివ్యాంగులకు ఉపాధి కల్పించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా యూత్ ఫర్ జాబ్స్ సంస్థ ద్వారా ఉపాధి పొందిన పలువురు దివ్యాంగుల అభిప్రాయాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి సబిత, యూత్ ఫర్ జాబ్ ఫౌండర్ మీరా శెన్నయ్, ప్రతినిధులు సమీర్ నాయర్, మధుసూదన్ పాల్గొన్నారు.

## సర్వే నెంబర్ 855 సంబంధించి, శ్రీధర్ నాయుడు చేసిన ఆరోపణలపై స్పందించిన మున్సిపల్ కమిషనర్, గోపవరం ఎమ్మార్వో



**బద్వేలు** బద్వేల్ మున్సిపాలిటీలోని గోపవరం మండలం శివాలయం రోడ్డులో ఉన్న సర్వే నెంబర్ 855 లో ఉన్న ప్రభుత్వ స్థలంలో పిల్లర్స్ వేస్తున్నారని సమాచారం రావడంతో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అక్కడికి వెళ్లి జెసిబి సహాయంతో ఆదివారం నాడు తొలగించడం జరిగింది, ఇది తెలుసుకున్న శ్రీధర్ నాయుడు నా స్థలం ఉన్న పిల్లర్స్ మున్సిపల్ కమిషనర్ నాకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించారని కమిషనర్ పై పరువు నష్ట దావా చేయాలని తెలుపగా, ఈ విషయంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, గోపవరం ఎమ్మార్వో , మీడియా సమావేశం నిర్వహించారు, గోపవరం ఎమ్మార్వో మీడియాతో మాట్లాడుతూ, సర్వే నెంబర్ 855 గురించి పూర్తి వివరాలు మీడియా తెలియజేశారు, ఇదే తరుణంలో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ బద్వేల్ అభివృద్ధి కోసం కృషి చేస్తామే గాని నాకు ఎవరి మీద కక్షలు లేవని, పూర్తి వివరాలు మీడియా తెలిపారు, ఈ మీడియా సమావేశానికి మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, వారి సిబ్బంది, గోపవరం ఎమ్మార్వో వారి సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు సేకరించాలి



**సిద్దిపేట** అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలను అత్యంత జాగ్రత్తగా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఇందిరమ్మ కమిటి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 3వ వార్డు, జిల్లా కేంద్రంలోని 10వ వార్డు లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారికే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ఇది వరకు నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల కొరకు అర్హులైన లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు మొబైల్ యాప్ నమోదు చేసే తీరును పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా వివరాల నమోదు జరగాలని. ఇంటి స్థలం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్ లు పరిశీలించుకుని అవి సరైనవని ధృవీకరించుకున్న తరువాతే యాప్ లో నమోదు చేయాలని అన్నారు. అలాగే ఇదివరకు ప్రభుత్వంచే లబ్దిచేకురిన వారు అనర్హులుగా, తప్పనిసరిగా ఇంటి స్థలం వద్దనే జియో టాగింగ్ చెస్తేనే యాప్ వారి వివరాలను తీసుకుంటుందని సూచించారు. గ్రామాల్లో మరియు మున్సిపాలిటీ లలో ఈ సర్వేలో అర్హులైన ప్రతి ఒక్కరు నమోదు చేసుకునే విధంగా ప్రజలను చైతన్య పరచాలని ప్రజాప్రతినిధులకు తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరు మిస్ కాకుండా అత్యంత పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట అర్బన్ తహసీల్దార్ సలీం. ఎంపిడిఓ సూపర్వైజర్లు, సర్వే సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## డిసెంబర్ 15న గుంటూరులో

# మాలల మహా గర్జన

### - అఖిల భారత మాల సంఘాల జేఏసీ పిలుపు

**పిడుగురాళ్ల :** డిసెంబరు 15వ గుంటూరు మహానగరంలో లక్షలాది మంది మాలలతో మాలల మహా గర్జన కార్యక్రమం జరగనున్నట్లు పిడుగురాళ్ల జేఏసీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తులు మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ఇచ్చిన రాజ్యాంగ వ్యతిరేక ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ క్రిమిలేయర్ తీర్పును రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు జేఏసీ పేర్కొంది. డిసెంబర్ 15వ తేదీన అఖిలభారత మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో "హలో మాల-చలో గుంటూరు" పిలుపును ఇవ్వడం జరిగిందని తెలిపారు. గుంటూరు నగరం నల్లపాడు రోడ్డు హౌసింగ్ కాలనీ టౌన్ షిప్ కి ఎదురుగా ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ఈ మహా గర్జన కార్యక్రమం జరుగునట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ ప్రముఖ న్యాయవాది దారా చెన్నయ్య, జిల్లా మాల మహానాడు వైస్ ప్రెసిడెంట్ కొర్రపాటి ఎర్రయ్య, దర్శి శ్యాంబాబు, పాశం శ్యామ్, దొప్పల పొడి సౌరయ్య, రాజు, రత్నకుమార్, సంగీతరావు, పోతుల వెంకటేశ్వర్లు తదితరులు వారు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల కష్టాన్ని గౌరవించి, క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలి



**జోగులాంబ గద్వాల** బుధవారం ఎర్రవల్లి మండలం బీచుపల్లిలోని టి.జి. రెసిడెన్షియల్ స్కూల్ & కాలేజీ (బాలుర)లో విద్యార్థులతో కలిసి కలెక్టర్ రాత్రి పాఠశాలలోనే బస చేసి, ఉదయం విద్యార్థులతో కలిసి దినచర్య కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాఠశాలలో ఉదయం విద్యార్థులతో పరస్పర సంభాషణ నిర్వహించి, తరగతి గదులు, మెనూ, హాస్టల్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, ఉదయం ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణ, కష్టపడే తత్వం, తమపై పూర్తి నమ్మకం కలిగి ఉండాలని అన్నారు. మంచి ఫలితాలు సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. హార్డ్ వర్క్ మాత్రమే కాదు, స్మార్ట్ వర్క్ కూడా ఈ రోజుల్లో చాలా అవసరమని సూచించారు. చదువుకోవడంతో పాటు దాని అర్థం, ప్రాధాన్యతను తెలుసుకోవాలని, భవిష్యత్తులో ఆ విషయాలు ఎలా ఉపయోగపడతాయో గుర్తించాలని సూచించారు. మీ సీనియర్లు గొప్ప స్థాయిలో ఉన్నారని, వారిలా మీరు కూడా ఎదగాలన్నారు. ప్రభుత్వ కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు.

పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు లాజికల్ ఆలోచనతో చదివి, రివిజన్, మోడల్ పేపర్ల ద్వారా ప్రాక్టీస్ చేయాలన్నారు. ఉదయం, రాత్రి స్టడీ అవర్స్ను పూర్తిగా ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం పాఠశాలలో 10/10 జీపీఏతో కనీసం ఐదుగురు విద్యార్థులు ఉత్తీర్ణులవ్వాలన్నారు. మంచి ఫలితాలు సాధించిన వారికి స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఘనంగా సన్మానిస్తానని అన్నారు. విద్యతో పాటు శారీరక ఆరోగ్యం కూడా ముఖ్యమని, ప్రతి రోజూ విద్యార్థులందరూ వ్యాయామం చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మెనూ ప్రకారం ప్రతిరోజు విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను ఆదేశించారు. తల్లిదండ్రుల కృషిని వృథా చేయకుండా చదువుపై దృష్టి పెట్టాలని, ప్రతి ఒక్కరూ రోల్ మోడల్గా నిలవాలని కలెక్టర్ హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్,ఉపాధ్యాయులు,విద్యార్థులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## మోహన్ బాబుపై మీడియా ఆగ్రహం

**హైదరాబాద్** జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేసిన ఘటన ప్రస్తుతం సంచలనంగా మారింది. ఈ మేరకు ఫిలిం ఛాంబర్ ఎదుట సీనియర్ జర్నలిస్టులు దేవులపల్లి అమర్, అల్లం నారాయణ కలిసి భారీ ఎత్తున జర్నలిస్టులు నల్ల బ్యాడ్జిలు ధరించి అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ..జర్నలిస్టుపై దాడికి పాల్పడిన మోహన్ బాబుపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాకుండా, వెంటనే హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఇక మోహన్ బాబు జర్నలిస్టుపై ఓ ఉన్మాదిలా దాడి చేశారని ఫైర్ అయ్యారు. ఒక రౌడీలా రంజిత్పై హత్యాయత్నానికి పాల్పడ్డారని, ఘటన జరిగి గంటలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు మోహన్ బాబు ఇంకా క్షమాపణలు చెప్పలేదని అన్నారు. వాళ్ల కుటుంబ సమస్య బజారున పడ్డాక, కేసులు నమోదయ్యాకే మీడియా జోక్యం చేసుకుందన్నారు. జర్నలిస్టుపై దాడి చేసిన ఘటనలో మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేయాలని అల్లం నారాయణ డిమాండ్ చేశారు.

## రాజంపేట పోస్ట్ ఆఫీస్‌లో కరెంటు లేక ఇబ్బంది పడ్డ ఖాతాదారులు



**కడప** రాజంపేట పోస్ట్ ఆఫీస్ లో బుధవారం ఉదయం నుండి పవర్ లేకపోవడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రతిరోజు వందలాదిమంది ఖాతాదారులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి పోస్ట్ ఆఫీస్ నందు ఫిక్స్, ఆర్డీలు, ఎస్బి అకౌంట్లో డబ్బులు జమ చేస్తుంటారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఎంతో శ్రమించి వచ్చిన వారు వెనుతిరిగి వెళ్లాల్సి వచ్చింది. పవర్ లేదు జనరేటర్లు మూల పడ్డాయి, ఖాతాదారులు నిరాశగా వెనుతిరిగి వెళ్తున్నారు.

## రూ.2.25 లక్షల గంజాయి పట్టి వేత

**- రెండు కేసుల్లో 8.598 కేజీల గంజాయి స్వాధీనం**

మేడ్చల్ దుండిగల్ ప్రాంతంలోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు గంజాయి అమ్మకాలు జరుపతున్నారనే సమాచారం మేరకు రంగారెడ్డి ఎస్టీఎఫ్ బి టీమ్ సీఐ సుబాష్ టీమ్ రెండు కేసుల్లో రూ. 2.25 లక్షల విలువ చేసే గంజాయిని మంగళవారం రాత్రి పట్టుకున్నారు. పోచంపల్లి ప్రాంతానికి చెందిన దీపక్ కుమార్, మహమ్మద్ షరిష్ ఇస్మాల్ అనే వ్యక్తులు గంజాయి అమ్మకాలు జరుపుతుండగా వారి వద్ద నుంచి 7.460 కేజీల గంజాయిని పట్టుకున్నారు.

మేడ్చల్ చెక్పోస్టు వద్ద బీహర్కు చెందిన ముగ్గురు వ్యక్తులు గంజాయి అమ్మకాలు జరుపతుండగా1.138కేజీల గంజాయిని పట్టుకున్నారు. గంజాయి అమ్మకాలు జరుపుతూ పట్టుబ డిన వారిలో బీహర్కు చెందిన మిలాన్కుమార్, మనీష్ కుమార్, అఖిలేష్ కుమార్లు ఉన్నారు. గంజాయిని పట్టుకున్న టీమ్లో బబిట బి టీమ్ సీఐ సుబాష్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, అఖిల్, కానిస్టేబుళ్లు సుధాకర్, రవి, మోహన్రావు, సుదీప్ రెడ్డి ఉన్నారు.

## అదే నాన్న చేసిన తప్పు:మంచు విష్ణు

**హైదరాబాద్** నటుడు మంచు మోహన్బాబు కుటుంబంలో గత కొన్ని రోజుల నుంచి వివాదం జరుగుతోన్న విషయం తెలిసిందే. నిన్న జరిగిన ఘర్షణ అనంతరం మోహన్బాబు ఆస్పత్రిలో చేరారు. ఈనేపథ్యంలోనే ఆయన తనయుడు, నటుడు విష్ణు తాజాగా ప్రెస్మీట్లో పాల్గొన్నారు. కాంటినెంటల్ ఆస్పత్రిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మమ్మల్ని అమితంగా ప్రేమించడమే మా నాన్న చేసిన తప్పు అని ఆయన అన్నారు. నిన్న జరిగిన దాడిలో ఒక విలేకరికి గాయాలవడం దురదృష్టకరం అన్నారు. అతని కుటుంబంతో మాట్లాడామని, అవసరమైన సాయం చేస్తామని ఆయన తెలిపారు.

## విడదల రజనీ రూ.2 కోట్లు తీసుకున్నట్లు తేల్చిన విజిలెన్స్



**అమరావతి :** విడదల రజనీ మంత్రి పదవిని అడ్డం పట్టుకుని పోలీసు మైనింగ్ అధికారులతో కలిసి వ్యాపారుల్ని బెదిరించి డబ్బులు దండుకున్న పాపాలు పండిపోయాయి. అధికారం పోవడంతో డబ్బులు ఇచ్చిన వారు ప్రభుత్వానికి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఓ వ్యాపారి చేసిన ఫిర్యాదుపై విజిలెన్స్ దర్యాప్తు చేయడంతో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.చిలుకలూరిపేట నియోజకవర్గంలో స్టోర్ క్రషర్ నిర్వహిస్తున్న యాజమాన్యానికి ముందుగా కప్పం కట్టాలని సమాచారం పంపారు. వారు కట్టలేమనడంతో అక్రమ మైనింగ్ చేశారని అధికారులతో రూ. 50 కోట్ల ఫైన్ వేయించారు. దాంతో ఆ వ్యాపారులు కాళ్ల బేరానికి వచ్చారు. పోలీసు ఆఫీసర్ అయిన జాషువా వారిని బెదిరించారు. అందరూ కలిసి రెండు కోట్ల ఇరవై లక్షలు వసూలు చేసుకున్నారు. ఇందులో రెండు కోట్లు విడదల రజని, పది లక్షలు ఆమె పీఏ, మరో పది లక్షలు పోలీసు అధికారి జాషువా తీసుకున్నారు. విజిలెన్స్ దీన్ని నిర్ధారించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.ప్రభుత్వం ఇప్పుడు విజిలెన్స్ నివేదికపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కేసులు పెట్టి క్రిమినల్ చర్యలు తీసుకుంటే.. జైలుకెళ్లాల్సి ఉంటుంది. ఇంకా ఆమెపై చాలా ఆరోపణలు ఉన్నాయి. కొన్ని చోట్ల డబ్బులు తిరిగి ఇచ్చారు. కానీ ఇంకా పదికి పైగా ఫిర్యాదులపై విచారణ జరగాల్సి ఉంది.

## ధాన్యాన్నివెంటనే కొనుగోలు చేయాలి

**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం నాడు పాత సూగూర్ గ్రామ ధాన్య కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. తరువాత అక్కడి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదు అని అన్నారు.

ధాన్యం తీసుకొచ్చి వారం అయిన కొనుగోలు చేయలేదని చూసి,చూసి దళారులకు అమ్మాల్సివస్తుందని రైతులు అన్నారు.బోనస్, రుణ మాఫీ,రైతు భరోసా కు దిక్కులేదనీ మా తరుపున ప్రభుత్వంతో పోరాడాలని ప్రాధేయపడ్డారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రైతులనుంచి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. తరువాత అయనను రైతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరుశురాం,మధు,దశరథ్,రాముడు,పులి,తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతను నట్టేటా ముంచిన కూటమి ప్రభుత్వం

**- ఈ నెల 13న కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం**
**- పోస్టర్లు విడుదల చేసిన ఎమ్మిగనూరు వైకాపా ఇంచార్జ్ బుట్టా రేణుక**



**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సిపి ఇంచార్జ్ బుట్టా రేణుక అన్నదాతను నట్టేటా ముంచిన కూటమి" ప్రభుత్వంపై రైతులతో కలసి రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్ సీపీ 13.12.2024 తేదీన కలెక్టర్ల కార్యాలయాల ముందు తలపెట్టిన నిరసన కార్యక్రమం పోస్టర్లను విడుదల చేశారు.బుట్టా రేణుక మాట్లాడుతూ అన్నదాతా సుఖీభవ అంటూ ఏడాదికి రూ.20వేలు ఇస్తామంటూ రైతులతో ఓట్లేయించుకుని వారిని దగాచేసి పచ్చి మోసం చేసిందని అన్నారు. ఖరీఫ్ ముగిసింది, రబీ వచ్చింది అయినా అన్నదాత సుఖీభవ పెట్టుబడి సహాయం అందక రైతులు గగ్గోలు పెడుతున్న బడ్జెట్లో రూ.10,700 కోట్లు పెట్టాల్సి ఉండగా దాని ప్రస్తావనే లేదని అన్నారు.జగనన్న హయాంలో ఏటా క్రమం తప్పకుండా డా" వైయస్సార్ రైతు భరోసా కింద మేనిఫెస్టోలో ఏడాది రూ.12,500 పెట్టింది కాని మరో వేయి పెంచి ఏడాదికి రూ.13,500 చెప్పిన దానికంటే మిన్నగా ఐదేళ్లలో 53.52లక్షల మందికి రూ.34,288 కోట్ల పెట్టుబడి సహాయం ఇచ్చి గొప్పగా జగనన్న అమలు చేశారని అన్నారు.జగన్ హయాంలో 75 కేజీల బస్తా కనీస మద్దతు ధర రూ.1725లు కాని బాబు పాలనలో రూ.1300ల లోపే రూ.400ల మేర నష్టపోతున్న రైతులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో దళారీల సిండికేట్గా మారి రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు.

## ఎం.ఎస్.ఎం.ఈ. సర్వే ను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి :** తిరుపతి నగరంలో జరుగుతున్న చిన్న, మధ్యతరగతి పరిశ్రమల ఆన్లైన్ నమోదు ప్రక్రియను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. బుధవారం మధ్యాహ్నం బాలాజి కాలని, టౌన్ క్లబ్ తదితర ప్రాంతాల్లో సచివాలయం కార్యదర్శులు నిర్వహిస్తున్న ఈ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ఉద్యమ్" అనే పోర్టల్ ద్వారా చిన్న, మధ్య తరగతి పరిశ్రమల నిర్వాహకులు తమ వివరాలు నమోదు చేసుకోవాలని అన్నారు. ఉద్యమ్ పోర్టల్ నందు మీ వివరాలను నమోదు చేసుకోవడం వలన వివిధ చిన్న, మధ్య తరగతి ప్రభుత్వ పథకాలు, రాయితీలు సులభంగా పొందవచ్చు అన్నారు. మీ యొక్క పరిశ్రమల నిర్వహణ సులభతరం అవుతుందని అన్నారు. తక్కువ వడ్డీ రేట్లకు రుణాలు సులభంగా పొందేందుకు వీలుంటుందని, ప్రభుత్వ టెండర్లకు అర్హత పొందవచ్చునని అన్నారు. అలాగే తక్కువ విద్యుత్ బిల్లులు, పన్నులు నమోదు అవుతాయని అన్నారు. ఈ ఉద్యమ్ నమోదు కొరకు మీ ఆధార్ కార్డు, యజమానులు, భాగస్వాములు, డైరెక్టర్లు, పని చేస్తున్నవారు, పాన్ కార్డ్, మీ పరిశ్రమ పేరు, మీ బ్యాంక్ ఖాతా నెంబరు తదితర వివరాలను అందించాల్సి ఉంటుందని అన్నారు. ఈ సర్వే నిర్వహిస్తున్న తమ సచివాలయం కార్యదర్శులకు చిన్న, మధ్య తరగతి పరిశ్రమల యజమానులు సహకరించాలని అన్నారు. ఉద్యమ్ పోర్టల్ నమోదు ప్రక్రియ వలన కలిగే లాభాలను వారికి చెప్పి, ఆన్లైన్లో వారి వివరాలు నమోదు చేయాలని కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. కమిషనర్ వెంట డి.ఈ. మధు బాబు, సచివాలయం కార్యదర్శులు సురేష్, లోకేష్, తదితరులు ఉన్నారు.

## నెల్లూరు, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో భారీ వర్షాలు

**విశాఖపట్నం** నైరుతి ఆగ్నేయ బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. రానున్న 24 గంటలలో పశ్చిమ వాయువ్య దిశగా శ్రీలంక, తమిళనాడు తీరాల వైపు పయనించే అవకాశం ఉందని విశాఖ వాతావరణ శాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు.ఆ ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

దక్షిణ కోస్తా , రాయలసీమ ప్రాంతం లో వర్షాలు పడే అవకాశం ఉందని,దీని ప్రభావంతో నేడు ,రేపు నెల్లూరు, తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు.

## వైకాపా నూతన కార్యాలయ పూజా కార్యక్రమం

**విశాఖపట్నం**విశాఖ మద్దిలపాలెంలో సమీపంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో విశాఖ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ,శాసనమండలి సభ్యురాలు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి,వైసీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయి రెడ్డి,ఎమ్మెల్సీ బొత్స ఈ కార్యక్రమాన్ని 15న ప్రారంభిస్తారని అమర్ తెలిపారు.ముందుగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

## జీవీఎంసీ భేటీలో వాడివేడీ చర్చలు

**విశాఖపట్నం** గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ జీవీఎంసీ సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశం మేయర్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చర్చించేందుకు 46 అంశాలతో ప్రధాన ఎజెండా, 21 అంశాలతో అనుబంధ ఎజెండా తయారుచేసి సభ్యులకు అందజేశారు.


వీటిలో కొన్ని అంశాలు జీవిఎంసీకి నష్టం కలిగించేలా ఉన్నాయని భావిస్తున్న కూటమి కార్పొరేటర్లు నిలదీసేందుకు సిద్ధమయారు.ఈ తరుణంలో సమావేశంలో వీటిపై క్షుణంగా చర్చించి తగిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## తప్పిన పెను ప్రమాదం

**ఇబ్రహీంపట్నం** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం దొనబండ క్వారిలో దుర్ఘటన జరిగింది. బుధవారం ఉదయం కార్మికులు క్వారిలో దిగిన తర్వాత ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బండ రాళ్లు ఒకేసారి జారి అక్కడున్న మిషనరీపై పడ్డాయి. కార్మికులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. మిషన్ ఆపరేటర్ కి తీవ్ర గాయాలు కావడంతో విజయవాడ ఆసుపత్రి తరలించారు.

## సామజిక స్పృహ గల వ్యక్తి సంజీవ రాయుడు

**- డోన్ యం ఈ ఓ ప్రభాకర్**



**డోన్** సామజిక స్పృహ గల వ్యక్తి డాక్టర్ అనుగోలు సంజీవ రాయుడు అనీ డోన్ యం ఈ ఓ ప్రభాకర్ అన్నారు, స్థానిక డోన్ యం ఈ ఓ కార్యాలయం లో విజయవాడ వరద భాదితులకు సహాయార్థం కోసం డోన్ మండలం గోశానిపల్లి గ్రామం లో ప్రాథమిక ఉన్నత పాఠశాల తెలుగు పండితుడు సంజీవ రాయుడు 2500/-రూపాయల చెక్కు ను యం ఈ ఓ ప్రభాకర్ కు అందజేశారు, ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ సంజీవ రాయుడు ను అభినందిచారు, సామాజిక స్పృహకలిగి ఉండి ,మరియు విద్యార్థులకూడ సామాజిక స్పృహ, సేవభాద్యతలు గురించి తెలియజేస్తూ ఉండడం, మరియు కవిగా,రచయితగా, సాహిత వేత్తగా డాక్టర్ సంజీవ రాయుడును అభిందించారు,సంజీవ రాయుడు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ధర్మం అనీ,పరులకోసం పాటుపడని నరునీ బ్రతుకు వ్యర్థం అనీ,"సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికీ తోర్పాడువోయ్"అన్న గురజాడ సాక్షిగా నేను అడుగులేస్తున్నను అనీ డాక్టర్ సంజీవ రాయుడు అన్నారు, ఈ కార్యక్రమం లో తోటి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టమాటాకు మద్దతు ధర కల్పించాలి ...

**- ఏఐకేఎంఎస్ జిల్లా సత్యన్న డిమాండ్.**

**ఎమ్మిగనూరు. డిసెంబర్ 11** పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి సత్యన్న టమాటాకు గిట్టుబాటు ధర కల్పించాలని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రాత్రి, పగలు కష్టపడి పంటలు పండించి వాటికి గిట్టుబాటు నష్టపోతున్నారని, వారి నష్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక దళారుల చేతుల్లో మోసపోతున్నారని, దళారుల నుండి రైతులను రక్షించి వారికి గిట్టుబాటు ధర కల్పించాలని తెలిపారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## అదానీ అక్రమాలపై ప్రభుత్వాలు విచారణ చేపట్టాలి...

**తుగ్గలి** విద్యుత్ కొనుగోలులో పారిశ్రామికవేత్త ఆదాని అక్రమాలపై ప్రభుత్వాలు విచారణ చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం రోజున నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ ఒప్పందంలో నాటి సీఎం జగన్ కు 1750 కోట్లు ముడుపులు ఇచ్చినట్లు అమెరికాలో కేసు నమోదు చేయడంతో,ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ గత సీఎం పేరు ఉండడం ఈ ముడుపులపై దేశవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీలు నిరసన చేపడుతూ మరోవైపు పార్లమెంటులో జాయింట్ పార్లమెంట్ కమిటీ ద్వారా విచారణ చేపట్టి అదానిని అరెస్ట్ చేయాలని దేశమంతా ముక్త కంఠంతో ఆందోళన చేపడుతున్న నరేంద్ర మోడీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని,మరోవైపు ఈ రాష్ట్రంలో జగన్ చంద్రబాబు ఇద్దరు ఒకరినొకరు విమర్శించుకుంటూ అదానీపై వచ్చిన ఆరోపణల గురించి చంద్రబాబు నోరు మెదపడం లేదని దీనికి సంబంధించి వెంటనే విచారణ చేసి ఆదాని కుంభకోణాలను బహిర్గతం చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.ఈ రాష్ట్రంలో చేసుకున్న ఒప్పందాలను పూర్తిగా రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

ఈ రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అధికారులకు వచ్చే ముందు ఐదేళ్లలో ఒక్క రూపాయి కూడా కరెంటు చార్జీలు పెంచనని అవసరమనుకుంటే ఇంకా తగ్గిస్తానని ఎన్నికల సందర్భంగా పదేపదే చంద్రబాబు మాట్లాడని,మరి రాష్ట్రంలో మరోసారి ఉమ్మడి రాష్ట్రంలో కూడా పెంచనంత పెద్ద ఎత్తున కరెంటు చార్జీలు పెంచబోతున్నాడని వాటీని వెంటనే ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకీ సామాన్యుడు కొనలేనంత పైకి ఎగబాకుతున్నాయని వాటిని వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం సిపిఐ నాయకులు సీనియర్ అసిస్టెంట్ రాముడు కు వినతి పత్రాన్ని అందజేసి తమ డిమాండ్లను పరిష్కరించాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నబి రసూల్,సిపిఐ మండల కార్యదర్శి ఎస్. సుల్తాన్,శాఖా కార్యదర్శులు వీరయ్య, సూరారెడ్డి,బాబా ఫక్రుద్దీన్,నాగేష్, సీనియర్ నాయకులు నరసింహులు, జయరాముడు,మాబు పీర తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబరు 13న శ్రీ తిరుమంగై ఆళ్వార్ సాత్తుమొర


**తిరుపతి** తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో డిసెంబరు 13వ తేదీ శ్రీ తిరుమంగై ఆళ్వార్ సాత్తుమొర జరుగనుంది.ఈ ఆలయంలో డిసెంబరు 4 నుండి శ్రీ తిరుమంగై ఆళ్వార్ ఉత్సవం జరుగుతోంది.

సాత్తుమొర సందర్భంగా డిసెంబరు 13న సాయంత్రం 5.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారు, శ్రీ తిరుమంగై ఆళ్వార్ ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమిస్తారు.ఆళ్వారుల పరంపరలో ఆఖరి వాడైన శ్రీ తిరుమంగై ఆళ్వార్‌ను శ్రీవారి ధనుస్సు అయిన సారంగి అంశ అంటారు. తిరుమంగై ఆళ్వార్ ఒక్కరే భువిలో ఉన్న నూట ఆరు దివ్యదేశాలను సందర్శించారని వారి శిష్యుల మాట. స్వామివారిని కీర్తిస్తూ వెయ్యికి పైగా పాశురాలను గానం చేసాడు.

# తెలుగు సాహిత్యమునకు విశేష సేవ చేసిన ఆంగ్లేయుడు సిపి బ్రౌన్

## – నేడు ఆయన వర్ధంతి.

తొలి తెలుగు శబ్దకోశమును ఈయనే పరిష్కరించి ప్రచురించాడు. బ్రౌన్ డిక్షనరీని ఇప్పటికీ తెలుగులో ప్రామాణికంగా ఉపయోగిస్తారు. తెలుగు జాతికి సేవ చేసిన నలుగురు ఆంగ్లేయులలో ఒకరిగా బ్రౌన్ ను పరిగణిస్తారు. ఉద్యోగ రీత్యా భారత దేశానికి వచ్చిన ఈ విదేశీయుడు తెలుగు వాక్యాన్ని ఆంగ్లం కబళిస్తున్న ఆ రోజుల్లోనే తెలుగు నేర్చుకున్నారు. కనుమరుగయ్యే స్థితిలో ఉన్న తెలుగుని పునః ప్రతిష్ఠ చేశాను అని ఆయనే చెప్పుకున్నాడు కూడా. మద్రాసులో ఉద్యోగం చేసే సమయంలో తెలుగు మాట్లాడటం తప్పని సరి అయ్యింది. నాడు తెలుగు నేర్చుకోవటానికి సరైన విధానాలు, పద్ధతులు లేనందున పండితుల వద్ద స్వయంగా తెలుగులో శిక్షణ పొందాడు. అంతేకాదు, తెలుగులో పాండిత్యాన్ని సంపాదించి, తెలుగు నిఘంటువుతో సహా అనేక రచనలు చేశాడు. ఆంధ్ర భాషోద్ధారకుడు అని గౌరవించబడిన మహానుభావుడు. బ్రౌన్ తెలుగు భాషాభిమానే కాకుండా మానవతావాది కూడా. తన సొంత ఆదాయంతో కడప, మచిలీపట్నం ప్రాంతాలలో పాఠశాలలను నిర్మించాడు. పండితులకు, విద్యాంసులకు జీత భత్యాలు కూడా తానే స్వయంగా చెల్లించే వాడు. ఆ కారణంగా అప్పుల పాలు కూడా అయ్యాడు. తర్వాత ఉద్యోగం కూడా పోగొట్టుకున్నాడు. వేమన పద్యాలను సేకరించి, ప్రచురించి, ఆంగ్లంలో అనువదించి ఖండాంతర వ్యాప్తి చేశాడు. నలచరిత్ర, ఆంధ్రమహాభారతం, శ్రీమద్ భాగవతం లను ప్రచురించాడు. అవే కాకుండా పలు గ్రంథాలను తెలుగు మరియు ఆంగ్ల భాష లో ప్రచురణ భాగ్యం కల్పించాడు. వేమన, సుమతి శతకాలతో పాటుగా పల్నాటి యుద్ధం లాంటి చారిత్రిక కావ్యాలను నన్నయ్య, తిక్కన, గౌరన, శ్రీనాథుడు, పోతన, దిగ్గన, రామరాజ భూషణుల కృతుల పరిష్కరణ – ప్రచురణల ముద్రింపచేసాడు. లండన్ విశ్వవిద్యాలయంలో తెలుగు కోర్సును కూడా ప్రారంభించాడు. కడపలో భవనం నిర్మించుకుని సాహితీ వ్యాసంగాన్ని ఏర్పాటు చేశాడు. విరివిగా దానధర్మాలు చేసేవాడు. తెలుగు నేర్చుకునే ఆంగ్లేయుల కొరకు వ్యాకరణ గ్రంథాలు రచించారు. “ఆంధ్ర గీర్వాణ ఛందము” అనే పుస్తకం తామే స్వయంగా రచించారు. నాటి తెలుగు కవులు, సాహిత్య విమర్శకులు అందరి అభినందనలను, ప్రశంసలను అందుకున్నాడు. తెలుగు భాషకు ఇంత సేవ చేశాడు కనుకనే బ్రౌన్ విదేశీయుడు అయినా, ఆంధ్రుల అభిమానాన్ని చూరగొన్నాడు. ఇప్పటికీ కొన్ని పాఠశాలల్లో బ్రౌన్ జన్మదినాన్ని పురస్కరించుకుని పోటీలు నిర్వహిస్తున్నారు. తెలుగు భాష గొప్పతనం తెలియాలి అంటే తెలుగు రచనలు చదవాలి, తెలుగు సంస్కృతి గురించి తెలియాలి. ఎందరో మహానుభావులు ఎంతో శోధించి, సాధించి మనకోసం ఎన్నో గ్రంథాలు, పురాణాలు, పుస్తకాలు, కావ్యాలు రచించారు మన తెలుగును వారి కోసం. అలాంటి మన తెలుగు నీ మనమే కాదనుకుని పరిస్థితి వచ్చింది. మన తెలుగుని మనమే కాపాడుకుందాం. రండి మనం అందరం ముందడుగు వేద్దాం...జై తెలుగు తల్లి! జీవిత విశేషాలు ..సి.పి.బ్రౌన్ 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించాడు. ఈయన తండ్రి డేవిడ్ బ్రౌన్ పేరొందిన క్రైస్తవ విద్యాంసుడు. తండ్రి మరణించిన తరువాత బ్రౌను కుటుంబం ఇంగ్లండు వెళ్ళిపోయింది. బ్రౌను అక్కడే హిందూస్థానీ భాష నేర్చుకున్నాడు. తరువాత 1817 ఆగష్టు 4 న మద్రాసు లో ఈస్ట్ ఇండియా కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా మద్రాసులో కోదండరామ పంతులు వద్ద తెలుగులో ప్రాథమిక జ్ఞానాన్ని సంపాదించాడు. 1820 ఆగష్టులో కడపలో డిప్యూటీ కలెక్టరుగా చేరాడు. ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాల్లో పనిచేసినపుడు తెలుగులో మాట్లాడడం తప్పనిసరి అయ్యింది. అయితే తెలుగు నేర్చుకోడానికి సులభమైన, శాస్త్రీయమైన విధానం లేకపోవడం వలన, పండితులు తమ తమ స్వంత పద్ధతులలో బోధిస్తూ ఉండేవారు. తెలుగేతరులకు ఈ విధంగా తెలుగు నేర్చుకోవడం ఇబ్బందిగా ఉండేది. భాష నేర్చుకోవడం లోని ఈ ఇబ్బంది, బ్రౌనును తెలుగు భాషా పరిశోధనకై పురికొల్పింది. ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికితీసి, ప్రజలందరికీ అర్థమయ్యేలా పరిష్కరించి, ప్రచురించడం, భాషకు ఓ వ్యాకరణం, ఓ నిఘంటువు, ఏర్పడడానికి దారితీసింది. మచిలీపట్నం, గుంటూరు, చిత్తూరు, తిరునెల్వేలి మొదలైనచోట్ల పనిచేసి, 1826 లో మళ్ళీ కడపకు తిరిగి వచ్చి అక్కడే స్థిర నివాసమేర్పరచుకొన్నాడు. అక్కడ ఒక బంగళా కొని, సొంత డబ్బుతో పండితులను నియమించి, అందులో తన సాహితీ వ్యాసంగాన్ని కొనసాగించాడు. అయోధ్యాపురం కృష్ణారెడ్డి అనే ఆయన ఈ వ్యవహారాలను పర్యవేక్షిస్తూ ఉండేవాడు కడపలోను, మచిలీపట్నంలోను కూడా పాఠశాలలు పెట్టి ఉచితంగా చదువు చెప్పించాడు. విద్యార్థులకు ఉచితంగా భోజనవసతి కూడా కల్పించాడు. దానధర్మాలు విరివిగా చేసేవాడు. వికలాంగులకు సాయం చేసేవాడు. నెలనెలా పండితులకిచ్చే జీతాలు, దానధర్మాలు, పుస్తక ప్రచురణ ఖర్చుల కారణంగా బ్రౌను ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డాడు. అప్పులు కూడా చేసాడు. 1834లో ఉద్యోగం నుండి తొలగించడంతో ఇంగ్లండు వెళ్ళిపోయి, తిరిగి 1837లో కంపెనీలో పర్షియను అనువాదకుడిగా ఇండియా వచ్చాడు. బ్రౌను మానవతావాది. 1832–33లో వచ్చిన



గుంటూరు కరువు లేదా డొక్కల కరువు లేదా నందన కరువు సమయంలో ప్రజలకు బ్రౌను చేసిన సేవలు ప్రశంసలందుకున్నాయి. ఆ సమయంలో కరువును కరువుగా కాక కొరతగా రాయాలని అధికారులు చెప్పినా, అలానే పేర్కొనడంతో వారి అసంతృప్తిని ఎదుర్కొన్నాడు.

పదవీ విరమణ తరువాత 1854లో లండన్‌లో స్థిరపడి, 1865లో లండన్ యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసరుగా నియమితుడైనాడు. బ్రౌన్ 1884 డిసెంబర్ 12 న తన స్వగృహము 22 కిల్డారే గార్డెన్స్, వెస్ట్‌బార్న్ గ్రోవ్, లండన్ లో అవివాహితునిగానే మరణించాడు. ఈయనను కెన్సెల్ గ్రీన్ స్మశానంలో సమాధి చేశారు. స్మృతి చిహ్నం... బ్రౌన్ స్మృతి చిహ్నంగా, కడపలో ఆయన నివసించిన బంగళా స్థలంలో ప్రభుత్వము, ప్రజలు సంయుక్తంగా గ్రంథాలయాన్ని నిర్మించారు. వివిధ సంస్థలు, వ్యక్తులు గ్రంథాలను విరాళంగా ఇచ్చారు. ప్రస్తుతం ఇది భాషా,సాహిత్య పరిశోధనా కేంద్రంగా ద్రవిడ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా పని చేస్తోంది.

## మంచు మనోజ్ విషయంలో

# మొదటి నుంచి వివక్షే...

**హైదరాబాద్ :** మంచు మనోజ్ ను ఉద్దేశించి మోహన్ బాబు రిలీజ్ చేసిన ఆడియోను పరిశీలిస్తే.. అసలు తప్పు మోహన్ బాబు వైపే కనిపిస్తోందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మంచు మనోజ్ ను గారాబంగా పెంచానని.. చదువు కోసం చాలా ఖర్చు పెట్టానని చెప్పుకొచ్చారు. ఆస్తులు ఇచ్చేది లేదని కూడా చెప్పేశారు. అయితే మనోజ్ కెరీర్ పరిశీలిస్తే.. మొదటి నుంచి విష్ణుకే మోహన్ బాబు ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. భారీ బడ్జెట్ సినిమాలు తీశారు. కానీ మనోజ్ ను నిలబెట్టేందుకు సో సో ప్రయత్నాలు చేశారని అనుకోవచ్చు. మంచు విష్ణును హీరోగా ఆరంగేట్రం చేయించేందుకు మోహన్ బాబు డబ్బులు ధారళంగా ఖర్చు పెట్టారు. విష్ణు పేరుతో తీసిన మొదటి సినిమాకు బడ్జెట్ 30 కోట్ల వరకూ పెట్టారని చెబుతారు. తర్వాత విష్ణు హీరోగా ఎన్నో సినిమాలు తీశారు కానీ ఒక్క హిట్ కూడా లేదు. కానీ మనోజ్ విషయంలో మోహన్ బాబు అంత శ్రద్ధ చూపించలేదు. ఓ రీమేక్ సినిమాతో ఆయన కెరీర్ ప్రారంభించారు. మధ్యలో తండ్రి పట్టించుకోక పోవడంతో సొంతంగా మిత్రులతో కొన్ని ప్రయోగాత్మక సినిమాలు తీశారు. నేను మీకు తెలుసా.. తో పాటు క్రిష్ తీసిన వేదం సినిమాలోనూ మంచి పాత్ర పోషించారు. అయితే గాడిన పడాల్సిన ఆయన కెరీర్ కుటుంబం నిర్లక్ష్యం కారణంగా వెనుకబడిపోయింది. ఈ కోపం ఆయనలో ఉందని చెబుతున్నారు. మనోజ్ ఇటీవల వ్యక్తం చేసిన అభిప్రాయం ప్రకారం చూసినా .. విష్ణుపైనే కుటుంబ వనరులన్నీ ఖర్చు పెడుతున్నారు కానీ తనకు కనీస సహకారం ఇవ్వలేదన్న అసంతృప్తి ఆయనలో కనిపించింది. అందులో నిజం ఉండి ఉండవచ్చు. ఆస్తులు కూడా మోహన్ బాబు సమానంగా పంచి ఇవ్వలేదని ఆయన మాటల్ని బట్టి అర్థమవుతుంది. ఆస్తి తన స్వార్జితం అని తన ఇష్టం వచ్చినట్లుగా పంచుతానని చెప్పేశారు. దాంతో మనోజ్ తనపై వివక్ష చూపిస్తున్నారన్న అభిప్రాయానికి బలం వచ్చినట్లయింది. సంతానంలో ఆస్తుల విషయంలో వివక్ష చూపిస్తే.. ఇలాంటి పరిస్థితులే వచ్చాయి. మోహన్ బాబు ఆ విషయాన్ని గుర్తించలేకపోయారు. మనోజ్ మొదటి నుంచి భూమా మౌనికతో ప్రేమలో ఉన్నారు. కానీ మోహన్ బాబు మనోజ్ పెళ్లి విషయంలో బలవంతంగా వేరే అమ్మాయితో ముడి పెట్టేశారని చెబుతారు. తర్వాత వారి మధ్య సరిపడలేదు. డైవోర్స్ అయిన తర్వాత భూమా మౌనికను పెళ్లి చేసుకునేందుకు మోహన్ బాబు అంగీకరించలేదు. మంచు లక్ష్మి పెద్దరికం తీసుకుని పెళ్లి చేయించారు. ఇలా వ్యక్తిగత జీవితంలోనూ సపోర్టు చేయలేదన్న అసంతృప్తి మనోజ్ లో ఉందని.. దీని కనిపెట్టి .. దానికి తగ్గట్లుగా వ్యవహరించడంలో మోహన్ బాబు విఫలమయ్యారని అందుకే కుటుంబం రోడ్డున పడిందన్న వాదన వినిపిస్తోంది.

# మోహన్ బాబుకు బీపీ ఎక్కువ వుంది

**హైదరాబాద్** కాంటినెంటల్ ఆసుపత్రి వైద్యులు మోహన్ బాబు ఆరోగ్యంపై హెల్త్ బులిటేన్ విడుదల చేసారు. చైర్మన్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి,మోహన్ బాబు కు చికిత్స అందిస్తున్న డాక్టర్ జగదీష్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ రఘువిర్ కార్డియాలజిస్ట్ సిఎన్.మూర్తి మీడియాతో మాట్లాడారు. డాక్టర్ గురు ఎన్ రెడ్డి మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం మోహన్ బాబు హస్పటల్ రావడం జరిగింది. బిపి ఎక్కువగా ఉంది. నోప్పులు అధికంగా ఉన్నాయని హస్పటల్ లో చేరారు. మెడనోప్పి, కాళ్లు విపరీతంగా నోప్పులు ఉన్నాయన్నారు. కోన్ని గాయాలు ఉన్నాయి. కంటి కింద వాపుగా ఉంది. ఈ రోజు సిటీ స్కాన్ చేయడం జరుగుతుంది.

# వైభవంగా ఏడు గంగమ్మల జాతర



**శ్రీకాళహస్తి డిసెంబర్ 11** ఏడు గంగమ్మల జాతర బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. జాతర సందర్భంగా మొక్కులు తీర్చు కొనుటకు పట్టణంలోని భక్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి తండోప తండాలుగా కదలి వచ్చారు. నెల్లూరు జిల్లా వెంకటగిరి,నాయుడుపేట, సూళ్లూరుపేట తడ నుంచి వేలాదిమంది కదిలి వచ్చారు. జాతర సందర్భంగా కమిటీ నిర్వాహకులు పోటీలు పడి అలంకారాలు జరిపారు దీంతో భక్తులు అమ్మవారి శోభను తిలకించేందుకు వెయ్యి కళ్లు అయినా చాలదన్నట్లు ఆకట్టుకుంది సర్పరాలు మండపాలు అమ్మవార్ల అలంకారాలు ఒకరిని మించి మరొకరు చేపట్టారు జాతర సందర్భంగా గతంలో కన్నా అధిక సంఖ్యలో జంతుబలి చోటు చేసుకుంది ముందస్తు ప్రణాళికతో డి వై ఎస్ పి నరసింహమూర్తి సీఐ గోపి ఎస్సైలు ట్రాఫిక్ పోలీసులు పకడ్బల్లి చర్యలు చేపట్టారు పెండ్లి మండపం పొన్నాలమ్మ, శ్రీ శివశక్తి ప్రభ,అలంకరణ సింహ వాహనంపై ఆది పరాశక్తి అలంకారం, భేరి వారి మండపం వద్ద గంగమ్మను ముత్యాలమ్మ అంటారు. శ్రీ వీర లక్ష్మీదేవి అలంకారం, పద్మ ప్రభ, మయూర వాహనం, పూసల వీధి గంగమ్మ, శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అలంకారం నవ దుర్గాదేవి, సప్తశక్తి, అష్ట శక్తి లక్ష్మి దేవతల ప్రభా 40 శక్తుల సంయుక్త ఏక వేదికపై ప్రభలు, సన్నిధి వీధి గౌరీ దేవి అలంకారం, శివశక్తి పుష్ప ప్రభ వాహనం, బాపన వీధి గంగమ్మ కామాక్షి దీప ప్రభ గాయత్రీ దేవి అలంకారం, గాంధీ వీధి గంగమ్మ మయూర మండపం చండీ దేవి మూర్తి, కొత్తపేట గంగమ్మ భువనేశ్వరి దేవి సూర్యప్రభ సప్త అశ్వ వాహనాలుగా తీర్చిదిద్దారుద

# ముత్యాలమ్మ విగ్రహ పునః ప్రతిష్ఠలో పాల్గోన్న మంత్రి

**సికింద్రాబాద్** సికింద్రాబాద్ కుమ్మరిగూడ లో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గోన్నారు. అమ్మవారికి పార్టీ వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గోన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో సికింద్రాబాద్ ఆలయంలో జరిగిన సంఘటన దురదృష్టకరం. వెంటనే ప్రభుత్వం స్పందించి స్థానిక శాసన సభ్యుడి విజ్ఞప్తి మేరకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విగ్రహ పునఃప్రతిష్ఠ చేయడం జరిగింది. అమ్మవారి ఆశీస్సులు అందజేసే విధంగా వేద పండితులతో పునఃప్రతిష్ఠ చేసుకొని దేవాదాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించుకుంటున్నం . ఎక్కడైనా దేవాలయాలు ప్రార్థన మందిరాల పట్ల రాజకీయం మంచిది కాదు. ఆ ముత్యాలమ్మ వారికి రెండు చేతులు జోడించి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ప్రార్థించా. దేవాలయాలను కాపాడుకోవాలి విద్రోహం జరిగినపుడు అందరం కలిసి ఎదుర్కోవాలి కానీ రాజకీయాలు తగదు. ప్రజల విశ్వాసం కాపాడేలా మా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు.

## 8వరోజు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## “మీకోసం మీ వేనిగండ్ల”ఉదయపు పర్యటన



**గుడివాడ** గుడివాడ మనది అన్న ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలని అప్పుడే స్వచ్ఛ గుడివాడ రూపకల్పన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణంలో పారిశుధ్య మెరుగుకు... ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిర్వహిస్తున్న “మీకోసం మీ వెనిగండ్ల” ఉదయపు పర్యటనలు 8వ రోజుకు చేరుకున్నాయి. బుధవారం ఉదయం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనంపై పర్యటించిన ఎమ్మెల్యే రాము.. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలుచోట్ల త్రాగునీటి పైపుల లీకేజీలను గుర్తించిన ఎమ్మెల్యే రాము... వాటికి మరమ్మతులు నిర్వహించాలంటూ మున్సిపల్ అధికారులకు సూచించారు. పలు ప్రాంతాల్లో విధులు నిర్వహణలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులతో ఎమ్మెల్యే రాము మాట్లాడారు... క్షేత్రస్థాయిలో శానిటేషన్ మెరుగుకు తీసుకోవాల్సిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ గుడివాడ పట్టణ అభివృద్ధి, పారిశుధ్య మెరుగు కోసం ఉదయపు పర్యటనలు నిర్వహిస్తున్నానని పేర్కొన్నారు. కొందరి నిర్లక్ష్యం వల్ల ఎంత కష్టపడిన ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. ఇక ఉపేక్షించేది లేదని పారిశుధ్య సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై జరిమానాలు విధిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము హెచ్చరించారు. ఎమ్మెల్యే రాము పర్యటనలో టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వాముల అందోళన

**మహబూబాబాద్** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అయ్యప్పస్వాములు ఆందోళనకు దిగారు. అయ్యప్పస్వామి దీక్షలో వున్న జర్నలిస్టు రంజీత్ పై దాడి చేసిన మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేయాలంటూ డిమాండ్ చేసారు.

# కుటుంబం ఆత్మహత్యాయత్నం

## – ముగ్గురు మృతి..ఒకరి పరిస్థితి విషమం



**మంచిర్యాల** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కాసిపేట గ్రామంలో ఒక కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. తండ్రి సముద్రాల మొండయ్య ( 60) భార్య శ్రీదేవి (50), కూతురు చిట్టి (30) వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ముగ్గురు మృతి చెందారు. కుమారుడు శివప్రసాద్( 26 ) ఆరోగ్య పరిస్థితి విషమంగా వుంది.

## బీజేపీ నేతను దారుణంగా

# హతమార్చిన మావోయిస్టులు

**బీజాపూర్** పోలీస్ ఇన్ఫార్మర్ నెపంతో బిజెపి నాయకుడిని మావోయిస్టులు దారుణంగా హత్య చేసారు. బిజెపి నాయకుడు కుడియం మాడేను గొంతు కోసి హత్య చేసారు. బీజాపూర్ జిల్లా పర్సేఘడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమనపల్లి గ్రామంలో ఘటన జరిగింది. కుడియం మాడే గత కొంతకాలంగా పోలీస్ ఇన్ ఫార్మర్ గా వ్యవహరిస్తున్నాడని నేషనల్ పార్క్ ఏరియా కమిటీ పేరుతో మావోయిస్టులు లేఖ వదిలి వెళ్లారు.



# నాన్న అంటే నాకు ప్రాణం..మా నాన్న దేవుడు

**హైదరాబాద్** నాన్న అంటే నాకు ప్రాణం..మా నాన్న దేవుడు. మా నాన్న ను మా అన్న విష్ణు, వినయ్ ట్రాప్ చేశారని నటుడు మోహన్ బాబు కుమారుడు మంచి మనోజ్ అన్నారు. మా నాన్న దృష్టిలో నన్ను శత్రువు గా చిత్రీకరించారు. నేను నా భార్య కలిసి ఒక టాయ్స్ కంపెనీ పెట్టాము. వాటికి కూడా అడ్డంకులు సృష్టించారు. నా పై దాడులు చేశారు..మా నాన్న ముందే నన్ను కొట్టారు. నాకు సపోర్ట్ చేస్తున్న మా అమ్మ ను కూడా డైవర్ట్ చేశారు. మూడు రోజులు బయటకు వెళ్ళు, మనోజ్ కి సర్దిచెప్తాం అని మా అమ్మను కూడా నమ్మించారు. మీడియా మిత్రులకు క్షమాపణలు చెబుతున్నా. మీడియాపై దాడి చేయడం బాధ కలిగించింది. నా భార్య, ఏడు నెలల కూతురి పేరు లాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.

# నల్గోండలో జర్నలిస్టుల నిరసన

**నల్గోండ** జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడిని నల్లగొండ ప్రెస్ క్లబ్ ఖండించింది. విధి నిర్వహణలో భాగంగా కవరేజీ కోసం వెళ్ళిన వారిపై మోహన్ బాబు పాశవికంగా దాడి చేయడంపై జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. తక్షణమే మోహన్ బాబుని అరెస్టు చేయాలని ఈ సందర్భంగా నల్లగొండ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. నిన్న జర్నలిస్టుల పైన దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా.. స్థానిక రామగిరి చౌరస్తా నుంచి నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్ వరకు నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు భారీ ర్యాలీ తీశారు.

# హైకోర్టులో మోహన్ బాబు లంచ్ మోషన్ పిటిషన్

నటుడు మోహన్ బాబు బుధవారం నాడు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసారు. తన కి పోలీసులు జారీ చేసిన నోటీస్ ని సవాలు చేసారు. తన ఇంటి వద్ద పోలీస్ పీకెట్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇవ్వాలని కోరారు. తాను సెక్యూరిటీ కోరిన భద్రత కల్పించలేదని, వెంటనే తనకు భద్రత కల్పించాలని పిటిషన్ లో పేర్కోన్నారు. మోహన్ బాబు తరఫున సీనియర్ న్యాయవాదులు నగేష్ రెడ్డి, మురళీ మనోహర్ లు పిటిషన్ దాఖలు చేసారు.

# భూముల రీ సర్వే ప్రతిష్టాత్మకంగా చేయాలి

**అమరావతి :** బుధవారం జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో రెవిన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. భూమి అంటే తల్లికి బిడ్డకు ఉన్న సంబంధం లాంటిది. 22 లక్షలా 85వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు..చాలా మంది తీసుకోలేదు. 45 వేల ఎకరాలు తీసుకొని వాళ్ల నాయకులకే ఇచ్చారు. రీ సర్వే ప్రతిష్టాత్మకంగా చేయాలి.. సర్వే రాళ్లపై ఫొటోలు తీసివేయాలి. పాస్బుక్ లపై రాజముద్ర, క్యూఆర్ కోడ్ ఉంటుంది. మీ భూమి – హక్కు విజయవంతం చేయాలని అన్నారు. ప్రజలకు వారధులు .. సారధులు మీరే కాబట్టి మీరే నడిపించాలని కలెక్టర్లకు సూచించారు.

# విజయవాడలో ఎంపీ ఎమ్మెల్యే కోర్టుకు హాజరైన తెదేపా నేతల బృందం

**విజయవాడ** విజయవాడలో ఎంపీ ఎమ్మెల్యే కోర్టుకు తెదేపా నేతల బృందం హాజరయింది. ఏపీ మంత్రి అచ్చన్నాయుడు, మాజీ మంత్రి దేవినేని ఉమా, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు హాజరయ్యారు.2007 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి కాంగ్రెస్ నేతల అనంతపురం – ఓబులాపురం అక్రమ మైనింగ్ పరిశీలనకు వెళ్లిన నేపథ్యంలో తెదేపా నేతలపై కేసులు నమోదయ్యాయి.

# చిరుద్యోగి నుంచి పెద్దల సభకు... సానా సతీష్ స్టోరీ

**కాకినాడ :** టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడిని కలిశారు ఆ పార్టీ అభ్యర్థి సానా సతీష్. పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్న తనను పెద్దలసభకు పంపిస్తుండడంపై సంతోషం వ్యక్తంచేశారు. పార్టీ అధినేతకు కృతజ్ఞతలు తెలిపారు. గత ఎన్నికల్లో కాకినాడ ఎంపీ టికెట్ ఆశించిన సానా సతీష్‌కు కూటమి సర్దుబాట్లలో భాగంగా చంద్రబాబు నాయుడు ఇవ్వలేకపోయారు. ఇప్పుడు రాజ్యసభకు సానా సతీష్‌ను పంపిస్తున్నారు. దీంతో భావోద్వేగానికి గురయ్యారు సానా సతీష్. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామిని అవుతానని, పార్టీ లైన్ ప్రకారం సభలో తన వాయిస్ బలంగా వినిపిస్తానని చెప్పారు. సానా సతీష్‌తో పాటు.. మరో ఇద్దరు రాజ్యసభ అభ్యర్థులు బీద మస్తాన్‌రావ్, ఆర్.కృష్ణయ్య కూడా చంద్రబాబును కలిశారు.కాకినాడ లోక్‌సభ టికెట్ ఆశించిన తెలుగుదేశం పార్టీ నాయకుడు సానా సతీష్ రాజ్యసభలో అడుగుపెట్టనున్నారు. గత ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేయాలని భావించిన సతీష్‌కు పొత్తుల లెక్కలు కలిసిరాలేదు. కాకినాడ ఎంపీ సీటు జనసేనకు దక్కడంతో ఆయన కూటమి విజయానికి కృషి చేసి పార్టీ పట్ల కమిట్‌మెంట్ చాటుకున్నారు. సానా సతీష్ ఇప్పుడు రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నిక అవ్వనుండటంతో ఆయన శిబిరంలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.కాకినాడకు చెందిన సానా సతీష్‌ను రాజ్యసభ అభ్యర్థిగా టీడీపీ ప్రకటించింది. గత ఎన్నికల్లో కాకినాడ ఎంపీ సీటు ఆశించినా అనూహ్య పరిణామాలతో ఆ స్థానాన్ని పిఠాపురం జనసేన నాయకుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కు కేటాయించారు. అయినా ఏ మాత్రం నిరాశపడని సతీష్ పార్టీ పట్ల కమిట్‌మెంట్‌తో ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేశారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన మాజీ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ స్థానాన్ని భర్తీచేసేందుకు టీడీపీ సానా సతీష్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. రాజ్యసభకు నామినేషన్ వేసిన సానా సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికవ్వనుండటంతో ఆయన శిబిరంలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.ఒక సామాన్యుడిగా మొదలైన సానా సతీష్ ప్రస్థానం కృషి, పట్టుదల, అకుంఠత దీక్షతో రాజ్యసభలో అడుగుపెట్టేలా చేసింది.. సానా సతీష్‌బాబు ఫౌండేషన్ వ్యవస్థాపకుడిగా కాకినాడ వాసులకు సుపరిచితుడైన ఆయన కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని తమ్మవరంలో 1972 ఆగస్టు 19న జన్మించారు. తల్లిదండ్రులు సానా సుబ్బారావు, సత్యప్రభ.. ఆయనకు భార్య నాగజ్యోతి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పీఆర్ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్,పాలిటెక్నిక్ డిప్లొమా చదివారు.తండ్రి విద్యుత్తు ఉద్యోగిగా పనిచేస్తూ మరణించడంతో సతీష్ కారుణ్య నియామకం కింద 1994లో అదే శాఖలో ఉద్యోగం పొందారు. అనంతరం బీటెక్ పూర్తిచేశారు. విద్యుత్తు శాఖ సబ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న సతీష్ 2005లో ఉద్యోగానికి రాజీనామా చేశారు. తర్వాత హైదరాబాద్ వెళ్లి వ్యాపారాలపై దృష్టిపెట్టారు. వాన్‌పిక్, మ్యాట్రిక్స్, మహాకల్ప ఇన్‌ఫ్రా తదితర 14 కంపెనీల్లోనూ డైరెక్టర్‌గా పనిచేశారు. స్థిరాస్తి వ్యాపారం, ఫుడ్ అండ్ బెవరే?జ్, సీపోర్టు, పవర్ అండ్ ఎనర్జీ రంగాల్లో రాణించారు.సతీష్‌బాబు చదువుకుంటున్న రోజుల్లో అండర్-15 కాకినాడ క్రికెట్ టీంకు ప్రాతినిధ్యం వహించారు. పదేళ్లపాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా వ్యవహరించారు. బిజినెస్ రంగంలో తనదైన ముద్ర వేసిన ఆయన ప్రముఖ సినీ దర్శకుడు, రచయిత వంశీ పసలపూడి కథల పుస్తకాన్ని అచ్చువేయించి సాహిత్య రంగం పట్ల తన అనుభవాన్ని చాటుకున్నారు. సానా సతీష్ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రస్తుతం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా ఉన్న ఆయన ఇప్పుడు స్వయం కృషితో ఎదిగి రాజ్యసభలో అడుగు పెట్టనున్నారు.?

### సానాకు చానా చరిత్ర

సానా సామాన్యుడు కాదు.. చానా చరిత్ర ఉంది అని ఎందుకు చెప్పాం అంటే ఆయన బ్యాక్ గ్రౌండ్ అలాంటిది మరి.. ఒక సామాన్య ఉద్యోగిగా ఉండి.. కోట్ల రూపాయల సామ్రాజ్యం నిర్మించడం మాత్రమే కాదు.. సీబీఐ, ఈడీ కేసుల్లోనూ ఆయన పేరు మారుమోగింది. ఏకంగా ఇద్దరు సీబీఐ డైరక్టర్ల మధ్య గొడవే రగిల్చింది. మనీలాండరింగ్ కేసుల్లో ఈడీ ఆయన్ను అరెస్టు చేసింది. 2017లో సంచలనం సృష్టించిన మీట్ ఎక్స్‌పోర్టర్ మెయిన్ ఖురేషీ కేసులో మెయిన్ పాత్రదారి సానా సతీష్. మనీ లాండరింగ్ చేశారని ఆయన్ను అప్పుడు ఈడీ అదుపులోకి తీసుకుంది. అప్పట్లో సతీష్ ఇచ్చిన స్టేట్‌మెంట్ సీబీఐలో కుంపట్లు రాజేసింది. ఏకంగా ఆ సంస్థ స్పెషల్ డైరక్టర్ రాకేష్ ఆస్థానాపై కేసు నమోదైంది. అప్పటి డైరక్టర్ ఆలోక్ వర్మ పదవి ఊడిపోయింది. ప్రత్యేక డైరక్టర్, చాలా మంది సీనియర్ అధికారులకు స్థానచలనం కలిగింది. మెయిన్ ఖురేషీ కేసులో సతీష్ ను విచారణకు పిలిచి వేధించకుండా ఉండేందుకు అప్పటి స్పెషల్ డైరక్టర్ రాకేష్ ఆస్థానాకు డబ్బులు ఇచ్చినట్లుగా సతీష్ చెప్పినట్లు ఆరోపణలు వచ్చాయి. దాని ఆధారంగానే రాకేష్ పై సీబీఐ కేసు నమోదు చేసింది. 2017 అక్టోబర్ , నవంబర్ లో ప్రతీవారం విచారణకు రావలసిందిగా సీబీఐ సమన్లు పంపింది. అయితే భవిష్యత్‌లో విచారణ పేరుతో వేధించకుండా ఉండేందుకు ఐదు కోట్లు చెల్లించేందుకు ఒప్పందం కుదిరిందని మూడు కోట్లు సీబీఐ అధికారులకు ముడుపుల రూపంలో ఇచ్చారని సతీష్ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయం బయటకు వచ్చాక రాకేష్‌పై కేసు నమోదైంది. ఆ తర్వాత ఆయన.. మిగిలిన రెండుకోట్లు డైరక్టర్ అలోక్ వర్మకు ఇస్తున్నారని ఆరోపణలు చేశారు. దీంతో డైరక్టర్ ? స్పెషల్ డైరక్టర్ మధ్య యుద్ధమే జరిగింది. ఈ దెబ్బతో ప్రభుత్వం ఇద్దరినీ తొలగించి.. మన్నెం నాగేశ్వరరావును డైరక్టర్‌గా నియమించింది. ఆ కేసు ఇప్పటికీ కొనసాగుతోంది.

పవన్‌తో పోటీ ? అప్పుడు ఓటమి ఇప్పుడు గెలుపు చంద్రబాబు స్కిల్ కేసులో అరెస్టైనప్పుడు.. తూర్పుగోదావరి జిల్లాలో తెలుగుదేశం కార్యక్రమాల నిర్వహణకు సతీష్ ఆర్థికంగా అండగా నిలబడ్డారని.. ఆ కారణంతో ఆయన ఎన్నికలకు ముందు కాకినాడ లోక్‌సభ టికెట్ కోసం ప్రయత్నించారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. అయితే కాకినాడ టికెట్‌ను పవన్ తన సన్నిహితుడైన ఉదయ్‌కు ఇప్పించే విషయంలో చాలా పట్టుదలగా వ్యవహరించారు. దీంతో సానాకు టికెట్ దక్కలేదు.

అప్పుడు పవన్ కారణంగా ఆయనకు చేదు అనుభవం ఎదురైంది. ఈసారి రాజ్యసభ విషయంలో మళ్లీ పవన్ కల్యాన్‌ను ఫేస్ చేయాల్సి వచ్చింది. . టీడీపీ నుంచి సానా సతీష్, జనసేన నుంచి పవన్ కల్యాన్ సోదరుడు నాగబాబు పోటీకి వచ్చారు. ఈ సారి సానా సతీష్ తన అభ్యర్థిత్వం విషయంలో గట్టిగా నిలబడటంతో ఆయనకు టికెట్ ఇచ్చి.. పవన్ ను శాంతింపజేయడం కోసం చంద్రబాబు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవలసి వచ్చింది.

# మళ్లీ మొదటికొచ్చిన సిరియా కథ

సిరియా చరిత్ర చక్రంలా తిరుగుతోంది. రెబల్స్ మళ్లీ రాజ్యం ఏలే పరిస్థితి వచ్చింది. ఇటీవల, సిరియాలో రేగిన కలవరం తర్వాత తాజాగా ఆ దేశం మళ్లీ రెబల్స్ చేతికి వచ్చేసింది. సిరియా రాజధాని డమాస్కస్‌లో ఉగ్ర గ్రూపు మరోసారి జెండా పాతింది. పన్నెండేళ్ల అంతర్యుద్ధం ముగిసిందిని అనుకునేలోపై రెబల్స్ రాజ్యం మళ్లీ మొదలయ్యింది. ఇప్పటి వరకూ ఎలాగోలా నెట్టుకొచ్చిన సిరియా అధ్యక్షుడు అసద్.. చివరికి రష్యా పారిపోయి తలదాచుకోవాల్సి వచ్చింది.ప్రపంచంలో అత్యంత క్రూరమైన, సుదీర్ఘమైన, పాపులరిటీకి దూరంగా ఉన్న యుద్ధం సిరియా అంతర్యుద్ధం. దశాబ్ధాలుగా అక్కడి ప్రజలు పీల్చిన గాలిలో రక్తం వాసనే ఎక్కువ. చిరిగిన విస్తరిలో భోజనం చేస్తూ బతికిన జీవితాలు అవి. పూర్తిగా తూట్లు పడిన దేహంలో ఉన్న ఆత్మల్లా అక్కడి ప్రజలు జీవించారు. అరవై ఏళ్ల పాటు ఒకే పాలన కింద ఉన్న దేశాన్ని తీవ్రవాదులు తుక్కు తుక్కు చేశారు. 2011లో ప్రారంభమైన సిరియన్ అంతర్యుద్ధం లక్షలాది మంది జీవితాలను నాశనం చేసింది. దేశం లోపల నుండి, బయట నుండి పనిచేసిన శక్తులు ఆ దేశాన్ని కనీసం ఆరు 'స్వతంత్ర' ప్రాంతాలుగా విభజించారు. ఇది ప్రపంచం దాదాపు మరచిపోయిన యుద్ధం.ఇప్పుడు చక్రం మళ్లీ మొదటికొచ్చింది. 12 సంవత్సరాల కిరాతక యుద్ధం తర్వాత మరోసారి రెబల్స్ రాజ్యం దక్కించుకున్నారు. నవంబర్ 30న చేసిన మెరుపు దాడిలో తిరుగుబాటుదారులు అలెప్పోను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. డిసెంబరు 8న హయాత్ తహ్రీర్ అల్- షమ్ తిరుగుబాటుదారులు అకస్మాత్తుగా చేసిన దాడితో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ప్రాంతాలన్నీ వారి స్వాధీనంలోకి వచ్చాయి. కేవలం 10 రోజుల్లో రాజధాని నగరం డమాస్కస్‌లోకి ప్రవేశించిన రెబల్స్ ప్రెసిడెంట్ ప్యాలెస్‌లో జెండా పాతారు1963 తిరుగుబాటులో సిరియాలో అధికారంలోకి వచ్చిన అరబ్ సోషలిస్ట్ గ్రూప్ అయిన బాత్ పార్టీ ఇప్పుడు కుప్పకూలిపోయింది. 50 ఏళ్ల అస్సాద్ కుటుంబ పాలను ముగిసింది. సిరియాలో రష్యా, ఇరాన్‌ల ప్రభావాన్ని రెబల్స్ గ్రూపులు భారీ దెబ్బ కొట్టాయి. దశాబ్ధాల సంఘర్షణలో క్లిష్టమైన సమయాల్లో అస్సాద్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన మిత్రదేశాలకు పెద్ద షాక్ ఇచ్చాయి. ఎలాంటి సైనిక చర్యలు లేకుండానే రెబల్ శక్తులు రాజధానిలోకి ప్రవేశించాయి. కార్లలో, కాలినడకన వేలాది మంది ప్రజలు డమాస్కస్ సెంటర్లో చేరి, 50 ఏళ్ల అస్సాద్ కుటుంబ పాలన నుండి స్వేచ్ఛ వచ్చిందంటూ నినాదాలు చేశారు.బంగ్లాదేశ్, శ్రీలంకలో జరిగినట్లు అల్-రౌదా ప్రెసిడెన్షియల్ ప్యాలెస్ లోపల ప్రజలు వీరంగం సృష్టించారు. సిరియా ప్రభుత్వం వేలాది మందిని నిర్బంధించిన డమాస్కస్ శివార్లలోని పెద్ద జైలు నుండి ఖైదీలను విడుదల చేశారు. ఇన్నాళ్లుగా అస్సాద్‌కు కీలక మద్దతుగా ఉన్న హిజ్బుల్లా, తన బలగాలన్నింటినీ ఉపసంహరించుకుంది. అస్సాద్ పాలన ముగిసినట్లు సిరియా ఆర్మీ కమాండ్ డిసెంబర్ 8న అధికారులకు తెలియజేసింది. అయితే, హమా, హోమ్స్, డేరా గ్రామీణ ప్రాంతాల్లో తమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని సిరియా సైన్యం ప్రకటించింది. కొన్ని రోజులుగా కనిపిస్తున్న ఉద్రిక్త పరిస్థితులపై బహిరంగంగా మాట్లాడని అస్సాద్, అదే డిసెంబర్ 8న డమాస్కస్ నుండి ఎటో వెళ్లిపోయినట్లు సిరియన్ ఆర్మీ అధికారులు వెల్లడించారు. అప్పటికింకా.. రెబల్స్ రాజధానిలోకి ప్రవేశించలేదు. సైన్యం మోహరించే సంకేతం కూడా లేదు. కానీ, అస్సాద్ పలాయనం చిత్తగించాల్సి వచ్చింది. రష్యాలో తలదాచుకున్నాడని అంతా చెబుతున్నప్పటికీ.. ఇప్పుడు అస్సాద్, ఆయన భార్య అస్మా, పిల్లల ఆచూకి మాత్రం తెలియలేదు.అయితే, శాంతియుతంగా అధికారాన్ని అప్పగించాలని ఆదేశాలు ఇవ్వడంతో అస్సాద్ పదవీ విరమణ చేసి దేశం విడిచి వెళ్లినట్లు రష్యా విదేశాంగ శాఖ పేర్కొంది. ప్రస్తుతం, పూర్తి కార్యనిర్వాహక అధికారాలు రెబల్ గ్రూప్, హయాత్ తహ్రీర్ అల్- షమ్ చేతికి వచ్చేసాయి. ఈ అనూహ్య పరిణామాన్ని సిరియన్లు సంతోషంగా స్వాగతించారంటూ? సిరియా ప్రధాన మంత్రి మహ్మద్ ఘాజీ అల్-జలాలీ ఎన్నికలకు పిలుపునిచ్చారు. ఈ విజయం ఇస్లామిక్ స్టేట్ విజయంగా హయాత్ తహ్రీర్ అల్- షమ్ కమాండర్ అబూ మొహమ్మద్ అల్-గోలానీ పేర్కొన్నారుఇది, సిరియా రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే ప్రయత్నాల్లో చెప్పుకోదగ్గ పరిణామం అనుకోవాలి. అయితే, ఈ మార్పు గురించి చర్చించడానికి సిరియా ప్రధాని.. రెబల్స్ కమాండర్ అల్-గోలానీతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం, తుర్కియే-మద్దతుగల సిరియన్ దళాలు ఉత్తర సిరియాలోని మన్‌బిజ్ ప్రాంతంలో దాదాపు 80% ఆధీనంలోకి తీసుకున్నాయి. అక్కడ కుర్దిష్ దళాలపై విజయానికి దగ్గరగా ఉన్నాయని టర్కీ భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఈ తరుణంలో.. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ డిసెంబర్ 7న దోహాలో సిరియా కోసం ఐ.ఔ. రాయబారి గీర్ పెడెర్సన్‌తో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.సిరియాలో పరిస్థితిని స్థిరీకరించడానికి అవసరమైన చర్యల గురించి చర్చించినట్లు సమాచారం. అయితే, తాజాగా సెర్గీ లావ్‌రోవ్ మాట్లాడుతూ సిరియాను ఆక్రమించిన హయాత్ తహ్రీర్ అల్- షమ్ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ప్రకటించారు. ఐక్యరాజ్య సమితి రెజల్యూషన్ 2020-2024 ప్రకారం, రెబల్స్ కట్టుబడి ఉండాలనీ.. దాన్ని అతిక్రమించడం అనర్థానికి దారి తీస్తుందనీ.. సిరియన్ ఆర్మీకి సైనికపరంగా రష్యా అండగా ఉంటుందని వెల్లడించారు.ఇక, హయాత్ తహ్రీర్ అల్- షమ్, సిరియాను తన సొంతం చేసుకున్నప్పటికీ.. ఇది సిరియాలో మరో భయంకరమైన సంఘర్షణకు దారితీసే పరిస్థితుల లేకపోలేదు.

ఇప్పుడు, సిరియన్లు పూర్తి స్థాయి అంతర్యుద్ధాన్ని ఒంటరిగా ఎదుర్కోవలసి ఉంటుంది. అయితే, ఇందులో రష్యా కొన్ని పరిస్థితులలో సిరియన్ ప్రజలకు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. అస్సాద్ మిత్రదేశమైన రష్యా, అసద్‌కు సహాయం చేయడానికి సిరియా అంతర్యుద్ధంలో 2015లో జోక్యం చేసుకుంది. అయితే, మూడేళ్లుగా రష్యా సైనిక వనరులు ఎక్కువగా ఉక్రెయిన్‌లో ఉండటంతో, ఈసారి సిరియాలో పరిస్థితిని ప్రభావితం చేసే సామర్థ్యం చాలా పరిమితంగా కనిపిస్తోంది. కానీ, ప్రస్తుతం సిరియాలో రెండు మిలటరీ ఫెసిలిటీస్‌ని నిర్వహిస్తున్న రష్యా సమయం చూసి, స్పందించే అవకాశం లేకపోలేదు.

## హాస్యనటుడు, నూటొక్క జిల్లాల

# అందగాడు నూతన్ ప్రసాద్

**- నేడు ఆయన జయంతి**

**( పెండ్యాల రామ్ కుమార్, మంథని )**

ఆయన అసలు పేరు తడినాధ వరప్రసాద్. 1970వ, 80వ దశకములో తెలుగు సినిమా రంగములో ప్రసిద్ధి చెందిన హాస్య నటుడు, ప్రతినాయకుడు. నూతన్ ప్రసాద్ 1945, డిసెంబర్ 12న కృష్ణా జిల్లా కైకలూరులో జన్మించాడు. బందరులో ఐటిఐ చదివిన ప్రసాద్, నాగార్జునసాగర్, హైదరాబాదులో ఉద్యోగాలు చేశాడు. ఎచ్ఎఎల్ లో ఉద్యోగం చేస్తున్న సమయంలో రంగస్థల నటుడు, దరశ్శకుడైన భాను ప్రకాష్ పరిచయం అయ్యాడు. భాను ప్రకాష్ స్థాపించిన 'కళారాధన' సంస్థ తరపున ప్రదరర్శించిన 'వలయం', ' గాలివాన', 'కెరటాలు' వంటి నాటకాలు ద్వారా నూతన్ ప్రసాద్ నాటకరంగానికి పరిచయమయ్యాడు. ఎ.ఆర్.కృష్ణ దర్శకత్వంలో మాలపల్లి 101 సార్లు ప్రదర్శించాడు. 1973 లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి అక్కినేని నాగేశ్వరరావు నటించిన అందాల రాముడు చిత్రంతో చిత్రరంగ ప్రవేశము చేశాడు. ఆ తరువాత నీడలేని ఆడది మొదలైన చిత్రాలలో నటించినా, ఈయనకు తొలి గుర్తింపు ముత్యాల ముగ్గు చిత్రంలో రావుగోపాలరావుతో పాటు ప్రతినాయకునిగా నటించడముతో వచ్చింది. ఈ చిత్రము విజయముతో తదుపరి అనేక చిత్రాలలో ప్రతినాయకుని పాత్రలు వచ్చాయి. అవన్నీ ఈయన తనదైన శైలిలో పోషించాడు. ఈయన తనదైన శైలిలో పలికే సంభాషణలతో ప్రతినాయక పాత్రలకు హాస్యవన్నె లద్దారు. అనేక చిత్రాలలో అగ్ర నటులైన నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఘట్టమనేని కృష్ణ, చిరంజీవి సరసన హాస్య, ప్రతినాయక, సహాయ మొదలైన విభిన్న పాత్రలు పోషించాడు. ఒక చిత్రంలో కథానాయకునిగా కూడా నటించాడు. నూతన్ ప్రసాద్ సైతాన్గా నటించిన రాజాధిరాజు చిత్రముతో ఈయన నట జీవితము తారాస్థాయికి చేరుకొన్నది. 1984 లో సుందరి సుబ్బారావు చిత్రంలో నటనకు ఆయనకు నంది పురస్కారం లభించింది. 2005 లో ఎన్టీఆర్ పురస్కారం లభించింది. తన 365వ సినిమా 'బామ్మమాట బంగారుబాట' చిత్రీకరణ సమయంలో జరిగిన ప్రమాదంలో గాయపడి కొంతకాలం నటజీవితామనికి దూరంగా ఉన్నా తిరిగి కోలుకుని నటించడం మొదలెట్టి, 112 సినిమాలలో నటించాడు. కాళ్ళు అచేతనావస్థలో ఉండిపోయిన కారణంగా పరిమితమైన పాత్రలనే పోషించగలిగాడు. 'దేశం చాలా క్లిష్టపరిస్థితిలో ఉంది' 'నూటొక్క జిల్లాల అందగాడిని' అనే డైలాగులు ప్రేక్షకాదరణ పొందాయ. ఎన్ని వైవిధ్యమైన పాత్రలు, ఏ ప్రాత పోషించినా ప్రాణం పోసేవాడు.. ప్రసాద్ దాదాపు 365 సినిమాల్లో నటించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కొద్ది రోజులు రవీంద్ర భారతికి ఇన్‌ఛార్జ్ గా ఉన్నాడు. వ్యక్తిగతంగా తెలుగుదేశం పార్టీ అభిమాని.మార్చి 30, 2011 బుధవారం హైదరాబాదులో అనారోగ్యంతో కన్నుమూశాడు.



## 2024లో గూగుల్ టాప్ 10 సెర్చ్

**హైదరాబాద్ :** రోజూ గూగుల్‌లో ఏదో ఒక విషయం గురించి సెర్చ్ చేస్తూనే ఉంటాం. కేవలం మనమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఏదో ఒక విషయం గురించి అందరూ సెర్చ్ చేస్తూనే ఉంటారు. పొరపాటున మనకి ఏదైనా సందేహం వస్తే చాలు.. ఒక్క క్షణం ఆలోచించకుండా గూగుల్‌నే అడుగుతాం. కనీసం పక్కన ఎవరు ఉన్నా కూడా వారిని అడగం. ఎందుకంటే గూగుల్ అయితే అసలు తప్పు చెప్పకుండా కరెక్ట్ చెబుతాదని భావిస్తారు. అయితే గూగుల్ ప్రతీ ఏడాది ఎక్కువగా ఏ విషయాలు సెర్చ్ చేశారో విడుదల చేస్తుంది. ఈ ఏడాది మరో 26 రోజుల్లో పూర్తి కావస్తుంది. ఈ క్రమంలో 2024లో ఇండియన్స్ ఎక్కువగా గూగుల్‌లో ఏ విషయాలు గురించి సెర్చ్ చేశారో.. ఆ లిస్ట్‌ను విడుదల చేసింది. మరి ఆ లిస్ట్ ఏంటో తెలియాలంటే ఆర్టికల్‌పై ఓ లుక్కేయండి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఇండియన్స్ ఎక్కువగా గూగుల్‌లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ గురించి సెర్చ్ చేశారు. ప్రతీ ఏడాది జరిగే ఐపీఎల్ మీద ఆసక్తితో ఇవే సెర్చ్ చేశారట. ఐపీఎల్ అన్ని టీమ్‌ల వివరాలు, ప్లేయర్స్, వేలంలో ఎంతకీ పలికారు, ఏ ఫ్రాంఛైజీకి ఎవరు కెప్టెన్ అనే విషయాల గురించి గూగుల్‌లో సెర్చ్ చేశారట. టీ20 వరల్డ్ కప్ ఇండియన్స్ ఐపీఎల్ తర్వాత ఎక్కువగా గూగుల్‌లో టీ20 వరల్డ్ కప్ గురించి సెర్చ్ చేశారట. వరల్డ్ కప్ గురించి పూర్తి వివరాలు, మ్యాచ్, స్కోర్ వివరాలు అనేక విషయాల గురించి ఇండియన్స్ సెర్చ్ చేశారట.దభారతీయ జనతా పార్టీ ఇండియన్స్ ఎక్కువగా గూగుల్‌లో సెర్చ్ చేసిన దానిలో భారతీయ జనతా పార్టీ మూడవ స్థానంలో నిలిచిది. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. ఎన్నికలు ఫలితాలు, బీజేపీ పార్టీ విధి విధానాలు, వాటి ప్రకటనల గురించి ఎక్కువగా సెర్చ్ చేశారట.**ఈ ఏడాది ఎన్నికల ఫలితాలు :** ఎన్నికలు ఈ ఏడాది జరగడంతో వాటి రిజల్ట్స్, ఎవరు ఏ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారనే విషయాలపై ఇండియన్స్ ఎక్కువగా సెర్చ్ చేశారట.ఒలింపిక్స్ఇండియన్స్ ఎక్కువగా సెర్చ్ చేసిన వాటిలో ఐదవ స్థానంలో ఒలింపిక్స్ ఉంది. భారతీయ అథ్లెట్‌లు అయిన వినేష్ ఫోగట్, నీరజ్ చోప్రా వంటి వారి గురించి ఎక్కువగా గూగుల్‌లో సెర్చ్ చేశారట.టెంపరేచర్ఈ ఏడాది ఇండియన్స్ ఎక్కువగా సెర్చ్ చేసిన వాటిలో టెంపరేచర్ ఆరవ స్థానంలో ఉంది. దేశంలో ఉష్ణోగ్రతల వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి సెర్చ్ చేశారు.

రతన్ టాటాపారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. అతని గురించి తెలుసుకోవాలని చాలా మంది గూగుల్‌లో సెర్చ్ చేశారు. టాటా వ్యాపారాలు, అతను చేసిన మంచి పనులు, అన్ని విషయాల గురించి సెర్చ్ చేశారు.ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ గురించి ఈ ఏడాది చాలామంది గూగుల్‌లో సెర్చ్ చేశారు. గూగుల్ సెర్చ్‌లో కాంగ్రెస్ పార్టీ ఎనిమిదవ స్థానంలో నిలిచింది. ఈ ఏడాది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల విధానాలు , పార్టీ వ్యూహాలు, నాయకత్వం గురించి ఎక్కువ మంది గూగుల్లో సెర్చ్ చేశారు.ప్రో కబడ్డీగూగుల్ సెర్చ్‌లో ప్రో కబడ్డీ తొమ్మిద స్థానంలో నిలిచింది. ప్రో కబడ్డీ లీగ్స్ గురించి తెలుసుకోవాలని గూగుల్ సెర్చ్ చేశారు.ఇండియన్ సూపర్ లీగ్ఇండియన్ సూపర్ లీగ్ గూగుల్ సెర్చ్‌లో పదో స్థానాన్ని సంపాదించుకుంది.

## యువకుడిని చితక్కొట్టిన అక్వా రైతులు



**అమలాపురం** ఉప్పలగుప్తం మండలం సన్నవిల్లి గ్రామంలో దారుణం జరిగింది. ఒక యువకుడిని స్తంభానికి కట్టి ఆక్వా రైతులు చితక్కోట్టారు. ఉప్పలగుప్తం మండలం సన్నవిల్లికి చెందిన చిక్కం వీర దుర్గాప్రసాద్ గత కొంతకాలంగా అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలపై న్యాయ పోరాటం చేస్తున్నాడు. గ్రామంలో ఆక్వా చెరువుల తవ్వకాల పర్యావరణ తోపాటు నీట కాలుష్యం అవుతుందని కోర్టుకు వెళ్లాడు. దాంతో కోర్టు చెరువులను నిలిపివేయాలంటూ ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ చెరువుల తవ్వే ప్రయత్నం ఆక్వా రైతులు చేసారు. వీర దుర్గాప్రసాద్ ఆధికారులను ఆశ్రయించాడు. అధికారులు ఫోటోలు పంపమనడంతో చెరువుల దగ్గరకు వెళ్ళిన వీర దుర్గాప్రసాద్ ను స్తంభానికి కట్టి ఆక్వా రైతులు చెతక్కొట్టారు. బాధితుడు గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

**హైదరాబాద్** మోహన్ బాబు మీడియాపై దాడి చేసిన ఘటనపై బీజేపీ తెలంగాణా ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. అయనపై వెంటనే హత్యాయత్నం కేసు నమోదు చెయ్యాలి. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. మోహన్ బాబు దగ్గరున్న గన్ ను పోలీసులు వెంటనే స్వాధీనం చేసుకోవాలని అన్నారు.

# ఛైర్మన్‌పై అవిశ్వాసం

## ఆ మూడు పార్టీల వైఖరేంటీ...

**న్యూఢిల్లీ :** పార్లమెంట్‌లో అదానీ -సోరోస్ వ్యవహారంపై అధికార, విపక్షాల మధ్య రచ్చ కొనసాగుతోంది.పార్లమెంట్ చరిత్రలో తొలిసారి రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ఇవ్వడం సంచలనంగా మారింది.. రాజ్యసభలో తమకు మాట్లాడడానికి ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ అవకాశం ఇవ్వడం లేదని కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి ఆరోపించింది.. ఈ నేపథ్యంలో రాజ్యసభకు ఛైర్మన్‌గా ఉన్న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్‌పై రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు.. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. ఎంతో బాధతో ఈ నిర్ణయం తీసుకున్నామని ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ వెల్లడించారు. అవిశ్వాస తీర్మానంపై 70 మంది విపక్ష ఎంపీలు సంతకాలు పెట్టారుఅవిశ్వాస తీర్మానంపై కాంగ్రెస్, ఆప్ , ఎస్పీ, టీఎంసీ ఎంపీలు సంతకాలు పెట్టారని జైరాం రమేష్ చెప్పారు. సభలో విపక్షాలకు ఇప్పటికైనా మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండి సభ్యులతో ఛైర్మన్ వ్యవహరిస్తున్న తీరు వల్లే అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చామని వివరించారు.అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు 50 మంది ఎంపీల మద్దతు కావాల్సి ఉంటుంది. అయితే, 70 మంది ఎంపీలు తమకు మద్దతుగా సంతకాలు చేశారని కాంగ్రెస్ నాయకురాలు రణజీత్ రంజన్ పేర్కొన్నారు. రాజ్యసభలో వైసీపీ 8, బీజేడీ 7 , బీఆర్ఎస్‌కు 4 మంది ఎంపీల బలం ఉంది. ఈ మూడు పార్టీలు ఏ కూటమిలో కూడా లేవు.. దీంతో అవిశ్వాస తీర్మానంపై మూడు పార్టీల వైఖరి ఉత్కంఠ రేపుతోంది.రాజ్యసభ ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టడం పార్లమెంట్ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. రాజ్యసభలో బీజేపీకే మెజారిటీ ఉంది. అవిశ్వాస తీర్మానం నెగ్గాలంటే రాజ్యసభలో 50 శాతం ఎంపీల ఆమోదంతో పాటు లోక్‌సభ కూడా 50 శాతం ఎంపీలు ఆమోదించాలి.అధికార ఎన్డీఏతో పోలిస్తే ఇండియా కూటమికి పార్లమెంట్ ఉభయసభల్లోనూ మెజారిటీ లేదు.. దీంతో ఈ తీర్మానం నెగ్గే అవకాశం లేదని తెలుస్తోంది. ఇంకో విషయం ఏంటంటే.. రాజ్యాంగం అలాగే.. ప్రొసీజర్ ప్రకారం అవిశ్వాస తీర్మానం ముందు రాజ్యసభలో ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందే నోటీసు ఇవ్వాలి.. అయితే ఈ పార్లమెంట్ సెషన్ డిసెంబర్ 20తో ముగుస్తుండడంతో తీర్మానం అసలు సభలోకి వచ్చే అవకాశమే లేదని సమాచారం..పార్లమెంటులో విపక్షాల నిరసనలపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ అసహనం వ్యక్తంచేశారు. మనది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని.. ప్రజల ఆశలు, ఆకాంక్షలను మనం నెరవేర్చాలని.. సభా గౌరవాన్ని కాపాడుకోవాలని సూచించారు.. కానీ, గత కొన్ని రోజులుగా జరుగుతున్న సంఘటనలు బాగుండటం లేదన్నారు.. ప్రతిపక్ష నేత, సభ్యులు హుందాగా నడుచుకోవాలంటూ.. ఇండి కూటమి తీరుపై అసహనం వ్యక్తంచేశారు.

## లోన్ కోసం 40 వేల రూపాయిల చికెన్ లంచం

**రాయ్ పూర్ :** ఓ బ్యాంక్ మేనేజర్‌కు నాటు కోడి కూర అంటే మహా ఇష్టం. లోన్ ఇస్తానని నమ్మించి ఏకంగా రూ.39 వేల విలువ చేసే నాటు కోళ్లు తినేశాడు. ఆకలితో ఉన్న బకాసురుడి మాదిరి కోళ్లను నమిలేసిన ఆ బ్యాంకు మేనేజర్‌ని తీరా లోన్ గురించి అడగ్గా ప్లేట్ తిప్పేశాడు. దీంతో బాధితుడు లబోదిబోమంటూ నేరుగా పోలీసుల వద్దకు వెళ్లి అసలు విషయం చెప్పడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాస్‌పూర్ జిల్లాలోని మస్తూరి పట్టణంలోరైతు రూపచంద్ మన్హర్‌కు కోళ్ల ఫారమ్ ఉంది. తన వ్యాపారాన్ని మరింత విస్తరించాలని భావించిన రైతు స్థానిక ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్‌ను కలిసి, రూ.12 లక్షల లోన్ అడిగాడు. లోన్ ఇస్తానని చెప్పిన మేనేజర్ తనకు నాటు కోడి కూర అంటే ఇష్టమని, తనకు నాటు కోడి తెచ్చివ్వాలని కోరాడు. లోన్ వస్తదన్న ఆశతో మన్హర్ బ్యాంకు మేనేజర్‌కి రోజూ నాటు కోడి మాంసం తెచ్చివ్వసాగాడు. అలా మొత్తం రూ.39 వేల విలువ చేసే నాటుకోళ్లు మేనేజర్ తినేశాడు. పైగా లోన్ కోసం 10 శాతం కమిషన్ కూడా చెల్లించాడు. లోన్ కావాలంటే ప్రతి శనివారం నాటు కోడి మాంసం కావాలని అడగటం, మరో చోట కోడిని కొని తీసుకురావడం రైతుకు దినచర్యగా మారిపోయింది.అయినా బ్యాంకు మేనేజర్ లోన్ మంజూరు చేయకుండా కాలయాపన చేస్తుండటంతో బ్యాంకు మేనేజర్ తనకు లోన్ ఇవ్వదల్చుకోలేదని భావించి, తనను మోసం చేశాడని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితుడిపై చర్యలు తీసుకోకపోతే తాను ఎస్‌బీఐ బ్రాంచ్ ముందే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. మేనేజర్‌కు ఇచ్చిన కోళ్ల తాలూకు బిల్లులు కూడా పోలీసులకు చూపాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## యనమల టీడీపీకి గుడ్ బై చెప్పనున్నారా

**కాకినాడ :** సీనియర్ నేత యనమల రామకృష్ణుడు తెలుగుదేశం పార్టీలో కంఫర్ట్ గా లేరని అర్థమవుతుంది. ఆయన అవసరమైతే పార్టీని వీడేందుకు కూడా సిద్ధమయినట్లే కనిపిస్తుంది. అందుకే యనమల నేరుగా పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెడుతూ లేఖ రాశారని తెలుగుదేశం పార్టీ వర్గాలే అభిప్రాయపడుతున్నాయి. యనమల చేసిన పనికి ఆయన సొంత జిల్లాకు చెందిన, టీడీపీ నేత రెడ్డి సుబ్రహ్మణ్యం అభ్యంతరం తెలిపారంటే.. అది ఆయనకంటూ చేయలేదన్నది సుస్పష్టం. పార్టీ అధినేత నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతనే రెడ్డి సుబ్రహ్మణ్యం యనమలపై విమర్శలకు దిగారని అనుకోవచ్చు. చంద్రబాబు కూడా యనమల చేసిన పనిని సులువుగా తీసుకోవడం లేదు. దీనిపై సీరియస్ గానే ఆలోచించి త్వరలోనే ఒక నిర్ణయానికి వచ్చే అవకాశముందని తెలిసింది. అలాగే యనమల కూడా అవసరమైతే పార్టీకి రాజీనామా చేసేందుకైనా సిద్ధమని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. యనమల రామకృష్ణుడు సీనియర్ నేత. చంద్రబాబు తో పాటు పార్టీ లోగుట్టు అంతా తెలిసిన నాయకుడిగా యనమలకు పేరుంది. పైగా బీసీ సామాజికవర్గం కావడంతో పాటు ఎన్టీఆర ను ముఖ్యమంత్రి పదవి నుంచి దించినప్పుడు కూడా చంద్రబాబుకు యనమల తన పూర్తి సహకారాన్ని అందించారు. అప్పటి నుంచి అంటే 1995 నుంచి మొన్నటి వరకూ యనమల రామకృష్ణుడు ప్రభ పార్టీలో వెలిగిపోయింది. అధికారంలో ఉంటే మంత్రి, లేకుంటే ఏదో ఒక పదవి ఆయనను వరిస్తూనే ఉంటుంది. అలాంటి యనమలను ఈసారి మాత్రం దూరం పెట్టారు. తొలిసారి యనమల లేని చంద్రబాబు కేబినెట్ ను చూడాల్సి వస్తుంది. బహుశ ఆయన ఊహించి ఉండరు. అప్పటి నుంచి కొంత అసహనంగా, అసంతృప్తితో ఉన్న యనమల తనకు కనీసం రాజ్యసభ స్థానమైనా ఇస్తారని భావించారు. అది కూడా సాధ్యం కాకపోవడంతో ఇక తన కలానికి పదును పెట్టినట్లు కనపడుతుంది. సీనియర్ నేత యనమల రామకృష్ణుడు రాసిన లేఖ తెలుగుదేశం పార్టీ వర్గాల్లోనే కాకుండా ప్రభుత్వ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. యనమల బీసీ కార్డు కూడా ఉపయోగించడం వ్యూహంలో భాగమేనని అంటారు. చంద్రబాబుకు చెందిన సామాజికవర్గానికి చెందిన వారికి కాకినాడ సెజ్ ను కట్టబెట్టారని ఆయన పరోక్షంగా లేఖలో ప్రస్తావించినట్లయింది. కాకినాడ సెజ్ పేరుతొ బీసీల సాగులో వున్న వేలాది ఎకరాల భూములను ప్రభుత్వ లాక్కొని ఒక సామాజికవర్గానికి చెందిన పారిశ్రామిక వేత్తలకు దారాదత్తం చేసిందని యనమల ఆరోపించారు. కేవీ రావు అంటే చంద్రబాబుకు చెందిన కమ్మ సామాజికవర్గమే. అంటే బాబూ సామాజికవర్గాన్నే యనమల నేరుగా ప్రశ్నించి ఫైర్ ఓపెన్ చేశారనే అనుకోవాలి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాకినాడ సెజ్ కోసం భూసేకరణ జరిగింది. కాకినాడ పోర్టును కేవీ రావుకు చంద్రబాబు కట్టబెట్టారంటూ విజయసాయిరెడ్డి వ్యాఖ్యనించిన తర్వాత యనమల లేఖ రాయడంతో ఏదో జరుగుతుందని అనిపిస్తుంది. యనమల రామకృష్ణుడి లేఖను అంత సులువుగా తీయలేం. పార్టీ నేతలే కాదు చంద్రబాబు కూడా అంత సులువుగా తీసుకోరు. కానీ చంద్రబాబు ఏ ఆపరేషన్ చేసినా చేతికిమట్టి అంటకుండా చేస్తారన్న పేరుంది. అందుకే యనమల విషయంలో త్వరలోనే కఠిన నిర్ణయం ఉండే అవకాశాలున్నాయని అంటున్నారు. నిజానికి యనమలకు తెలుగుదేశం పార్టీలో మంచి ప్రయారిటీయే ఇచ్చారు. శాసనమండలిలో పార్టీ నేత అవకాశం ఇచ్చారు. అదే సమయంలో మొన్నటి ఎన్నికల్లో తుని అసెంబ్లీ నియోజకవర్గ టిక్కెట్ ను యనమల కుమార్తె దివ్యకు, ఏలూరు ఎంపీ టిక్కెట్ ను యనమల అల్లుడు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కు ఇచ్చారు. యనమల వియ్యంకుడు పుట్టా సుధాకర్ యాదవ్ కు మైదుకూరు ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారు. ముగ్గురు మొన్నటి ఎన్నికల్లో విజయంసాధించారు. యనమల ఇప్పటికే ఎమ్మెల్సీగా ఉన్నారు. టీడీపీలో ఏ కుటుంబానికి ఇన్ని టిక్కెట్లు ఇవ్వలేదు. అయినా కూడా యనమల కుటుంబంలో ఎవరికీ మంత్రిపదవి దక్కకపోవడంతో ఆయన ఈ రకమైన వ్యాఖ్యలతో బీసీ కార్డును ఉపయోగిస్తూ ప్రభుత్వాన్ని, చంద్రబాబును ఇరుకున పెట్టేవిధంగా లేఖ రాశారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న కాలంలో యనమల రామకృష్ణుడు మరింత ఇబ్బందులు కలగచేస్తారన్న ఆందోళన కూడా తెలుగుదేశం పార్టీలో ఉంది. అయితే దాని నుంచి బయటపడే మార్గాలను కూడా ఇప్పటి నుంచి పార్టీ నాయకత్వం చూస్తున్నట్లు తెలిసింది. మొత్తం మీద టీడీపీలో యనమల లేఖ కలకలం ఇప్పట్లో మాత్రం ఆగేట్లు లేదు.

## జగ్గయ్యపేటపై వాసిరెడ్డి గురి

**విజయవాడ :** వైసీపీ నేత వాసిరెడ్డి పద్మ ఆ పార్టీకి రాజీనామా చేశారు. త్వరలో టీడీపీలో చేరబోతున్నట్లు ప్రకటించారు. బహుశ అంతా కుదిరితే ఈ నెలాఖరులోగా ఆమె టీడీలో చేరే అవకాశాలున్నాయి. వాసిరెడ్డి పద్మ చేరికకు అనేకమంది నేతలు అభ్యంతరం చెబుతున్నప్పటికీ ఆమె చేరికకు లైన్ క్లియర్ అయిందంటున్నారు. వాసిరెడ్డి పద్మ మాటకారి. మంచి సబ్జెక్టు ఉన్న నేతగా పేరు. ప్రజారాజ్యం నుంచి ఆమె పార్టీకి అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. ప్రజారాజ్యంలోనూ ఎక్కువ రోజులు ఉండలేదు. తర్వాత ఆమె వైసీపీలో చేరి తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్నారు. కానీ వైఎస్ జగన్ మహిళ కమిషన్ ఛైర్ పర్సన్ పదవి వరకే వాసిరెడ్డిని పరిమితం చేశారు. చివరకు జగన్ జిల్లాల పర్యటనలో కూడా ఆమె ఎన్నికల సమయంలో కీలకంగా వ్యవహరించారు. అలాంటి వాసిరెడ్డి పద్మ అధికారం నుంచి వైసీపీ దిగిపోగానే పార్టీకి రాజీనామా చేశారు. టీడీపీలో చేరేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నారు. వాసిరెడ్డి పద్మకు జనసేనలో ఎంట్రీ లేకపోవడంతో టీడీపీ వైపు ఆమె చూపు పడింది. అయితే వాసిరెడ్డి పద్మ జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన వారు. జగ్గయ్యపేట టిక్కెట్ కోసం గత ఎన్నికల్లో వైసీపీ నుంచి తీవ్రంగానే పోటీ పడ్డారు. కానీ జగన్ మాత్రం టిక్కెట్ ఇచ్చేందుకు నిరాకరించారు. అప్పటి నుంచే కొంత అసంతృప్తితో ఉన్న వాసిరెడ్డి పద్మ వైసీపీ అధికారంలోకి వస్తుందేమోనని ఎన్నికల ఫలితాలు వచ్చే వరకూ వెయిట్ చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత పార్టీకి వాసిరెడ్డి రాజీనామా చేశారు. జగన్ పార్టీపై విమర్శలు చేసి ఆమె బయటకు వచ్చారు జగ్గయ్యపేట నియోజకవర్గం కావడంతో విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేనిచిన్నిని కలిసి ఆయన ద్వారా పార్టీలో చేరాలని భావిస్తున్నారు. ఇప్పటికే మూడు సార్లు కేశినేని చిన్నితో వాసిరెడ్డి పద్మ సమావేశమయ్యారు. కేశినేని చిన్ని కూడా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో మాట్లాడి ఓకే చేయించినట్లు చెబుతున్నారు. చంద్రబాబు వద్దకు వెళ్లకపోయినా అంతా పార్టీ వ్యవహారాలు లోకేష్ చూసుకుంటుండటంతో ఇటు నుంచి వాసిరెడ్డి నరుక్కొచ్చారు. లోకేష్ ద్వారా పార్టీలో చేరితే మంచి ప్రాధాన్యత దక్కుతుందని వాసిరెడ్డి భావిస్తున్నట్లు తెలిసింది. వాసిరెడ్డి చేరికపై కొందరు జిల్లా నేతలతో పాటు మహిళ నేతలు అభ్యంతరం చెప్పినా అది లోకేష్ చేతిలో ఉండటంలో మిన్నకుండిపోయారు. ఇక వాసిరెడ్డి పద్మ లక్ష్యం కూడా ఆమెకు క్లియర్ గానే ఉందని తెలిసింది. ఈ నెలాఖరులోగా లోకేష్ సమక్షంలో పార్టీలో చేరేందుకు ఆమె సిద్ధమవుతున్నారు. తాను టీడీపీలో చేరబోతున్నానని కూడా వాసిరెడ్డి బహిరంగంగానే ప్రకటించారు. ఇక తెలుగుదేశం పార్టీ మహిళ రాష్ట్ర అధ్యక్ష పదవికి కోసం ఆమె ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.

పార్టీ అధికారంలో ఉండటంతో పాటు ఆ పదవిలో ఉన్న అనిత హోంమంత్రిగా ఉండటంతో తనకు ఆ పదవి దక్కుతుందని వాసిరెడ్డి భావిస్తున్నారు. మహిళ అధ్యక్షురాలిగా ఉంటే ఇప్పుడు కాకపోయినా వచ్చే ఎన్నికల తర్వాతనైనా టిక్కెట్ తో పాటు మంచి పదవి లభించే అవకాశముందన్నది ఆమె ఆలోచనగా సన్నిహితులు చెబుతున్నారు. మరి వాసిరెడ్డి వ్యూహం సైకిల్ పార్టీలో ఎంత మేరకు పనిచేస్తుందన్నది చూడాల్సి ఉంది.

## వైవీ, సజ్జల, విజయసాయిలలో వారుసుల టెన్షన్

**విజయవాడ :** కూటమి ప్రభుత్వం ఏర్పాటు తర్వాత వైసీపీ హయాంలోని అక్రమాలు, అవినీతిపై ప్రత్యేక ఫోకస్ పెడుతుంది.. ఆ క్రమంలో వైసీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పనిచేసిన సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు భార్గవ్‌రెడ్డి, ఎంపీ వైసీ సుబ్బారెడ్డి కొడుకు విక్రాంత్‌రెడ్డి, విజయసాయి రెడ్డి అల్లుడు శరత్ చంద్రరెడ్డిలపై నమోదవుతున్న కేసులు, అవినీతి ఆరోపణలు పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చనీయాంశంగా మారాయి.ఆ ముగ్గురి వారుసలు ఎప్పుడూ రాజకీయంగా ఫోకస్ అవ్వలేదు. అయితే తమ వారి అధికారబలంతో అవినీతి అక్రమాలకు పాల్పడడ్డారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైసీపీ రాజ్య సభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి కుమారుడు వైవి విక్రాంత్ రెడ్డి ఏపి హైకోర్టునాశ్రయించారు. డిసెంబర్ రెండో తేదీన మంగళగిరిలో సిఐడి పోలీసులు వైవి సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డి మీద ఎ1గా కేసు నమోదైంది. తనను బెదిరించి, భయపెట్టి కాకినాడ డీప్ వాటర్ పోర్ట్, కాకినాడ సెజ్‌లోని వాటాలను బలవంతంగా రాయించుకున్నారని కేవీరావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ పోలీసులు కేసుపెట్టారు. అదే కేసులో ముందస్తుబెయిల్ కోసం వైవి విక్రాంత్ రెడ్డి ఎపి హైకోర్టును ఆశ్రయించారు. కాకినాడ పోర్టు వ్యవహారంలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సీరియస్‌గా ఉండటంతో విక్రాంత్‌కు ఉచ్చు బిగుసుకోవడం ఖాయమన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.గత వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు ఆయన కుమారుడికీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రోజుకో షాకిస్తోంది. ఇప్పటికే సజ్జల రామకృష్ణను టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో టార్గెట్ చేస్తున్న ప్రభుత్వం.. ఆయన కుమారుడు సజ్జల భార్గవ్ రెడ్డిని సోషల్ మీడియా పోస్టుల విషయంలో టార్గెట్ చేస్తోంది. ఇదే క్రమంలో రాష్ట్రంలోని పలు చోట్ల భార్గవ్ రెడ్డిపై నమోదైన కేసుల్ని క్వాష్ చేయాలని ఆయన సుప్రీంకోర్టు వరకూ వెళ్లారు.రాష్ట్రంలో గత ప్రభుత్వంలో వైసీపీ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై రాష్ట్రవ్యాప్తంగా కేసులు నమోదవుతున్నాయి. అందులో భాగంగా అరెస్టు అయిన నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా సజ్జల భార్గవ్ రెడ్డిపైనా కేసులు నమోదు చేస్తున్నారు. దీంతో ఆయన సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. దానిపై విచారణకు నిరాకరించిన సుప్రీం కోర్టు ఏపీ హైకోర్టులోనే తేల్చుకోవాలని స్పష్టం చేసి షాక్ ఇచ్చింది.ఇక విజయసాయిరెడ్డి అల్లుడి సొంత సోదరుడు శరత్‌చంద్రారెడ్డికి కూడా కేసులు ఉచ్చు బిగుసుకుంటుంది. అరబిందో శరత్ చంద్రారెడ్డి ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుడిగా ఉన్నారు. ని ఢిల్లీ మద్యం సిండికేట్లకు శరత్ చంద్రారెడ్డి సారథ్యం వహిస్తున్నారని ఈడీ ఆరోపించడం కలకలం రేపింది.

# మామిడి పంటకు బీమా అమలు

**గుంటూరు :** ఏపీ ప్రభుత్వం మామిడి రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. మామిడి పంటకు బీమా అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం మామిడి పంటకు బీమా అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు బీమా వర్తింపు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



### ఏడు ముఖ్యమైన అంశాలివే

1. 2024-25, 2025-26 సంవత్సరాల్లో వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్) అమలుకు ప్రభుత్వం పరిపాలనాపరమైన ఆమోదం తెలిపింది.
2. ఖరీఫ్ సీజన్‌లో ఏడు పంటలు, రబీ సీజన్‌లో రెండు పంటలను ఈ బీమా కవర్ చేస్తుంది. రబీ సీజన్‌లో మామిడిని అదనపు పంటగా చేర్చడానికి పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మామిడి పంటకు పథకం అమలుకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను నిర్దేశించిన విధానం ప్రకారం పూర్తి చేయాలని సూచించింది.
3. 2024-25, 2025-26 సంవత్సరాల్లో రబీలో మామిడి పంటకు బీమా పథకం అమలుకు సంబంధించి పరిపాలనాపరమైన ఆమోదం ఇవ్వాలని అగ్రికల్చర్ డైరెక్టర్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.
4. ఆ అభ్యర్థనను నిశితంగా పరిశీలించిన తరువాత 2024-25, 2025-26 సంవత్సరాల్లో రబీలో మామిడి పంటకు బీమా పథకం అమలుకు ప్రభుత్వం పరిపాలనాపరమైన ఆమోదం తెలిపింది.
5. ఈ పథకాన్ని రాష్ట్రంలో అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (4 క్లస్టర్లు-15 జిల్లాలు) అమలు చేస్తుంది.
6. రుణాలు తీసుకునే వారితో పాటు రుణం పొందని రైతులకు స్వచ్ఛందంగా బీమా పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.
7. బీమా పథకం అమలకు అవసరమైన చర్యలను డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ తీసుకుంటారు.

సగటు ప్రీమియం రేట్లు ఇలా

ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ కింద మామిడి పంటకు ప్రీమియం రేట్లతో పాటు క్లస్టర్ వారీగా బీమా కంపెనీల కేటాయింపు ఇలా ఉంటుంది.

1. క్లస్టర్-1లో అనంతపురం ఒక్క జిల్లానే ఉంది. అక్కడ సగటు ప్రీమియం రేటు 15 శాతం చొప్పున నిర్ణయించారు.
2. క్లస్టర్-2లో ఏడు జిల్లాలు ఉన్నాయి. ఎన్‌టీఆర్, కాకినాడ, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, విజయనగరం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో సగటు ప్రీమియం రేటు 16.77 శాతం చొప్పున నిర్ణయించారు.
3. క్లస్టర్-3లో నాలుగు జిల్లాలు ఉన్నాయి. శ్రీకాకుళం, శ్రీసత్యసాయి, తిరుపతి, తూర్పు గోదావరి జిల్లాల్లో సగటు ప్రీమియం రేటు 17.74 శాతం చొప్పున నిర్ణయించారు.
4. క్లస్టర్-4లో మూడు జిల్లాలు ఉన్నాయి. నంద్యాల, అనకాపల్లి, ఏలూరు జిల్లాల్లో సగటు ప్రీమియం రేటు 16.08 శాతం చొప్పున నిర్ణయించారు.

# స్పర్శ దర్శనంపై కీలక నిర్ణయం

**కర్నూలు :** శ్రీశైలం మల్లన్న స్పర్శదర్శనంపై దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రద్దీ రోజుల్లోనూ స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించింది. శని, ఆది, సోమవారాలు, పండుగ రోజుల్లోనూ స్పర్శదర్శనం కల్పిస్తామని శ్రీశైలం దేవస్థానం ఈవో ప్రకటించారు. స్పర్శదర్శనంపై శ్రీశైలం దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న రోజుల్లోనూ స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు శ్రీశైలం దేవస్థానం నూతన ఈవో శ్రీనివాసరావు ప్రకటించారు. శని, ఆది, సోమవారాలు, పండుగ రోజుల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. భక్తుల రద్దీ సమయాల్లో స్పర్శదర్శనాలు, అభిషేకాలు నిలిపివేస్తూ శ్రీశైలం దేవస్థానం గతంలో నిర్ణయం తీసుకుంది. భక్తుల విజ్ఞప్తి మేరకు దేవస్థానం వైదిక కమిటీ, అధికారులతో చర్చించి రద్దీ సమయాల్లోనూ స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. రద్దీ రోజుల్లో నాలుగు విడతల్లో అలంకార దర్శనం, మూడు విడతల్లో స్పర్శ దర్శనం కల్పించనున్నట్లు ఈవో పేర్కొన్నారు. శని, ఆది, సోమవారాలతో పాటు, పర్వదినాలు, సెలవు రోజుల్లో కూడా స్పర్శ దర్శనానికి అవకాశం ఇస్తామని ఈవో స్పష్టం చేశారు. అయితే స్పర్శ దర్శనం కోసం భక్తులు ఆన్‌లైన్ ద్వారా టికెట్లు పొందేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. శ్రీశైలం మల్లన్న నిత్యం వేల సంఖ్యలో భక్తులు దర్శించుకుంటారు. పండుగల సమయాల్లో రద్దీ అధికంగా ఉంటుంది. ఇక కార్తీక మాసం, మహాశివరాత్రి రోజుల్లో శ్రీశైలం భక్తులతో కిటకిట లాడుతుంటుంది. హైదరాబాద్ కు సమీపంలో ఉండడంతో తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీశైల క్షేత్రానికి వస్తుంటారు. శ్రీశైలం ప్రాజెక్టు, ఘాట్ రోడ్డు అందాలు, రోప్ వే, బోటు ప్రయాణం, సీ ప్లేన్ టూరిజంతో శ్రీశైలంలో టూరిస్టుల సంఖ్య పెరుగుతోంది.శ్రీశైలం ఆలయ దర్శన వేళల్లో మార్పులు చేసినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. శ్రీశైలంలో నిన్న భక్తుల రద్దీ అధికంగా ఉంది. సోమవారం కావడంతో మల్లన్నను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే పాతాళగంగలో పుణ్యస్నానాలు చేసి, స్వామి దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో స్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే దేవస్థానం అధికారులు అనుమతించారు. దీంతో స్వామి దర్శనానికి మూడు గంటలకు పైగా సమయం పట్టింది. క్యూలైన్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.శ్రీశైలం మల్లికార్జున స్వామి తెలంగాణ గద్వాలకు చెందిన ఓ భక్తుడు బంగారు నామాలను విరాళంగా అందించారు.



జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన అనికేత్ సాయి ఈవో శ్రీనివాసరావుకు 68 గ్రాముల బంగారు నామాలను అందించారు. త్రిపుండ్రాల నామాలను ప్రత్యేక పర్వదినాల్లో స్వామివారికి అలంకరించేందుకు విరాళంగా అందించినట్లు భక్తుడు అనికేత్ తెలిపారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనంతో పాటు లడ్డూ ప్రసాదం, పరిమళ విభూది, కుంకుమ, శేష వస్త్రాలను పండితులు అందజేశారు

## 20 పనులకు
# సీఆర్డీయే ఆమోదం

**విజయవాడ :** అమరావతి రాజధాని పనులు తిరిగి ప్రారంభం కానున్నాయి. రాజధానిలో చేపట్టనున్న 20 సివిల్ పనులకు రూ.11,467 కోట్లు వ్యయానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ఇచ్చే రుణం నుంచి ఈ పనులు చేపట్టనున్నారు. కూటమి సర్కార్ అమరావతి రాజధానిని తిరిగి పట్టాలెక్కిస్తుంది. ఇప్పటికే జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి కాగా...తాజాగా రాజధాని అమరావతిలో చేపట్టాల్సిన పలు పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఆర్డీఏ ఆమోదించిన 20 సివిల్ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అమరావతిలో చేపట్టనున్న 20 సివిల్ పనులకు రూ. 11,467 కోట్ల వ్యయం అవుతుందని ప్రభుత్వం జీవోలో పేర్కొంది.అమరావతి అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ సంయుక్తంగా రూ.15 వేల కోట్ల రుణం ఇవ్వనున్నాయి.

ఈ రుణంతో అమరావతి పనులు చేపట్టేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ముందుగా గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాస అపార్ట్‌మెంట్లు, ఐఏఎస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇందుకు పూర్తిగా నిధుల విడుదలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జడ్జిలు, మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారుల ఇండ్ల నిర్మాణానికి నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు సచివాలయ టవర్లు, అసెంబ్లీ, ఇతర మౌలిక సదుపాయాలకు కోసం ఈ నిధులు వినియోగించనున్నారు.అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు వెడల్పు పెంచడంతో పాటు శాఖమూరు, నీరు కొండవద్ద రిజర్వాయర్ నిర్మాణానికి రూ.1585 కోట్లు ఖర్చు చేయనున్నారు. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టులో భాగంగా 12 టవర్లతో 1200 అపార్ట్ మెంట్లు నిర్మించనున్నారు. ఇందుకు రూ.984 కోట్లు కేటాయించనున్నారు. అమరావతి పరిధిలోని వరద కాలువలు, డ్రెయిన్లు, నీటి సరఫరా, సీవరేజీ, యుటిలిటీ డక్టులు, ఫుట్ పాత్ లు, సైకిల్ ట్రాక్ ల ఏర్పాటుకు నిధులను ఖర్చుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాజధాని పరిధిలోని 20 సివిల్ పనులకు రూ.11,467 కోట్లు వ్యయం చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఆంధ్రప్రదేశ్ సీఆర్డీఏ ప్రాజెక్టు బిల్డింగ్ డిజైన్ ఎంపిక కోసం అధికారులు ఓటింగ్ నిర్వహించారు. ఇటీవల ఓటింగ్ గడువు ముగిసింది. ఎక్కువమంది 4వ డిజైన్‌కు మద్దతు తెలిపారు. అయితే ఓటింగ్ విషయంలో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. గడువును అధికారులు పొడిగించారు. మరింత మందిని ప్రజారాజధాని నిర్మాణంలో భాగస్వామ్యం చేయడం కోసం.. ఈనెల 14వ తేదీ వరకు ఓటింగ్ గడువు పెంచారు. ఇంకా ఓటింగ్‌లో పాల్గొనని వారు ఏపీ సీఆర్డీఏ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి నచ్చిన డిజైన్‌ను ఎంపిక చేయాలని అధికారులు కోరారు. 06 అమరావతిలో నిర్మించ తలపెట్టిన ఏపీ సీఆర్డీఏ భవనం ఎలా ఉండాలనే దానిపై.. అధికారులు అభిప్రాయ సేకరణ నిర్వహించారు. దీనికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. సీఆర్డీఏ వెబ్‌సైట్ ద్వారా ఓటింగ్ నిర్వహించగా.. వారం రోజుల్లో 9,756 మంది తమ అభిప్రాయాన్ని చెప్పారు. 4వ డిజైన్‌కు 3 వేల 354 మంది ఓటు వేశారు. ప్రజల అభిప్రాయాలను అధికారులు సీఆర్డీఏ వెబ్‌సైట్‌లో ఉంచారు.

## కుప్పంలో నకిలీ
# డికేటీ పట్టాల స్కాం

**- పోలీసుల అదుపులో నిందితుడు**

**చిత్తూరు** సిఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో నకిలీ డికేటి పట్టాలు స్కాం బయటపడింది. భారీ ఎత్తున నకిలీ డికేటి పట్టాలు జారీ చేసిన నిందితుడిని అధికారులు గుర్తించారు. గత పదేళ్లుగా భారీ ఎత్తున ఇష్టారాజ్యంగా నకిలీ డికేటి పట్టాలు కంప్యూటర్ ఆపరేటర్ జారీ చేసాడు. గుడిపల్లి తహశీల్దార్ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేసిన జగదీష్ గా గుర్తించారు. గుడిపల్లి తహశీల్దార్ పోలీసులకు ఫిర్యాదుతో వచ్చిన నకిలీ డి.కేటి పట్టాలు స్కాం వెలుగులోకి వచ్చింది. కుప్పంలో నకిలీ డికేటి పట్టాలను సృష్టించిన నిందితుడు జగదీష్ ను పోలీసులు అరెస్టు చేసారు. గుడిపల్లి మండలంలో రైతులకు నకిలీ డీ - పట్టాలను జారీ చేస్తూ భారీగా సంపాదించాడు. 8 జీరాక్స్ ఖాళీ డి-పట్టాలు, 2 నకిలి పట్టాలు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ పట్టాలను రైతులు నిజమైన పట్టాలుగా నమ్మి, కోర్టు కేసుల్లో కూడా దాఖలు చేసినట్లు గుర్తించారు. ఎవరైనా నకిలీ డి -పట్టాలను రైతులకు అందిస్తే చర్యలు తీసుకుంటామని డిఎస్పీ పార్థసారథి హెచ్చరించారు.

# విశాఖ డెయిరీలో అవినీతి మరకలు

**విశాఖపట్టణం :** విశాఖ డెయిరీ చుట్టూ జరుగుతున్న బాగోతాన్ని కూటమి నేతలు ఒక్కొక్కటి బయటపెట్టడం మొదలుపెట్టారు. కంపెనీ చట్టం ప్రకారం డెయిరీ ఛైర్మన్, డైరెక్టర్లు ఇదే తరహా మరో వ్యాపారం చేయకూడదు. ఛైర్మన్ ఆనంద్ మాత్రం హైదరాబాద్‌లో విశాఖ మిల్క్ ప్రొడక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఓ డెయిరీ నిర్వహిస్తున్నారు.నాలుగు దశాబ్దాల చరిత్ర.. ఎందరో కార్మికులకు ఆపన్నహస్తం.. ఎందరో రైతులకు అభయహస్తం విశాఖ డెయిరీ. నాణ్యత, నవ్యత, నమ్మకం ఇవే ఈ సంస్థకు పెట్టుబడులు. అలాంటి చరిత్ర కలిగిన విశాఖ డెయిరీ వెనుక అవినీతి నురగలు దాగి ఉన్నాయని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఎక్కడ చూసినా అవకతవకలు.. ఏ రికార్డ్ తెరిచినా.. తప్పుల తడక అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. స్వచ్ఛమైన పాల మాటున జరిగే అవినీతి బాగోతాన్ని బయటపెట్టేందుకు సర్కార్ సన్నద్ధమైంది.ఉమ్మడి విశాఖ జిల్లాలో దివంగత ఆడారి తులసీదాస్ 1986 ఆగస్టు 29న ఓ మామూలు పాల డెయిరీని స్థాపించారు. రైతుల చెమటచుక్కలు.. ఆయన తెలివి తేటలు ఆ సంస్థను భారీ సంస్థగా తీర్చిదిద్దాయి. ఆడారి తులసీదాస్ ఏకధాటిగా 37 ఏళ్ళ పాటు విశాఖ డెయిరీ చైర్మన్‌గా ఉండి పాడి రైతుల అభ్యున్నతి కోసం అహర్నిశలూ కృషి చేశారు. ఆయన టీడీపీకి బలమైన మద్దతుదారుడిగా ఉండేవారు. ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూనే టీడీపీని విశాఖ జిల్లాలో బలోపేతం చేస్తూ వచ్చారు.తులసీదాస్ అనంతరం ఆయన కుమారుడు ఆడారి ఆనంద్ కుమార్ డెయిరీ చైర్మన్ అయ్యారు. ఈయన మాత్రం ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు.. 2019లో టీడీపీ తరఫున అనకాపల్లి నుంచి ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత వైసీపీ కండువా కప్పుకొని.. 2024లో విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. ఐనా ఓటమి తప్పలేదు. ఆనంద్‌కుమార్ మళ్లీ టీడీపీలోకి తిరిగి వస్తారని ప్రచారం సాగుతున్న వేళ విశాఖ డెయిరీలో అవినీతి ప్రకంపనలు మొదలయ్యాయి. విశాఖ డెయిరీకి చెందిన రంగంపేట నుంచి రోజూ 15 వేల లీటర్ల పాలు తరలిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. రైతుల కోసం ఏర్పాటు చేసిన డెయిరీ ఆసుపత్రిని ఓ కార్పొరేట్ ఆసుపత్రికి లీజుకిచ్చేశారు. మొన్నటి ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీ చేసిన ఆడారి ఆనంద్ తన రాజకీయ కార్యక్రమాలతోపాటు, ఆ పార్టీ సిద్ధం సభలకు కూడా డెయిరీ నిధులను వాడారన్న అభియోగాలున్నాయి.ఇవే కాకుండా డెయిరీ ఉద్యోగులకు ఇళ్లు కట్టిస్తామని మరో మోసానికి తెరలేపారని కూటమి నేతలు అంటున్నారు. ఒక్కో ఉద్యోగి నుంచి నుంచి 86 వేలు వసూలు చేసి, వాటితో నరవ వద్ద 3 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. అందులో 90 సెంట్ల భూమిని ఆడారి కుటుంబసభ్యులు ఉచితంగా రాయించుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. మిగిలిన భూమిని ఓ వైసీపీ నేతకు డెవలప్‌మెంట్ పేరుతో అప్పగించి.. అందులో కొన్ని ప్లాట్లను ఆడారి బంధుగణానికి కట్టబెట్టారనే ప్రచారం కూడా ఉంది.పాడిరైతుల శిక్షణ, ఇతర అవసరాల కోసం భూములు కేటాయించింది ప్రభుత్వం. 2006లో విశాఖ డెయిరీని కంపెనీ చట్టంలోకి మార్చుకున్నారు. ఇలా మారిన తర్వాత ఆ భూములను వెనక్కి ఇచ్చేయాలి. విశాఖ నగరంతో పాటు నర్సీపట్నం, అరకు, పాడేరు, చింతపల్లిలో 34 ఎకరాలకు పైగా భూములు ఇంకా డెయిరీ చేతిలోనే ఉన్నాయి. చినగదిలి సర్వే నెంబరు 13, 21, 26లో కేటాయించిన 20 ఎకరాల్లో 7.95 ఎకరాల స్థలం మిగిలి ఉంది. ఇందులో భవన నిర్మాణాలు కూడా చేపట్టారు. బహిరంగ మార్కెట్‌లో 500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, వ్యాపారం చేస్తున్నారంటూ ఇటీవల జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ప్రభుత్వానికి లేఖ రాయడంతో భీమిలి ఆర్డీవో విచారణ చేపట్టారు.లక్షల మంది పాడి రైతుల కాయకష్టంతో నిర్మించిన డెయిరీలో రూ.కోట్లు పక్కదారి పట్టించారనే ఆరోపణలు ఉన్నాయి. 2వేల కోట్ల టర్నోవర్‌తో ఉన్న డెయిరీ ఇప్పుడు అప్పులు తీసుకునే పరిస్థితికి దిగజారింది. విశాఖ డెయిరీ పాలనురగకు రాజకీయ రంగులు అంటుకోవడంతో డెయిరీ లక్ష్యాలు మారిపోయాయి. సహకార రంగంలో ఉండే విశాఖ డెయిరీ కంపెనీ చట్టంలోకి మారిన తర్వాత పాడి రైతులకు కష్టాలు మొదలయ్యాయి. ఆవు పాల ధరను లీటర్‌కు 3 రూపాయాల వరకు తగ్గించడంతో రైతులు ఆందోళనబాట పట్టారు. ఇటు జీతాలు సరిగ్గా ఇవ్వడం లేదంటూ ఉద్యోగులు సైతం గళం విప్పుతున్నారు.విశాఖ డెయిరీ అవినీతి నీడలు.. అసెంబ్లీ వేదికగా చర్చకు వచ్చాయి.

అవినీతి, అక్రమాలను నిగ్గు తేల్చేందుకు ఏపీ అసెంబ్లీ.. సభా సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చైర్మన్‌గా, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, పల్లా శ్రీనివాసరావు, గౌతు శిరీష, ఆర్‌వీఎస్‌కేకే రంగారావు, దాట్ల సుబ్బరాజును సభ్యులుగా నియమించింది. విచారణకు ఈ సంఘానికి పూర్తిస్థాయి అధికారాలు అప్పగించింది. అవసరమైతే నిపుణులను నియమించుకునేందుకు వెసులుబాటు కల్పించింది. స్థానిక ఎమ్మెల్సీని కమిటీలో సభ్యుడిగా తీసుకోవాలంటూ వైసీపీ డిమాండ్ చేస్తోంది. మొత్తానికి నిజాల్ని నిగ్గుతేల్చేందుకు ఈ సభా సంఘం రంగంలోకి దిగింది. విశాఖ డెయిరీ హౌస్ కమిటీ ఛైర్మన్ జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో డెయిరీని పరిశీలించారు. హౌస్ కమిటీ వచ్చిన వేళ చైర్మన్ అందుబాటులో లేకపోవడంతో అనుమానాలు బలపడుతున్నాయి. పూర్తిగా అధ్యయనం చేసి అసెంబ్లీకి నివేదిక ఇస్తామని హౌస్ కమిటీ చెబుతోంది. మరి ఈ హౌస్ కమిటీ విచారణలో నిగ్గు తేలే నిజాలేంటి..? బయటపడే మోసాలేంటి..? వేచి చూడాల్సిందే.

# నా తల్లి ఆస్పత్రిలో లేదు

## - మాట్లాడటానికి నేను సిద్ధం : మంచు మనోజ్



టాలీవుడ్ యాక్టర్ మంచు మోహన్ బాబు ఫ్యామిలీ వార్ సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే మోహన్‌బాబు, కుమారుడు మంచు మనోజ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా.. ఈ వ్యవహారంలో ఇప్పటికే మంచు మనోజ్, మోహన్ బాబు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. తాజాగా ఈ కేసులో మంచు మనోజ్ రాచకొండ సీపీ ఎదుట విచారణకు హాజరయ్యాడు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తిరుపతిలో వినయ్ చేసే పనులు తనకు నచ్చడం లేదన్నాడు. నా తల్లి ఆస్పత్రిలో లేదు.. ఇంట్లోనే ఉన్నారు..నా తల్లి ఆస్పత్రిలో ఉన్నారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కూర్చుని మాట్లాడుకోవడానికి నేను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశాడు. మిగితా విషయాలు తర్వాత మాట్లాడుతానంటూ చెప్పాడు మనోజ్. కాగా పోలీసుల నోటీసులను సవాలు చేస్తూ మోహన్ బాబు హైకోర్టులో లంఛ్ మోషన్ పిటిషన్ వేశాడు. తనకు భద్రత కల్పించాలని కోరాడు. కాసేపట్లో పిటిషన్‌పై విచారణ జరుగనుంది. మంచు కుటుంబంలో ఇంటి గొడవలు కాస్తా పోలీసు కేసులు, ఘర్షణలకు దారితీశాయి. మంగళవారం జల్‌పల్లిలోని మోహన్ బాబు ఇంటి వద్ద కొనసాగిన హైడ్రామాలో రాత్రి అక్కడికి వెళ్లిన జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి చేయడం ఉద్రిక్తతకు దారి తీసిన విషయం తెలిసిందే. ఈ దాడిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జర్నలిస్టులు ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ఆందోళనకు దిగారు.

# పెళ్లికి సిద్ధమైన సమంత

## - 2025 ప్రేమించే భాగస్వామి అంటూ పోస్టు



స్టార్ నటి సమంతతో విడాకుల అనంతరం అక్కినేని నాగచైతన్య రెండో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గతవారం శోభితతో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో సమంత సైతం మరో పెళ్లికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు సామ్ షేర్ చేసిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. 2025లో నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని, పిల్లల్ని కోరుకుంటున్నట్లు ఆ పోస్ట్‌లో ఉంది. వృషభ, కన్య, మకర రాశి వారు 2025లో వీటిని పొందే అవకాశం ఎక్కువగా ఉంది అంటూ సామ్ ఓ పోస్ట్ తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. ఆ పోస్ట్‌లో 2025 ఏడాదిలో ఈ మూడు రాశుల వారికి ఎలా ఉందో తెలియజెప్పే జాబితాను పంచుకుంది. ఈ మూడు రాశుల వారు వచ్చే ఏడాది బిజీబిజీగా గడుపుతారని సామ్ షేర్ చేసిన జాబితాలో ఉంది. అంతేకాదు ఈ రాశుల వారు వృత్తిపరంగా మెరుగుపడతారని, బాగా డబ్బులు సంపాదిస్తారని కూడా ఉంది. ఇంకా నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని పొందుతారట. పిల్లల్ని కూడా పొందుతారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న లక్ష్యాలను కూడా పూర్తి చేస్తారట. ఆదాయ మార్గాలు పెంచుకోవడం, మరిన్ని అవకాశాలు సొంతం చేసుకుని మానసికంగా, శారీరకంగా బలంగా ఉంటారని అందులో ఉంది. ఇందులో ఉన్నవన్నీ జరగాలని కోరుకుంటున్నట్లు సామ్ ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రతి ఇంట్లో సమస్యలు ఉంటాయి

## - విషయాన్ని సెన్సేషనల్ చేయకండి అంటూ విష్ణు విజ్ఞప్తి



ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు.. అతడి కుమారుడు మంచు మనోజ్‌ల మధ్య గొడవ జరుగుతున్న విషయం తెలిసిందే. కుటుంబ వివాదం నేపథ్యంలో ప్రస్తుతం మోహన్ బాబు ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. అయితే ఈ విషయంపై తాజాగా మోహన్ బాబు పెద్ద కొడుకు మంచు విష్ణు స్పందించాడు. ప్రతి ఇంట్లోనూ సమస్యలు ఉంటాయి. ఆ సమస్యలు పరిష్కారం అవ్వాలని పెద్దలు కోరుకుంటారు. ఈ విషయంలో ఎవరో ఒకరు తగ్గుతారు అనేది ఒక హోప్ ఉంది. ఈ విషయంపై మాట్లాడటానికి చాలా ఎమోషనల్ అవుతున్నాను. మా నాన్న ఏదైనా తప్పు చేసి ఉంటే అది మమ్మల్ని విపరీతంగా ప్రేమించడం. నేను మీడియా మిత్రులకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా. ఈ విషయాన్ని సెన్సేషన్ చేయకండి. ప్రజల్లో మాకు గుర్తింపు ఉంది. ప్రజల్లోకి తీసుకువెళ్లడం కరెక్టే కానీ కొంతమంది వారి లిమిట్స్ దాటి వ్యవహారిస్తున్నారు. దీని వలన మా అమ్మ ఆస్పత్రిలో చేరింది. ఇంటికి పెద్ద కొడుకుగా నేను చాలా బాధపడుతున్నా. నిన్న జరిగిన ఘర్షణలో మా నాన్నకు కూడా గాయాలు అయ్యాయి. నేను కన్నప్ప పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కోసం అమెరికాలో ఉన్నప్పుడు ఇంట్లో గొడవ జరుగుతుందని నాకు ఫోన్ వచ్చింది. ఈ విషయం తెలియగానే అన్నీ ఆపుకోని వచ్చేశాను. కుటుంబం ఇంపార్టెంట్. నిన్న మార్నింగ్ ఇక్కడికి వచ్చాను. నేను లేని మూడు నాలుగు రోజుల్లో ఇంత జరిగింది. నిన్న జరిగిన ఘటనలో ఒక రిపోర్టర్‌కు గాయలు అయ్యాయి. ఇది అనుకోకుండా జరిగింది. ఉద్దేశపూర్వకంగా ఎవరిని హర్ట్ చేయాలి అనుకోలేదు దయచేసి మా నాన్నపై దుష్ప్రచారాలు చేయొద్దు అంటూ విష్ణు కోరాడు.

# అభిమానులకు అజిత్ విజ్ఞప్తి

తమిళ అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్ తన అభిమానులకు మరోసారి విజ్ఞప్తి చేశాడు. తనను (కడవులే అజిత్) దేవుడు అజిత్ అని పిలవవద్దని తెలిపాడు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా స్పెషల్ నోట్ విడుదల చేశాడు. ఇటీవల మూవీ ఈవెంట్‌లలో లేదా మీటింగ్స్‌లలో నన్ను (కా.. అజితే) కడవులే అజిత్ అని పిలుస్తున్నారు.

ఈ పిలుపు నాకు ఇబ్బందిగా అనిపిస్తుంది. నేను ఇలాంటివి జీర్ణించకోలేకపోతున్నాను. దయచేసి ఇలా పిలవడం ఆపండి. నేను నా పేరుతో మాత్రమే పిలవడానికి ఇష్టపడతాను. అజిత్ అని పిలవండి చాలు.. ఇతరులను ఇబ్బంది పెట్టకుండా కష్టపడి పని చేయండి. మీ ఫ్యామిలీని జాగ్రత్తగా చూసుకోండి మరియు చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఉండండి. అంటూ అజిత్ రాసుకొచ్చాడు. అయితే అజిత్ ఇంతకుముందు కూడా ఇలాంటి ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. తనను తలా అని పిలవవద్దంటూ అభిమానులను కోరాడు. దీంతో అభిమానులకు మళ్లీ విజ్ఞప్తి చేయడంతో ఈ విషయం తమిళ ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది. సినిమాల విషయానికి వస్తే.. అజిత్ ప్రస్తుతం 'విదా ముయార్చి' సినిమాతో పాటు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. 'విదా ముయార్చి' సినిమాకు మాగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయిక నటిస్తుంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాకు 'మార్క్ ఆంటోని' ఫేమ్ అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది.

# పెళ్లిలో అదిరిపోయే స్టెప్పులేసిన శోభిత

అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ జంట ఈ నెల 4న వివాహంతో ఒకటయ్యారు. అన్నపూర్ణ స్టూడియోలో కొద్దిమంది బంధువులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రస్తుతం శోభితకు సంబంధించిన వీడియో నెట్టింట్ వైరల్‌గా మారింది. పెళ్లి కూతురు గెటప్‌లో ఉన్న శోభిత పాటకు స్టెప్పులేసింది. అల్లు అర్జున్ 'సరైనోడు' చిత్రంలోని 'బ్లాక్ బస్టర్' సాంగ్‌కు స్టెప్పులేసింది. ఈ సందర్భంగా శ్రద్ధా నాకు పెళ్లవుతోంది.. నాకు సిగ్గేస్తోందంటూ.. అదే సమయంలో ఈ పాట ప్లే కావడంతో శోభిత స్టెప్పులేసింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతున్నది. ఈ వీడియోను చూసిన పలువురు శోభితను ప్రశంసించారు. పెళ్లిని బాగా ఎంజాయ్ చేశారని.. సంతోషంగా కనిపిస్తున్నారని పలువురు కామెంట్స్ చేయగా.. సింప్లీ సూపర్బ్ డ్యాన్స్ అంటూ మరికొందరు స్పందించారు. సమంతతో నాగ చైతన్య విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత శోభితతో రిలేషన్‌లో ఉన్నారు. ఈ క్రమంలో ఈ నెల 4న సంప్రదాయబద్ధంగా పెళ్లి చేసుకున్నారు. పెద్దగా సందడి లేకుండా సింపుల్‌గా పెళ్లి చేసుకున్నారు.







# బన్నీ నా బంగారం

## రాజేంద్రప్రసాద్

అల్లు అర్జున్ నటించిన పుష్ప చిత్రంపై నటకిరీటి రాజేంద్రప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మ్యాగీ దర్శకత్వంలో శ్రీరామ్, మౌనిక రెడ్డి, అర్జున్ అంబటి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వెబ్ సిరీస్ హరికథ(%ఝతీఱఅఝ్ట్షు%). ఇందులో రాజేంద్రప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. అయితే ఈ సిరీస్ ప్రీ రిలీజ్ వేడుకలో పాల్గొన్న నటకిరీటి మాట్లాడుతూ.. కలియుగంలో వస్తున్న కథలు చూస్తున్నారు కదా.. నిన్న కాక మొన్న చూశాం.. వాడెవడో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే దొంగ (పుష్ప సినిమాలో అల్లు అర్జున్ పాత్ర).. వాడు హీరో.. హీరోల్లో అర్థాలు మారిపోయాయి.

నాకున్న అదృష్టం ఏంటంటే 48 సంవత్సరాలుగా నేను సమాజంలో మన చుట్టూ ఉన్న ట్వంటి పాత్రలతో డిఫరెంట్ హీరో అనిపించుకున్నా.. అంటూ కామెంట్ చేశాడు. అయితే రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలు పుష్ప 2 ది రూల్ మూవీని ఉద్దేశించి చేసినవే ఈ వ్యాఖ్యలు అంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. దీంతో ఈ వివాదం ముదరడంతో తాజాగా క్లారిటీ ఇచ్చాడు. తాను అల్లు అర్జున్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయలేదని తెలిపాడు. అల్లు అర్జున్ నా కొడుకు లాంటి వాడు. అతడిని అలా అంటానా. బన్నీ నువ్వు నా బంగారం లవ్ యూ అంటూ రాజేంద్రప్రసాద్ తెలిపాడు. నేను పుష్ప సినిమాపై నెగిటివ్‌గా మాట్లాడానని వచ్చిన వార్తలు చూసి నవ్వుకున్నాను. ఇన్ని సంవత్సరాలుగా ఒక్క వివాదం లేదు కాదా కొత్తగా ఇది వచ్చింది అంటూ ఎంజాయ్ చేశాను. కానీ ఇది చేసింది ఎవరో కానీ వాడికి ఒక్కటే చెబుతున్నాను. అది అల్లు అర్జున్‌ను ఉద్దేశించి అనలేదు. వాడు నా కొడుకు లాంటి వాడు అంటూ చెప్పుకోచ్చాడు.

# మోహన్‌బాబు

## స్థిమితంగా లేరు : ఆస్పత్రి వైద్యులు



మంచు మోహన్ బాబు మంగళవారం రాత్రి ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి వైద్యులు ఇవాళ హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. మోహన్ బాబు ఆరోగ్య పరిస్థితి స్థిమితంగా లేదని తెలిపారు. 'మోహన్ బాబు స్థిమితంగా లేరు. మానసికంగా బాధపడుతున్నారు. ఏం జరుగుతోందో అర్థం చేసుకోలేని స్థితిలో ఉన్నారు. ఆయన ఎడమ కంటి కింద కమిలినట్టు గాయమైంది. కుడివైపు కంటి కింద వాపు గుర్తించాం. ఇవాళ సిటిస్కాన్ చేయబోతున్నాం. ఆయన హైబీపీతో బాధపడుతున్నారు. హార్ట్ రేట్ కూడా ఎక్కువగా ఉంది. మరో రెండు రోజులు ఆయనకు ఆసుపత్రిలో చికిత్స చేయాల్సిన అవసరం ఉంది' అని కాంటినెంటల్ వైద్యులు వెల్లడించారు.